

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ.. అంకితభావం.. ప్రజల మేలు కోసం చూపే తెగువ పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 333 • పేజీలు : 12 • ఆదివారం 25 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## మహారాష్ట్రలో ప్రమాదం

- పుణె సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- ప్రమాదం నుంచి బయటపడ్డ ముగ్గురు..



పుణె,ఆగస్టు 24 : మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పుణెలోని పౌడ్ సమీపంలో ఓ ప్రైవేటు హెలికాప్టర్ మిగతా 7లో

## బిజెపిపై మల్లికార్జున్ ఖర్గే ఫైర్

- మైనారిటీలు లక్ష్యంగానే బుల్డోజర్ యాక్షన్..



న్యూఢిల్లీ,ఆగస్టు 24 : బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ యాక్షన్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, బుల్డోజర్ చర్యలతో పౌరుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారంటూ బీజేపీపై మండిపడ్డారు.''ఒక వ్యక్తి మిగతా 7లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

- కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

7లో



- ఉద్యోగుల సామాజిక భద్రతకు యూనిఫైడ్ పింఛన్ పథకం
- కొత్త పెన్షన్ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
- బయో ఈ-3 విధానానికి కూడా కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పన
- యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని సుమారు 23 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి
- యూనిఫైడ్ పింఛన్ పథకానికి కోసం 10వేల 579 కోట్ల వ్యయం
- బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శుభవార్త వినిపించిన కేంద్రం
- సర్వీస్‌లో పాతికేళ్లు పూర్తయినవారికి పూర్తి పెన్షన్



# త్వరలో బయో విప్లవం..!

- కేంద్ర కేబినెట్ మూడు నిర్ణయాలకు ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్టు 24 : ప్రధాని అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం అయిన విషయం తెలిసిందే. అయితే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది కేంద్ర క్యాబినెట్. ముఖ్యంగా కొత్త పెన్షన్ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. విజ్ఞాన్ ధార పేరుతో కొత్త పెన్షన్ పథకానికి తీసుకు రానుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శుభవార్త వినిపించింది. సర్వీస్‌లో పాతికేళ్లు పూర్తయినవారికి పూర్తి పెన్షన్ యువదంకి నిర్ణయం తీసుకుంది. అలాగే బయో ఈ-3 విధానానికి కూడా కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. హై పెర్ఫార్మెన్స్ మిగతా 7లో

# మోదీ ఉక్రెయిన్ పర్యటన..



- ఉక్రెయిన్ పర్యటనపై స్పందించిన అమెరికా
- జెలెన్స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలి
- ఈ పర్యటన ఉపయోకరంగా ఉంటుందని భావిస్తున్నాం
- సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలి
- యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదు
- చర్చల దిశగా అడుగులు వేయాలని సూచించిన అమెరికా

వాషింగ్టన్,ఆగస్టు 24 : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్ హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోదీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, మిగతా 7లో

## మృతుల కుటుంబాలకు పరిహారం అందించాం..

- వివేకానందని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలి
- అవాస్తవాలు,అబద్దాలు జగన్‌కు అలవాటే : హోంమంత్రి



అనకాపల్లి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): అవాస్తవాలు, అబద్దాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. శనివారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ..బాబాయ్ మిగతా 7లో




## మెడ్‌టెక్ మరో ఘనత

- దేశీయంగా తొలిసారి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ తయారీ
- ఆరోగ్య రంగంలో మనదేశ ప్రతిభకు ఇదే తార్కాణం

విశాఖ,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య మిగతా 7లో

## 30న రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం



అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మిగతా 7లో

- నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు
- రాష్ట్రంలో పచ్చదనం మా ప్రభుత్వ లక్ష్యం
- కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలి
- అటవీ అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం

## నక్సల్స్‌కి అమిత్ షా హెచ్చరిక



- ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస
- ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

7లో

## జమ్మూ కశ్మీర్ మనదే..

- కశ్మీర్‌ను మనదేశం నుండి విడదియ్యాలి కాంగ్రెస్ చూస్తుంది..!
- ఆర్టికల్ 370 తిరిగి తీసుకువస్తాం అని చెప్పడం దారుణం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి



అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): ఎపి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురంధరేశ్వరి కీలక కామెంట్స్ చేశారు.ప్రజలు మిగతా 7లో

## త్వరలోనే అమరావతి నిర్మాణానికి అడుగులు..!

- డిసెంబర్ మొదటి వారంలో అమరావతి పనులు ప్రారంభం
- అమరావతిని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం
- అమరావతి నిర్మాణానికి 60 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా
- రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి సహకరించండి..
- కీలక ప్రకటన చేసిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):ఏపీలో తాజాగా అధికారం చేపట్టిన కూటమి సర్కార్ ఏ అంటే అమరావతి, పీ అంటే పోలవరం అంటూ ఏపీకి కొత్త అర్థం చెప్పింది. ఇందులో అమరావతి రాజధాని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం..ఇవాళ పనుల మిగతా 7లో

## ఎపిలో వివిధ శాఖల బదిలీలు




- ఎపిలో బదిలీలకు గైడ్ లైన్స్ జారీ చేసిన శాఖలు
- రవాణ శాఖలో రెండేళ్లకే స్థాన చలనం ఉండేలా గైడ్ లైన్స్ జారీ
- త్వరలోనే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖకూ గైడ్‌లైన్స్ జారీ..

అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): ఏపీలో బదిలీలకి గైడ్‌లైన్స్ జారీ చేస్తున్నాయి వివిధ శాఖలు. రవాణ శాఖలో రెండేళ్లకే మిగతా 7లో

## ఆరోపణలు ఉంటే కదరదు..



- కూటమి ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు షాక్
- వార్డు, గ్రామ సచివాలయాల ఉద్యోగులు పరిస్థితి తారుమారు
- అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి:కూటమి ప్రభుత్వం
- సొంత ప్రాంతాల్లో పని చేయడానికి వీలులేదని ఆదేశాలు జారీ

అమరావతి ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో వార్డు, గ్రామ సచివాల యాల ఉద్యోగులు పరిస్థితి తారుమారు అయ్యింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు వెంట తిరిగిన వేలాది మంది వాలంటీర్లు మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మంచి వైపు మనిషి

'ఉట్టి కొట్టలేనమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేసింది' అన్న చందంగా,భూమిపై బతకడం చేతకాని మనిషి అంతరిక్షంలో కాలనీలు కట్టి కాపరం చేస్తానంటున్నాడు.ఆ దిశగా ఆధునిక మానవుడు పరిశోధనలు ముమ్మరం చేస్తున్నాడు.కానీ,అది అంత తేలిక కాదు, పైగా మనిషిని మనిషే చంపుకొని తినే దారుణమైన పరిస్థితులు వస్తాయని కొందరు శాస్త్రవేత్తలు భయపడుతున్నారు.కరోనా వంటి ఊహాతీతమైన వ్యాధులు వచ్చి,మనిషిని పట్టి పీడిస్తున్నాయి.భవిష్యత్తులో ఇంకా ఎటువంటి వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని మనిషి భయపడుతూనే ఉన్నాడు.కొత్త కొత్త వైరస్ లు పుట్టుకొస్తూ వుంటే శాస్త్రవేత్తలు సైతం కంగారుపడిపోతున్నారు.సామాన్య మానవులు బెంబేలెత్తి పోతున్నారు.ఇది ఇలా ఉంటుండగానే,భూమి నుంచి దూరంగా వెళ్ళి,వేరే స్పేస్ లో జీవించవచ్చు అనే విశ్వాసాన్నీ పెంచుకుంటున్నాడు.ఇది కొత్తగా పుట్టిన కోరిక కాదు.ఎప్పటి నుంచో మనిషి ఆలోచిస్తున్నాడు.కరోనా కాలానికి ముందే కొందరు శాస్త్రవేత్తలు అంతరిక్ష జీవనాన్ని ప్రచారంలోకి తెచ్చారు.సాధ్యాసాధ్యాలపై ఇంకా విస్తృతంగా అధ్యాయనాలు జరుగుతూనే ఉన్నాయి.కొత్త ప్రపంచంలోకి అడుగు పెడదాం,కొత్త లోకాల్లో విహరిద్దాం అని మనిషి ఎప్పటి నుంచో కలలు కంటున్నాడు.భూమిపై ఏదైనా విపత్తు వచ్చినా,పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా వసతులు,వనరులు సరిపోకపోయినా! పైకెళ్లి జీవించాలనే ఆలోచనలకు శాస్త్రవేత్తలు మరింత పదునుపెడుతున్నారు.అంగారక గ్రహం లేదా చంద్రమండలంపై కాలనీలు నిర్మంచి జీవించవచ్చు అని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు కూడా!భూమి నుంచి ఆహారాన్ని పంపించే పరిస్థితులపైనా దృష్టి సారిస్తున్నారు.ఇవన్నీ సాధించడానికి సుదీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని అర్థం చేసుకోవాలి.ఆ మధ్యఎడిన్ బర్గ్ యూనివర్సిటీకి చెందిన చార్లెస్ కొకెల్ కొత్త సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చారు,పాత విషయాలను కొన్నింటిని గుర్తు చేశారు.నిజంగా భూమి నివాసయోగ్యం కానప్పుడు అంతరిక్షం వైపు చూడవచ్చు. కానీ,దానిని సాధించాలంటే ఇంకా ఎన్నో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు.19వ శతాబ్దంలో నార్త్ వెస్ట్ పాసేజ్ ను వెతకాడానికి కెప్టెన్ సర్ జాన్ ఫ్రాంక్లిన్ బయలుదేరారు.సాంకేతిక సమస్య తలెత్తడంతో దారి తప్పారు.అత్యుత్తమ సాంకేతికత అందుబాటులో ఉన్నా,వారంతా ఒకరి నొకరు చంపుకుతినే దారుణమైన దుస్థితి వచ్చిందని ప్రొఫెసర్ చార్లెస్ కొకెల్ గుర్తుచేస్తున్నాడు.అంతరిక్షంలో కూడా అటువంటి పరిస్థితులు వస్తాయని హెచ్చరిస్తున్నాడు. వనరులు,వసతులతో పాటుఆహారకొరత ప్రధాన సమస్యగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నాడు.డాక్టర్ కామెరన్ స్మిత్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాడు. అంతరిక్షంలో మానవ మనుగడ వేళ్లూనుకోవాలంటే?వ్యవసాయ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. గ్రహాంతర వాసుల కోసం వెతుకులాట కూడా ఇప్పటికే మొదలైంది.అంతరిక్షంలోకి వెళ్లబోయే ముందు,ఈ భూమిని పవిత్రంగా,పచ్చగా కాపాడుకోవడం ముఖ్యం.స్వార్థం శృతి మించి, కోరికలు,విలాసాలు ఆకాశాన్ని అంటిన ఆధునిక మానవుడు సహజ వనరులను ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తత్ఫలితంగా అడువులు అంతరించి పోతున్నాయి, జీవనదులు ఇంకిపోతున్నాయి.భూమి క్రుంగి పోతోంది,సముద్ర మట్టాలు పెరిగి పోతున్నాయి.అగ్ని గోళాలు బద్ధలై పోతున్నాయి.ఒక్కటేమిటి? విశ్వరూపమే మారిపోతోంది.ప్రకృతిని అందినకాడికి అంతం చేసుకుంటూ వెళ్తున్న క్రమంలో రుతువుల గమనం మారిపోయింది.భూమి వేడెక్కిపోతోంది.అతివృష్టి అనావృష్టి,ప్రకృతి వైపరీత్యాలు ప్రబలి పోయాయి.అణువణువూ కాలుష్య కాసారంగా మారింది.పీల్చే గాలి,త్రాగే నీరు,తినే ఆహారం అంతా కలుషితమై పోయింది.ఇంటాబయటా అంతా కాలుష్యమే.దీనికి ముందుగా మనిషి మనసే అత్యంత కలుషితమై పోయింది.అందుకే,కొంగ్రొత్త వింత వ్యాధులు పుట్టుకొస్తున్నాయి.మంచినీరే కాదు,మంచిగాలి కూడా కొనడానికి కూడా దొరకని దుస్థితి వచ్చేసింది.పల్లెల ముఖచిత్రం మారిపోయింది.చేతివృత్తులు ఎగిరిపోయాయి.వ్యవసాయ విధానమే మారిపోయింది.ఆహారరక్షణపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. అంతరిక్షానికి ఆహార సరఫరా సంగతి తర్వాత చూద్దాం.ముందుగా,భూమిపై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఆహార ఉత్పత్తి జరగడమే ప్రమాదంలో పడింది.ఆధునిక మానవుడు ఎక్కడ కాలు పెడితే అక్కడ భస్మమై పోతోంది.భూమిని పాడుచెయ్యడమే కాక, గ్రహాలను సైతం పాడు చెయ్యడానికి మనిషి తయారవుతున్నాడని కొందరు శాస్త్రవేత్తలు,మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ తరుణంలో,కరోనా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలకుండా చూడడం శాస్త్రవేత్తల ప్రథమ కర్తవ్యం. ప్రకృతిని,భూభాగాన్ని రక్షించుకోవడంమానవాళి ప్రాథమిక అవసరం.సహజ వనరులను నిలబెట్టు కోవడం అత్యంత ముఖ్యమైన అంశం.వీటన్నిటిపై దృష్టి సారించడమే అందరి తక్షణ కర్తవ్యం.సమాంతరంగా అంతరిక్ష పరిశోధనలు కొనసాగించుకోవచ్చు. అన్నింటి కంటే ముందుగా,మంచి వైపు మనిషి మారితే? అంతా మంచే జరుగుతుందని విశ్వసిద్దాం.

# అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటిచుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్‌ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి.

# విలువల కోసం పాటు పడిన ధీరుడు మండల్

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి , తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందిన మానవతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ముఖ్యమంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినారాయన. ధనిక జమీందారీ కుటుంబంలో జన్మించినా , వెనకబడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయి గా నిలిచి పోయా మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లో ని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుంబంలో లు జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను , దర్భాంగా లో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 - 51 మధ్య మాధేపురా లో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు.జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లో ని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజకవర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనారిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి నప్పిం మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడకూడదని ని ఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించడానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు . కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడి తో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వాసం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. “ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని” స్పష్టం చేసిన ధీశాలి. నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోహిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది సాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన జయ ప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 1977లో జనతా పార్టీ పక్షాన లో కసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు . ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు . ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా , సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వరాల సమానత్వాన్ని ఆయన స్వప్న అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీ సీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కృషి చేశారు . 1979 జనవరి 1 న నా సిరి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌరహక్కుల కమిషన్ నియమించగా , మండల్ చైర్మన్ గా, 1980 డిసెంబర్ 31న నివేదిక అందజేశారు . అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరా దనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సి, ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బికిసీలకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక హెూ గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు లో భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలు మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపురానిది, చారిత్రక మైనది.మండల్ జయంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండ ల్ జయంతి వేడుకలు నిర్వహిస్తూ , ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.



రామకిష్టయ్య సంగన భట్ల

## తెలంగాణ పోరాటాన్ని కళ్ళారా చూసిన యోధుడు

# దాశరథి రంగాచార్యులు

తెలంగాణ పోరాటాన్ని కళ్ళారా చూసిన యోధుడు దాశరథి రంగాచార్యులు ఆయన గొప్ప కవి, రచయిత.బహు భాషా కోవిదుడు.నిరంతరం అతను పుస్తకాలే అలవాటు గా చదివే వారు.ముక్కు సూటిగా స్పష్టంగా మాట్లాడడం ఆయన వ్యక్తిత్వం. తెలంగాణ పోరాటాన్ని కళ్ళారా చూసిన సాహితీ యోధుడు డా. దాశరథి రంగాచార్య. ఇక్కడి ప్రజల జీవన పోరాటాన్ని ,అస్తిత్వాన్ని తన రచనల ద్వారా ప్రతిఫలింప జేశాడు.1928 ఆగస్ట్ 24న దాశరథి వెంకటా చార్యులు- వెంకటమ్మ దంపతులకు మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో జన్మించిన వీరి 94వ జయంతి. తెలుగు సాహిత్య చరిత్రలో తొలి సారిగా నాలుగు వేదాలను తెలుగులోకి అనువదించి అభినవ వ్యాసునిగా పేరుగాంచారు. “చిక్కుల్లోనే మనిషి ఎదుగుతాడు.. ఆపదల్లోనే ఉన్నతుడవుతాడు.. మనిషైనా జాత్కెనా అంతే..” అన్న డాక్టర్ దాశరథి రంగాచార్య తెలంగాణ రైతాంగ పోరాటం ఆయుధాలను చేత బూనడం వలన వారు పోలీసు యాక్షన్ తర్వాత బయటికి వచ్చారు. 1951లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి 1957లో అనువాదకులుగా సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరారు. రంగాచార్య మొత్తం 9 నవలలు రాశారు. “చిల్లర దేవుళ్లు”, మోదుగు పూలు”, “మాయ జలతారు”, “జనపదం”, “రానున్నది ఏది నిజం”, “మాన వత”, “శరతల్పం”, “పావని”, “అమృతంగమయ”. తెలంగాణ గురించి రాయబడిన దాశరథి రంగాచార్య గారి తొలి నవల “చిల్లర దేవుళ్లు”. దీన్ని ఐదు వారాలలో పూర్తి చేశారు. అక్షరమే ఆయన ఆయుధం, సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ కెరటం, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన అభ్యుదయవాది, తన రచనలతో నిజాం నిరంకుశత్వాన్ని ఎదురించిన మహెూన్నత వ్యక్తి,తన రచనలతో సమాజాన్ని చైతన్యం చేసిన అక్షర వాచస్పతి దాశరథి రంగాచార్య.. సాహిత్య సాగరంలో ఆయన ఉరికే కెరటం.. తెలంగాణ సాయుధ పోరాటం లో అలుపెరుగని వీరుడు.మడమ తిప్పని నాయకుడు. వేదం జీవన నాదం అంటూ వేదాలను ప్రజాజీవితంలోకి తెచ్చి వచన రూపంలో అందించిన సాహితీ పిపాసి. నవ సమాజం కోసం తాపత్రయపడిన ఉద్యమశీలి. ప్రజా ఉద్యమంలో వేద భారతాన్ని అన్వేషించిన అక్షర తపస్వీ.అమృత వాత్సల తేజస్వీ



డాక్టర్ దాశరథి రంగాచార్య.. ఆయన శ్వాస, ధ్యాస అంతా మానవ శ్రేయస్సు గురించే. సమసమాజ ఆవిష్కరణ గురించే. సద్గుణ సంపన్నుడ్కెన సద్గుణ మానవున్ని దర్శించాలన్నదే ఆయన మహా సంకల్పం. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కార్ కు ముచ్చెమటలు పట్టించారు దాశరథి రంగాచార్య. తెలంగాణ మట్టి జీవితాన్ని, వెట్టి జీవితాన్ని అక్షరాల్లోకి ఎలుగెత్తి చాటిన రచయిత, ఉద్యమకారుడు దాశరథి రంగాచార్య. తన రచనలతో పోరాటాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు.రంగాచార్య చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టనష్టాలను చవిచూశారు. దాశరథి రంగాచార్య పుట్టింది పండిత కుటుంబమే అయినా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. వీరి అన్న దాశరథి కృష్ణమాచార్యుల నుంచి అభ్యుదయ భావాలను అలవర్చు కున్నారు రంగాచార్యులు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇద్దరూ కలిసి సైనికులుగా పనిచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమ జీవితాన్ని సాహిత్య రూపంలో ప్రజలకు అందించారు రంగాచార్య. 12 ఏళ్ల వయస్సులోనే నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు రంగాచార్య. నిజాంకు వ్యతిరేకంగా పనిచేసిన ఆంధ్ర మహాసభ, ఆర్య సమాజ్ పోరాటాలకు ఆకర్శితుల్కె వాటి తరపున ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని జ్కెలు జీవితం కూడా గడిపారు దాశరథి రంగాచార్య. 1948 లో పోలీస్ చర్య తర్వాత హైదరాబాద్ కు విముక్తి లభించింది. సాయుధ పోరాటం విరమణ తర్వాత ఉపాధ్యాయుడిగా కూడా పనిచేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో 32 ఏళ్లు ఉద్యోగం చేసి అసిస్టెంట్ కమిషనర్ హెూదాలో రిట్కెరయ్యారు. తన 40 ఏళ్ల జీవితంలో అక్షర ప్రస్థానం ప్రారంభించి ఎన్నో నవ లలు, గ్రంధాలు రాశారు.శ్రీమద్రామాయణం, మహాభారతాలను సరళంగా తెలుగులో రాశారు దాశరథి రంగాచార్య. తెలుగు సాహిత్య చరిత్రలో మోదుగు పూలు, చిల్లరదేవుళ్లు, జనపది, రానున్నది ఏది నిజం, మాయజలతారు వంటి ఎన్నో అద్భుతమైన నవలలు ఆయన కలం నుంచి జాలువారాయి. తన ఆత్మకథగా వచ్చిన జీవనయానం కూడా తెలంగాణ ఉద్యమం, ప్రజల జీవన స్థితిగ తులను చాటి చెబుతోంది. వేదవ్మాయాన్ని ప్రజలందరికి చేర్చడా నికి అభ్యుదయ దృక్పథమే తనను పురిగొల్పిందని ఆయన చెప్పుకున్నారు. వేదాలను స్త్రీలు, శూద్రులు చదవకూడదనే దృక్పథాన్ని ఆయన తోసిపుచ్చారు.దాశరథి రంగాచార్య జీవన యానం చదివితే మొత్తం ఆయననే చదివినట్టే.తెలంగాణ సమా జాన్ని అన్ని కోణాలలో సమగ్రంగా చదివినట్టు. ఒడ్డున కూర్చు ని పుంఖానుపుం ఖాలుగా రచనలు చేసిన వారి కి పూర్తి భిన్నంగా, తెలంగాణ కవుల సంప్రదాయానికి అనుగుణం గా స్వ యంగా నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజల పక్షం నిలిచారు. తన నెత్తిపై నుంచి తుపాకి గుండు దూసుకు పోయినా చలించని ధీశాలి రంగాచార్య. రంగాచార్య రచించిన చిల్లర దేవుళ్లు పలు భాషల్లోకి అనువాదమైంది. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం కూడా వచ్చింది.'అభినవ వ్యాసు డిగా' బిరుదు అందుకున్న రంగాచార్య 2015 జూన్ 8వ తేదీన కన్నుమూశారు. అక్షర వాచస్పతి దాశరథి రంగచార్యులు పుట్టిన మహబూబాద్ జిల్లా కు దాశరథి జిల్లా గా పేరు పెడితే అది సముచితమని నా అభిప్రాయం.

సేనాధిపత్యం రమేష్

# వరుణ గ్రహాన్ని కనుగొన్న ఖగోళ శాస్త్రవేత్త విలియం హెర్చెల్

సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్ (నవంబర్ 15, 1738 - ఆగష్టు 25, 1822) ఖగోళ శాస్త్రవేత్త. ఆధునిక పరికరాలు లేని కాలంలోనే అంతరిక్షంలోని అద్భుతాలను ఆవిష్కరించిన ఖగోళ శాస్త్రవేత్త సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్. ఆయన వరుణ (యురేనస్) గ్రహాన్ని కనుక్కొన్నారు.మొదట మిలటరీ లోని బ్యాండు మేళంలో పనిచేసి, తన పరిశోధనలతో ప్రపంచంలోని మేటి ఖగోళ శాస్త్రవేత్తలలో ఒకరిగా ఎదిగారు. సర్ ఫ్రెడెరిక్ విలియం హెర్చెల్ తొమ్మిది గ్రహాలలో ఒకటైన యురేనస్‌తో పాటు దానికున్న రెండు ఉపగ్రహాలను, శని, గురు గ్రహాలకు చెందిన రెండేసి ఉపగ్రహాలను కనుక్కున్నారు. స్వయంగా రూపొందించుకున్న టెలిస్కోపుల తోనే ఆయన నక్షత్ర మండలాల (గెలాక్సీలు) ఆకారాలతో పాటు, విశ్వం స్వరూపాన్ని కూడా అంచనా వేయడం విశేషం. దాదాపు 2500 నక్షత్ర సముచ్ఛయా (నెబ్యులా)లను, వాటికి సంబంధించిన సిద్ధాంతాలను వెలువరించారు. నక్షత్ర వర్ణపటాల తరంగదైర్ఘ్య పంపిణీని కొలవడానికి ప్రిజమ్స్, ఉష్ణోగ్రత కొలిచే పరికరాలను ఉపయోగించి, హెర్షెల్ ఖగోళ స్పెక్ట్రోఫోటోమెట్రీని ఉపయోగించారు. ఈ పరిశోధనల సమయంలో, హెర్షెల్ పరారుణ వికిరణాన్ని కనుగొన్నారు. సూర్యుని చలన మార్గాన్ని నిర్ధరించి, పరారుణ ఉష్ణతరంగాల ఉనికిని చెప్పినది కూడా ఆయనే. ఆయన సుమారు 400కు పైగా టెలిస్కోపులను ఆయన తయారు చేశారు.జర్మనీలోని హెూనోవర్‌లో 1738 నవంబర్ 15 న జన్మించిన విలియం చిన్నప్పట్నించే వయోలిన్ వాయించడం నేర్చుకున్నారు. తండ్రితో కొంతకాలం మిలటరీ బ్యాండ్‌లో పని చేసి, తరువాత అన్నతో ఇంగ్లండ్ వెళ్లిపోయారు. కొన్నేళ్లపాటు సంగీతం మీదనే ఆధారపడి బతికిన ఆయన తరువాత ఖగోళశాస్త్రంపై ఆసక్తిని పెంచుకుని టెలిస్కో పులతో అంతరిక్ష పరిశీలన చేసేవారు.1774 లో హెర్షెల్ తన మొట్టమొదటి పెద్ద టెలిస్కోప్‌ను నిర్మించారు. అలా 1781లో యురేనస్‌ను కనుగొన్నారు. ఆ ఏడాదే కోప్లీ అవార్డుతో పాటు, ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎంపికయ్యారు. 'సర్' బిరుదును కూడా పొందారు. అప్పటి చక్రవర్తి జార్జి3 ఆయనను 'రాజ ఖగోళ పరిశీలకుడి' (రాయల్ ఆస్ట్రానమర్)గా నియమించారు. కొద్ది కాలానికే యురేనస్, శని, గురు గ్రహాల ఉపగ్రహాలను కూడా కనుగొన్నారు. చంద్రునిపై గల పర్వతాలను చూడడమే కాదు, వాటి ఎత్తును కూడా కనుగొ న్నారు.1820 లో స్థాపించ బడినప్పుడు రాయల్ ఆస్ట్రోనామికల్ సొసైటీకి మొదటి అధ్యక్షులు. ప్రతిష్ఠాత్మకమైన నైట్‌హుడ్ సహా అనేక పురస్కారాలు పొందిన ఆయన, 1822 ఆగష్టు 25న తన 84వ ఏట మరణించారు.



# మానవ జీవితంలో వెలుగులు నింపిన జాబిలి యాత్ర

(విక్రమ్ విజయంఅంతరిక్ష విజయం) చందమామ అందిన రోజు భారత జాతి మురిసిన రోజు భారత ప్రతిభను విశ్వానికి చాటిన రోజువంకలు పెట్టిన దేశాలనుతలదించు కునేలాచేసి నెల వంకపై కొలువు తీరిన భారత పతాకం ప్రపంచానికి భారత ఘనతను చాటింది విజయం భారతకీర్తి కిరీటంలో కలికితురాయి ఇస్రో విక్రమ్ యత్నంలో భారత్ విజయవంతంగా నేలరేడుపై అడుగు పెట్టిన దేశం చంద మామను ముద్దాడిన నాలుగో దేశం భారత్ అగ్ర దేశాల సరసన చేరిన సూపర్ పవర్ భారత్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వెలిగి పోతున్న దేశం భారతావని గుండెల్లో ఆనం దం సంతోషం పండిన రోజు భారత జాతి గర్వించిన రోజు చంద్రయాన్ 3 అద్భుత విజయంతోపులకరించిన భారత్ అమృత కాలంలో నెలకొన్న అరుదైన ఘన విజయం విక్రమ్ విజయం అమృత కాలపు తొలి ఫలితాల పరం పం`చంద్రునిపై ముువ్వన్నెల పతాకం రెప రెప లాడిందిఅంతరిక్ష చరిత్రలో భారత్ సువర్ణాధ్యాయాన్ని లిఖించిందిశాస్త్ర సాం కేతిక రంగంలో మరువ లేని మరిచిపోని రోజు మానవ జీవి తాల్లో వెలుగులు నింపిన జాబిలి యాత్రఅంతరిక్ష శాస్త్రవేత్తల సమిష్టి కృషి ఫలితంకఠోర శ్రమ నిబద్ధత అంకిత భావం సమిష్టికృషి దృఢ సంకల్పంశాస్త్ర వేత్తల దార్శనికతకలలను సాకారం చేసింది.శాస్త్రవేత్తల సాహస ప్రయత్నం సాకాం`మైంది విక్రమ్ విజయం సరి కొత్త శక్తి కొత్త విశ్వాసానికికొత్త చైతన్యానికి ప్రతీకవన్ ఎర్త్ వన్ ఫ్యామిలీ నినాదానికి నిదర్శనం అణ్వస్త్ర దేశంగా ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ప్రతిష్ట పెరిగింది విశ్వగురువు స్థాయిని సుగమనం చేసింది అతి తక్కువ ఖర్చుతో అద్భుత ఫలితాలు సాధించి చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంగా భారత్ రికార్డ్ సృష్టించి ంది. విజ్ఞాన చంద్రోదయంతో విశ్వ మానవ వికాసంతోభారత్ కీర్తి ప్రతిష్టలు మరింత పెంచే దిశగా అంతరిక్ష పరిశోధన సాగాలి. అన్ని రంగాలను శాసించే శక్తి మాన్ భారత్ భవ్యిత్తులో అంతరిక్ష రంగంలో భారత దేశం అగ్రపథాన నిలువాలని ఆశిద్దాం మానవాళి జ్ఞానాన్ని సునిశితం చేయాలిమానవాళి స్మృతి పేటికలో చిరస్మరణీయంగా నిలిచిపోవాలి.

నేదునూరి కనకయ్య

# ఘనంగా జాతీయ అంతరిక్ష వారోత్సవాలు

**- భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులచే అంతరిక్ష వారోత్సవ ర్యాలీ- దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల వేదికగా అంతరిక్ష విశేషాల ఎగ్జిబిషన్- రెండో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు**



**గూడూరు, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** చంద్రయాన్ -3 విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న జాతీయ అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమం గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా



కళాశాలలో ఘనంగా సాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ కు మంచి స్పందన వస్తోంది. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డి.ఆర్.డబ్ల్యూ కళాశాల విద్యార్థినులచే ప్రత్యేక అవగాహన ర్యాలీని ఏర్పాటు చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మన ఆలోచనలే మన విజయాలకు మెట్లుగా నిలుస్తాయని, ఈ నేపథ్యంలో చంద్రయాన్ -2, చంద్రయాన్ -3లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ -2 ల్యాండింగ్ లో వచ్చిన సమస్యలకు కుంగిపోకుండా, అలాంటి సమస్యలను అధిగమించే నూతన ఆలోచనలతో చంద్రయాన్ -3 ఘనవిజయం సాధించామని జీవితం కూడా అలాంటిదే అని పేర్కొన్నారు. మన ఆసక్తులే మన భవిష్యత్తును శాసిస్తాయన్న ఆయన, చదువుతో పాటు సమకాలీన విషయాలు తెలుసుకోవాలని సూచించారు. విద్య అంటే మార్కులు, ర్యాంకులు కాదని, జ్ఞానమే నిజమైన విద్య అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి



సూరి మాట్లాడుతూ, మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వం ఇచ్చిన ఈ సమాచారాన్ని విద్యార్థులు వినియోగించుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు.
జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024 ఆగస్టు 23న భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల



ఫోటో ఎగ్జిబిషన్ ను గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ ప్రారంభించారు.
రెండు రోజుల్లో గూడూరులోని 20 పాఠశాలలు, కళాశాల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ ను తిలకించారు. కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ బోర్డు వద్ద ఫోటోలు దిగేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు.
ఆదివారం వరకూ జరగనున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. రెండో రోజు కార్యక్రమంలో షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథ శర్మ, సి.డబ్ల్యూ.సి. చైరపర్సన్ శ్రీమతి మాధవి, డి.ఈ.వో. శ్రీమతి శాంతి, సి.డి.పి.ఓ. శ్రీమతి మెహబూబీ, డి.ఆర్.డబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, డి.ఆర్.డబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో టంగుటూరి జయంతి వేడుకలు





**నూజివీడు, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక ):** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో టంగుటూరి ప్రకాశం పంతులుగారి జయంతి కార్యక్రమము నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్ర కేసరి అను బిరుదు పొందాడు అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా పనిచేశారు. 1872 వ సంవత్సరములో జన్మించారు. వల్లూరులోని వీధి బడిలో మొట్టమొదటి అక్షరాభ్యాసముచేశారు. సోషల్ ఉపాధ్యాయులు పుల్లారావు మాట్లాడుతూ ప్రకాశం పంతులు చురుకు ధనం కలవాడు. ముంచి నేర్పరి. న్యాయవాద వృత్తిని చేపట్టినారు. సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగాపోరాటం చేశారు అని తెలిపారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుని విజయలక్ష్మి మాట్లాడుతూ బ్రిటీషు వారు గుండెల మీద తుపాకి పెట్టారు. ప్రకాశంగారు భయపడకుండా దమ్ముంటే కాల్చండిరా అని గర్జించారు. అంతటి ధైర్యశాలి అందుకే ఆయనకు ఆంధ్ర కేసరి అని బిరుదు నిచ్చారు. ఉదయం నిద్ర లేచింది మొదలు సాయంత్రం వరకు కేసులు వాదించేవారు. లక్షలు సంపాదించే న్యాయవాద వృత్తిని విడిచి పెట్టారు. 1821 బెజవాడ కాంగ్రెస్ సమావేశములకు మోతీలాల్ నెహ్రూ చిత్తరంజన్ దాస్ అనేక మంది నాయకులు పాల్గొన్నారు. ఈ సభలో మహాత్మా గాంధీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించినది మన ప్రకాశం గారే. ప్రకాశం పంతులుగారు1957 లో మరణించారు విద్యార్థినీ విద్యార్తులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి పల్లవి ,ద్వితీయ బహుమతి పద్మజ ,తృతీయ బహుమతి ప్రియ విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విఠల్ బాబు, బాలు ,మోహన్ రావు, రంగారావు ,మల్లేశ్వరి,కోటేశ్వరమ్మ నాన్ టీచింగ్ సిబ్బంది రవి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గిరీష పుట్టినరోజు వేడుకలు

## మేడమ్ సత్యనారాయణ



**కలిదిండి ఆగస్టు 24( ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కాళ్ల పాలెం గ్రామంలో ఉన్న మేడమ్ సత్యనారాయణ కుమార్తె శ్రీ గిరీష పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం శ్రీ గిరీష పుట్టినరోజు సందర్భంగా కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో మదర్ మదర్ థెరీసా వృద్ధుల సేవా సంఘంలో ఉన్న 35 వృద్ధులకు, గురువారం ఒకరోజు రెండు పూటలా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సేవా సంఘం నిర్వాహకుడు పాస్టర్ రాపాయేలు మాట్లాడుతూ, తాను చేస్తున్న ఈ సేవ కార్యక్రమాన్ని గుర్తించి, సత్యనారాయణ కుమార్తె గిరీష పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు వృద్ధులకు రెండు పూటలా అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందం వ్యక్తం చేస్తూ, మాటలు చెప్పే పెదవుల కన్నా, సాయం చేసే చేతులు మిన్న అని కొనియాడారు. అన్నిట్లో కల్లా అన్నదానం గొప్పదని, సత్యనారాయణ నీ ఆదర్శంగా తీసుకుని, దాతలు మరింత ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దేశి నాగబాబు, కురెళ్ళ
శ్రీనివాసరావు పాల్గొని సత్యనారాయణ కుమార్తె గిరీషకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశి నాగబాబు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, అలాగే ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని, మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎం సత్యనారాయణ,దేశి నాగబాబు,కూరెళ్ల శ్రీనివాసరావు, వీరబాబు, మదర్ థెరీసా వృద్ధుల సేవా సంఘం నిర్వాహకుడు, వృద్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముందే కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కృష్ణాష్టమి పండుగ వాతావరణం



**కలిదిండి, ఆగస్టు 24,(ఆంధ్రపత్రిక ):**కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ముందే కృష్ణాష్టమి పండుగ సంతరించుకుంది. చిన్నారులు వేసిన వేషధారణ ఎంతో ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమిని పురస్కరించుకుని కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న చిన్న చిన్నారులకు కృష్ణుడు రాధ మరియు సత్యభామ వేషధారణ లతోఎంతో ముద్దుగా అలరించారు.
ముందుగా కృష్ణుని విగ్రహామునకు పూజలు చేసి, అనంతరం సత్యభామ కృష్ణులు రాధా చేత ఉట్టు కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ కరెస్పాండెంట్ సానా వెంకట రామా రావు మీనా సరస్వతి , స్కూల్ ప్రిన్సిపాల్ కేజే పాండురంగారావు , మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందములు ఎంతో అచ్చోత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యార్థుల భారీ ర్యాలీ




**నూజివీడు ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక ):**ఆర్జీయూకేటీ నూజివీడు మరియు నూజివీడు క్యాంపస్ లో చదువుతున్న శ్రీకాకుళం విద్యార్థులు సుమారు 400 మంది, మరియు ఎన్సిసి విద్యార్థులు, కొన్ని రోజుల క్రితం కలకత్తాలో జూనియర్ వైద్య విద్యార్థినికి జరిగిన దురాగతానికి సంఘీభావంగా ఈరోజు మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ నుండి పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో మానవహారం గా నిలబడి దోషులను కఠినంగా శిక్షించాలని ఇకముందు ఇటువంటి దురాగతాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు మరియు ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు క్యాంపస్ నిర్దేశకులు ఆచార్య ఎం. చంద్రశేఖర్ పరిపాలన అధికారి డాక్టర్ బి. లక్ష్మణరావు డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఇతర అధ్యాపకులు మరియు క్యాంపస్ ఎస్సై రాంబాబు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాజమాన్యం పై రైతులకు శిక్షణ

**బాపట్ల ,ఆగష్టు 24, (ఆంధ్రపత్రిక ):** బాపట్ల మండలం కొండ భోట్ల వారి పాలెం గ్రామంలో ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో వ్యవసాయ యాజమాన్యం సేంద్రియ వ్యవసాయ సాగు భూసార పరీక్షా కార్డు ఆధారిత ఎరువుల వాడకం ,సమతుల్య ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి అర్.చంద్ర శేఖర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ ఆవశ్యకత ను వివరించారు.రైతులు అటు వైపుగా మొగ్గు చూపాలని తెలిపారు. ఈ సీజన్ పంటలో ఏమైనా తెగుళ్ళు పురుగులు ఆశించినది రైతులను అడిగి తెలుసుకున్నారు.బాపట్ల ఏ డీ ఏ ఏ లక్ష్మి మాట్లాడుతూ సాగు పద్ధతులలో నూతన వరవడి అలవాటు చేసుకోవాలని కోరారు.

వరి నారు నాటడం నుండి వెద పద్ధతికి వచ్చారు.ఇప్పుడు వినూత్నంగా బెంగాల్ నాటు పద్ధతి రైతులు కొందరు అవలంబిస్తున్నారు అని తెలిపారు.తక్కువ విత్తన ఖర్చు వేప నూనె పిచికారి వలన పంటలో కలిగే ప్రయోజనాలను వివరించారు.ఎరువులు ,పురుగు మందుల వాడకంలో సూచించిన పరిమాణంలో మాత్రమే వాడాలని మోతాదు మించడం వలన పెరిగే ఖర్చు పర్యావరణ కాలుష్యాన్ని ,అనారోగ్యాలను నివారించుకోవచ్చు అన్నారు.డీ డీ ఏ,డీ టీ సీ,డీ అర్ సీ మాట్లాడుతూ రైతుల పంటలో సమస్యలు తెగుళ్ళు పురుగు మందుల వాడకంలో సలహా సూచనల తెలియ జేశారు. ఏ తెగులుకు ఏ మందులు ,ఎంత మోతాదులో దశను బట్టి ఎన్ని దఫాలు పిచికారి చేయాలి అని వివరించారు.

తెగుళ్ల మందులు వాడకాన్ని తెలిపారు.సాగులో పాటించాల్సిన మౌలిక నియమాలను వివరించారు. ఏ పీ సీ ఎన్న్ ఎఫ్ వారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ ప్రాముఖ్యత పాటించాల్సిన పద్ధతులు వివరించారు.అనంతరం ఘన జీవామృతం తయారీ విధానాన్ని డే మో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంటను క్షేత్ర పరిశీలన చేసి సలహాలు సూచనలు ఇచ్చారు.

# రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తాం

**రూ. 20 కోట్లతో నామవరంలో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి**



**నూజివీడు ఆగస్టు, 24,(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు.. చింతలపూడి మండలం నామవరంలో శనివారం నాబార్డు నిధులు రూ. 20 కోట్లతో నిర్మించనున్న బోయగూడెం నుంచి సీతానగరం వయా శెట్టివారిగూడెం, నామవరం రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదే విధంగా చింతలపూడి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ రూపొందించిన జనహితం యాప్ ను రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అయితే ఆరోడ్లను అభివృద్ధిచేసి పూర్తిచేయాలనే తలంపులో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే రోడ్లతోపాటు ప్రతి నియోజకవర్గంలో రూ. 10 నుంచి 20 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లను అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఇందుకు కొంత సమయం అవసరమన్నారు. అనుభవజ్ఞుడైన, దూరదృష్టిగల ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మరో ప్రక్క గొప్ప ఆలోచనపరుడైన ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి ముందుకు వెళ్లుతుందని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కేంద్రం నుంచి 12 వేల కోట్ల రూపాయలు ఒకే విడతలో తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అదే విధంగా 15 వేల కోట్ల రూపాయలు అమరావతికి ఖర్చుపెట్టేందుకు కేంద్రం ప్రకటించగా ఇంకా అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామనే భరోసాను కేంద్రం నుంచి ముఖ్యమంత్రి తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చింతలపూడి ఎత్తిపోతుల పథకం ముందుకు సాగలేదన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 4 వేల కోట్లు రూపాయలు ఖర్చుచేయగా గత ప్రభుత్వం కేవలం 10 కోట్ల రూపాయలను ఖర్చుచేసి ప్రాజెక్టును మూలనపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5 ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో చింతలపూడి ఒకటిగా ప్రభుత్వం పెట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు మూలంగా నూజివీడు, తిరువూరుకు సాగునీరు, త్రాగనీరు అందుతుందన్నారు. చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఆహర్నిశలు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. ఎటువంటి కక్షలకు తావులేకుండా, ప్రజలు అందించిన విజయాన్ని బాధ్యతగా తీసుకొని రాష్ట్ర ప్రజలకు, యువత సంక్షేమ అభివృద్ధికి కృషిచేయాలని ముఖ్యమంత్రి పదేపదే ప్రజా ప్రతినిధులకు చెప్పడం జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వం సుమారు 10 నుంచి 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిన పరిస్థితికి తీసుకువచ్చారని అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్ ను తిరిగి గాడిలోపెట్టి ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి ఎంతో దూరదృష్టితో కృషిచేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ సొమ్మును పెంచడమే కాకుండా బకాయిలతో సహా చెల్లించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 6 స్టెప్ పద్దతిలో పెన్షన్లు తొలగించేలా చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2014-19 లో ఇళ్లు కట్టుకున్న వారి బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. పశువులు, గొర్రెలు, ఇన్సూరెన్స్ చెల్లింపులు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ రాష్ట్రానికి తిరిగి వస్తున్నారన్నారు. ఇదే విషయం పలువురు తెలంగాణా నాయకులు కూడా తమకు తెలియజేయడం జరిగిందని చెప్పారు. ప్రజల నిర్ణయం, తమ ఆలోచనలమేరకే గ్రామల్లో పనులు చేపట్టి గ్రామాభివృద్ధి కోసం ఈనెల 23వ తేదీన నిర్వహించుకున్న గ్రామ సభలు విజయవంతంగా పూర్తిచేసుకున్నామన్నారు.ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన రోడ్ల అభివృద్ధిలో భాగంగా తొలి విడతలో వర్షాకాలం అనంతరం గోతులు పూడ్చి వచ్చే ఏడాదినుంచి రోడ్ల నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని రోడ్లను పిపిటి మోడల్లో అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో ఏలూరు, జంగారెడ్డిగూడెం రహదారికూడా ఉందన్నారు. పొగాకు రైతులు కోరిన విధంగా సీలింగ్ లిమిట్ తీసేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగిందని దీని మూలంగా రైతులకు 106 కోట్ల రూపాయలు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్న మాటకు కట్టుబడివున్నామన్నారు.ఏలూరులో 4, నూజివీడులో 1 అన్న క్యాంటిన్ లు ప్రారంభించుకున్నామని, త్వరలో జంగారెడ్డిగూడెం లో కూడా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఏలూరులోరేపటి నుండి ఆగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ గారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా భావించి ప్రభుత్వం ముందుకు వెళ్లుతున్నదని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు ఉపాధిహామీ పథకం ద్వారా పెద్దఎత్తున నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. 3 దశాబ్దాల కల సాకారం నెరవేరబోతున్నదని 7 గ్రామాలకు ఒక మంచి రహదారి రాబోతున్నదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికై జనహితం యాప్ ను తీసుకువచ్చామని దానిని చింతలపూడి నియోజవర్గ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), మాజీ శాసన సభ్యులు గంటా మురళి బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ గారు, జనసేన ఇన్ చార్జి మేకా ఈశ్వరయ్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరపాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు గుత్తా పెదబాబు, పలువురు మాజీ జెడ్పిటిసిలు, యంపిపిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ మెటీరియల్ కాంపొండ్ కింది రూ. 223 కోట్లతో పలు గ్రామాభివృద్ధి పనులు

**బోర్వంచ గ్రామ సభలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి**



**నూజివీడు ,ఆగస్టు 24.(ఆంధ్ర పత్రిక ):**స్వర్ణ గ్రామ పంచాయితీలే ధ్యేయంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో రూ. 223 కోట్ల మెటీరియల్ కాంపొండ్ తో పలు గ్రామాభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి చెప్పారు. నూజివీడు మం డలం బోర్వంచలో నిర్వహించిన గ్రామ సభలో రాష్ట్రమంత్రి కొలుసు పార్ధసారధి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీల కుటుంబాలకు ఆర్ధిక భరోసా, సుస్థిర ఆస్తిల కల్పన కోసం ఈ గ్రామ సభల సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 547 గ్రామ పంచాయితీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి ఆయా గ్రామాలకు అవసరమైన కొత్త పనులు గుర్తించడంలో ప్రజలను భాగస్వాములను చేసేందకు గ్రామ సభలు దోహదపడతాయన్నారు. ఉపాధిహామీ పథకం కింద ప్రస్తుతం జరుగుతున్న పనులతోపాటు రానున్న మార్చి 31 నాటికి గ్రామీణ రహదారులు, మురుగునీటి కాలువలు, పంటకాల్వలపూడికతీయడం, పండ్లతోటల పెంపకం, పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు షెడ్లు నిర్మాణం వంటి పనులను గ్రామ ప్రజలను ఆమోదం ద్వారా చేపట్టుటకు ప్రణాళికను రూపొందంచడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కింద నిధులు కేటాయిస్తుందని వాటితో నియోజకవర్గంలో ఎక్కువ పనులు పారదర్శకంగా చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. ఎటువంటి రాజకీయ వివక్షత లేకుండా అర్హులైన వారందరికి జాబ్ కార్డులు ఇచ్చి పనులు చూపాలని అధికారులకు ఆయన సూచించారు. నిధుల లేమి ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుమారు 2 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లను అభివృద్ధిచేయాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా రూ. 20 కోట్ల తో నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ప్రజల నుండి వారికున్న సమస్యలను రాష్ట్ర మంత్రి పార్ధసారధి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న విషయాలు మీకు తెలుసుకాబట్టి ఒకోక్కరు ఒకోక్క విషయాన్ని చెప్పడం ద్వారా గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేయాలని, స్కూలు ఏర్పాటు చేయాలని అంగన్ వాడీకి సొంత భవనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బర్మా ఫణిబాబు, సర్పంచ్ కూటం విజయరాజు, అరికోటి సంగీతరావు, మెరుగు శ్రీను, యంపిడివో విజయకుమార్, పాల్గొన్నారు.

# విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం కావాలి

## పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనకాపల్లి అనాధ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వాపరాలపై ఆరా తీశారు. భవిష్యత్తులో మరోమారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏజన్సీ స్కూళ్లతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్ చేస్తూ పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్సటర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిబిఎస్ఇ సిలబస్ అమలవుతున్న వెయ్యి పాఠశాలల్లో అసెస్ మెంట్ టెస్ట్ కొనసాగుతోందని, ఇందు కు సంబంధించిన ఫలితాలు వచ్చాక విధాన పరమైన నిర్ణయాలు తీసుకుందాం అని అన్నారు. సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని లోకేష్ అన్నారు. నవంబర్ లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేర్, స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించాలని, విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేం దుకు అవసరమైన స్పోర్ట్స్ కిట్స్ అందజేయాలన్నారు. పాఠశాల విద్య శాఖను పట్టిపీడిస్తున్న కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో ఆయాలు, వాచ్ మెన్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లెర్నింగ్స్ అవుట్ కమ్స్ పై సమీక్షిస్తూ విద్యా సామర్థ్యాల మెరుగుదలకు పకడ్బందీగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ పదోన్నతులు, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై సుదీర్ఘంగా చర్చించారు. సాధ్యమైనంత త్వరగా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది

## జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ



**మచిలీపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని దీనికి మూల కారణం కూటమి ప్రభుత్వమే అని జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు శనివారం పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం చేసి రామకృష్ణ ప్రసంగించారు.పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అన్న గాంధీజీ కలల సాకారం నేడు కూటమి ప్రభుత్వంలో నెరవేరబోతుందని ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,526 పంచాయతీ లన్నింటిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు .నాయకులు, అధికారులు, ప్రజలు మమేకమయ్యే వేదికలే ఈ గ్రామ సభలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందని, ప్రజలకు ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని బండి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెదయాదర సర్పంచ్ గల్లా తిమోతి, నెలకురు సర్పంచ్ బొమ్మసాని నరేష్, జనసేన పార్టీ మండల జిల్లా పట్టణ నాయకులు గడ్డంరాజు, జన్ను నాగరాజు,వాకాలరావు పినిశెట్టి వేణు వడ్డీ చిరంజీవి కొండా మేస్త్రి మోకా రవి, పామర్తి రాజేశ్, వీర మహిళలు హేమ శ్రీ, కుమారి, లక్ష్మణ, రమేష్ జనసేన పార్టీ డివిజన్ ఇన్చార్జులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీ వి సీ హాస్పిటల్ 6వ వార్షికోత్సవం



**పొన్నూరు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** వడ్లమూడి డీ వీ సీ వైద్యశాల 6 వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డియాక్ ఐసీయూ ను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకోసం దూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఎంతో కృషి చేశారన్నారు. తండ్రి ఆశయాలను ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ముందుకు తీసుకెళ్తున్నారనీ కొనియాడారు. డివిసి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయం .ఆరోగ్యశాఖను వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో అనారోగ్య శాఖగా మార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యప్రదేశ్ గా మారుస్తాం అని చెప్పారు. శిశు మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.అమరావతి హెల్త్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులు నిర్వహిస్తామన్నారు. పొన్నూరు నియోజవర్గ శాసనసభ్యులు సంఘం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆరేళ్ల ప్రయాణం ఎంతో సంతృప్తి కలిగించింది. కోవిడ్ సమయంలో కూడా వైద్యం అందించామన్న తృప్తి మిగిలింది.

తక్కువ వ్యయంతో అత్యున్నత వైద్యం అందించాలనేది మా లక్ష్యం అన్నారు. డివిసీ హాస్పిటల్ క్రిటికల్ కేర్ ద్వారా ఎందరో ప్రాణాలు కాపాడింది. సంగం డెయిరి మాకు ఆత్మ సంతృప్తినిచ్చిన సంస్థ – ఈ వ్యవస్థ బతికితేనే వేల కుటుంబాలు బాగుంటాయి అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దూళిపాళ్ళ జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ సి. హెచ్ శ్రీనివాస్, వివిధ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించటమే లక్ష్యం

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**నగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంలో ఎక్కడా రాజీలేదని, త్రాగునీటి సరఫరాపై సమగ్ర నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏయస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ హెడ్ వాటర్ వర్క్స్ ని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెడ్ వాటర్ వర్క్స్ కి ప్రకాశం బ్యారేజ్ నుండి ప్రతి రోజు ఎంత ముడి నీరు వస్తుంది, దాని ట్రీట్మెంట్, సరఫరా, క్లోరినేషన్, ఆలం మిక్సింగ్, నీటి శ్యాంపిల్స్ పరీక్షలు తదితర అంశాలు అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ నగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడంలో రాజీపడ కూడదన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ లో సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని, ముడినీటిని ట్రీట్మెంట్ చేసేప్పుడు ఆలం, క్లోరినేషన్ పక్కాగా నిర్దేశిత ప్రమాణంలో ఉండేలా చూడాలన్నారు. ల్యాబ్ లో ఎప్పటికప్పుడు శ్యాంపిల్స్ పరిశీలించాలని, శ్యాంపిల్స్ రిపోర్ట్ నిర్దేశిత రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.

అనంతరం బాలాజీ నగర్ లోని మొండి గేటు దగ్గర డ్రైన్ రైల్వే క్రాసింగ్ ని పరిశీలించి, మొండి గేటు దగ్గర రైల్వే ట్రాక్ కింద డ్రైన్ చాలా తక్కువ వెంట్ ఉండడంవలన డ్రైన్ దగ్గర మురుగు నీరు నిలిచి సమస్యగా ఉందన్నారు. రైల్వే శాఖతో సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఈఈ శ్రీనివాస్, డిఈఈ శ్రీధర్, ఏఈలు బాబర్, సునీల్ కుమార్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి దినపత్రికలో వచ్చిన అసత్య కథనాలకు బోసు బొమ్మ సెంటర్‌లో బహిరంగ చర్చకు చేరుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** అక్రమ మట్టి తోలకాలు అంటూసాక్షి దినపత్రికలో వచ్చిన అసత్య కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ఉదయం .10 గంటలకు తిరువూరు పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ లో సవాలు విసిరిన ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సాక్షి దినపత్రికలో ఒక వార్త వచ్చి ది ఎమ్మెల్యే సహకారంతో తెలుగుదేశం నాయకులు అక్రమంగా తిరువూరు పరిసర గ్రామాల్లో అక్రమంగా గ్రావెల్. మట్టి .ఇసుక తోలుతున్నారని ఆ తప్పుడు వార్తను సవాల్ చేస్తూ శనివారం ఉదయం తిరువూరు నడిబొడ్డున ఉన్న బోసుబొమ్మ సెంటర్ కు చేరుకొని బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాను వైసిపి అధికాం॰లో ఉన్న ఐదు సంవత్సరాలు గ్రావెల్ ఇసుక మట్టి తోలకాలు జరిపి ఎవరెవరు ఎన్ని కోట్లు సంపాదించారో ఎవరెవరు ఐదేళ్లలో ఏ స్థాయిలో ఆర్థికంగా వెళ్లారో ఇవన్నీ మాట్లాడుదాం. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ గ్రావెల్ ఇసుక మట్టి తవ్వారో ఎక్కడైతే మీరు గ్రావెల్ తోవ్వుతున్న ఫోటోలు తీశారో అక్కడకు వెళదామని సవాల్ విసిరాను ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో అనుమతులు లేకుండా భూ యజమానిని బెదిరించి ఎక్కడైతే గ్రావెల్ తొవ్వారో అక్కడ పెద్ద గొయ్యి ఏర్పడిందనిఆ ఫోటోలను ఇప్పుడు వేసి ఈ రెండు నెలల కాలంలో ఎమ్మెల్యే మద్దతుతో గ్రావెల్ తోవ్వుతున్నారని పాత ఫోటోలు వేసి కొత్త వార్తను సృష్టించారు. మీరు ఏ ఫోటోలు అయినా వెయ్యండి. ఏ వార్తలైనా రాయండి. నేను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉంటాను. ఈ రెండు నెలల్లో ఇసుక మట్టి అక్రమంగా తోలిన దాదాపు 40 ట్రాక్టర్ల వరకు ఈ నియోజకవర్గంలో పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. పట్టుబడిన ట్రాక్టర్లు ఎక్కువ సంఖ్యలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలవే ఎందుకంటే చాలామంది వ్యక్తిగత అవస రాలకు ఇళు కట్టుకునే ముందు పునాదు లకు అలాగే ఇసుక కావాలంటే సంబం ధిత అధికారులతో చెప్పి వాళ్లు ఇసుక తోలుకొనే అవకాశం కల్పించాము. ఎవరైతే ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి ఇసుక తోలారో వాళ్ల విషయంలో పోలీసులు చట్టబద్ధంగా చర్యలు తీసుకున్నారు. ఈరోజుకు కూడా వైసిపి పార్టీ వారందరికీ తెలుసు పోలీస్ స్టేషన్లో ఉన్న ట్రాక్టర్లన్నీ తెలుగుదేశం పార్టీ వారివే. గోపాలపురం గ్రామంలో నిన్ననే 7 ట్రాక్టర్లను సీజ్ చేయగా ఫైన్ కట్టి విడిపించుకున్నారు. సాక్షి పత్రికలోఈ రెండు నెలల్లో ఏదో నేరాలు–ఘోరాలు జరిగినట్లు తప్పుడు వార్తను రాశారు. ఏ వ్యాపారమైన సరే చట్టబద్ధంగా అనుమతులతో చేసే వ్యాపారానికి నా మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పట్టాభూమి కొనుగోలు చేసి అనుమతులతో గ్రావెల్ ను ఆయన సొంత వెంచర్లో తోలుకుంటుంటే రెండు టిప్పర్ల ఫోటోలు వేసి వందలాది టిప్పర్లు తిరుగుతున్నాయని తప్పుడు వార్తను రాశారు.

వందలాది టిప్పర్లు తిరిగితే ఆ ఫోటో లు వేయండి. లేదా వందలాది ట్రిప్పులు గ్రావెల్ తోలుతుంటే ఆ ఫోటోలు వేయండి. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పాత ఫోటోలను తీసిన ఫోటోలు వందల వేల ట్రిప్పుల గ్రావెల్ వల్ల ఏర్పడ్డ గోతులను ఇప్పుడుఆ ఫోటోలు వేసి ఇప్పుడు జరిగిందని అసత్య కథనాలు రాయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి దాతలు చొరవ చూపాలి

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



**ముండ్లమూరు /కొరిశపాడు ఆగస్టు 24(ఆంధ్రపత్రిక ):**గ్రామాల అభివృద్ధిలో దాతలు చొరవ చూపాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో శనివారం సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందన్నారు.వాటిని అమలు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్తులు ఐక్యంగా సహాయసహకారాలు అందించాలన్నారు. దాతల తోడ్పడుతో మౌలిక వసతులను సమకూర్చుకొని అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. మారెళ్ళ గ్రామ సమీపంలో ప్రముఖ సినీ నటులు కొల్లా అశోక్ కుమార్ సహకారంతో సోలార్ జనరేటర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టారన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమని అన్నారు. గ్రామాల్లో విద్యా, వైద్యం ,విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, మంచినీరు, నిర్మాణాల వంటివి కనీస మౌలిక సదుపాయా లను సమకూర్చుకునేందుకు స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలతో నిధు లు దుర్వినియోగం కాకుండా ప్రజాపాలన అందించేందుకు గ్రామ సభ లు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా దాతలు దాతృత్వం అభినంది యమన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, దర్శి నియోజవర్గ టిడిపి నాయకులు కడియాల లలిత సాగర్, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సాధారణంగా జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**అద్దంకి ఆగస్టు24( ఆంధ్రపత్రిక):** శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ అవిసెన జ్యోతి అధ్యక్షతన జరిగినది నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సమావేశం కావడంతో ఆయా శాఖ అధికారులందరూ హాజరై వారి శాఖల పురోగతిపై చర్చించారు పారిశుద్ధ్యం ఉద్యానవన వ్యవసాయం త్రాగునీటి పథకాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు వీటితోపాటు 17 అంశాలపై వివిధ శాఖల సమాచారంతో అధికారులు హాజరై సమీక్ష లు నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో దేవసేన కుమారి ఎంఈఓ సుధాకర్ ఏపీఓ గాయత్రి మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అంగన్ వాడి సూపర్వైజర్ ఇందిరా ఏపిఎం కోటేశ్వరరావు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గండ్రాయి మెయిన్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



**జగ్గయ్యపేట, ఆగస్టు24( ఆంధ్రపత్రిక):**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించటమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ ద్వాపరయుగంలో కృష్ణ భగవాన్ చేసిన పనులు ప్రస్తుత సమాజంలో ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో తెలియచేస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు వాటి విశిష్టతను గురించి వివరించటమైనది. చిన్నారులచే కృష్ణుడు ,రాధ ,వేషధారణ చేయించటమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, రమాదేవి,పద్మావాతమ్మ ముక్తేశ్వరావు గార్లు,ఆయా వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

# సి పి ఆర్ తో వ్యక్తిప్రాణాలు కాపాడిన ఫైర్ హెడ్ కానిస్టేబుల్ రంగారావు



**కలిదిండి, ఆగస్టు 24,(ఆంధ్రపత్రిక):** మానవత్వం పరిమళించిన వేళ తోటి వారు కష్టాలను చూసి మానవత్వం చాటుకోవటం మానవుడి బాధ్యత. ప్రస్తుతం సమాజంలో మనిషి తోటి వారి గురించి ఆలోచించే తీరిక లేక బిజీబిజీగా కాలం గడుపుతున్నారు. పట్టించుకోనే మనసులు అరుదు. కానీ రంగారావు ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్నాడు. ఆచేతన స్థితిలో పడిపోయిన వృద్ధుడుని సి ఐ ఎస్ ఎఫ్ ఐఫైర్ హెడ్ కానిస్టేబుల్ రంగారావు సి పి ఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. ఈ ఘటన ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం సాన రుద్రవరం ప్రాథమిక పాఠశాల సమీపంలో చోటు చేసుకున్నది. సాన రుద్రవరం గ్రామానికి చెందిన రంగారావు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఫైర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సెలవు పై గత ఆదివారం సానా రుద్రారం వచ్చాడు. ఆరోజు రంగారావు ఏదో పనిపై వెళుతూ ఉండగా అదే సమయంలో గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు(60) పచ్చగడ్డి మోపు ఎత్తుకొని వెళ్తున్న సమయంలో ఆ చేతన స్థితిలో పడి పోయాడు. సమీపంలో ఉన్న కొంతమంది ఫిట్స్ వచ్చి పడిపోయి ఉంటాడమానని అతని చేతిలో ఇనుముకు సంబంధించిన రెంచెను పెట్టారు. అదే సమయంలో ఫైర్ హెడ్ కానిస్టేబుల్ రంగారావు పడిపోయిన వృద్ధుని గమనించి ఆక్సిజన్ అందటం లేదని గ్రహించి వెంటనే తన శిక్షణలో ఇచ్చిన సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. అనంతరం 108 కు సమాచారం అందించాడు. 108 సిబ్బంది స్పందించి సకాలంలో ఘటన ప్రదేశానికి చేరుకున్నారు. 108ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈదా సుందర్ సింగ్, పైలెట్ నేతల శ్యామ్ కుమార్ ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి వైద్య పరీక్షలు సకాలంలో అందించి సమీపంలో ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో తరలించారు. సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఫైర్ కానిస్టేబుల్ ఎం రంగారావును, 108 సిబ్బందిని స్థానికులు,పలువురుఅభినందించారు, శుక్రవారం సాయంత్రం కలిదిండిలో జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో 108 సిబ్బందికి, ఫైర్ హెడ్ కానిస్టేబుల్ ఎం రంగారావుకు అభినందన సభ ఏర్పాటు చేసి ప్రశ్నాపత్రం, ఫీల్డ్ లు అందజేశారు. రంగారావు విధి నిర్వహణలో విశాఖపట్నంలో ఉండటంతో ఈ అభినందన సభకు హాజరు కాలేకపోయారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం రంగారావు ఫోన్లో సంప్రదించగా ఆ వ్యక్తికి ఆక్సిజన్ అందటం లేదని గ్రహించి వెంటనే సిపిఆర్ చేసినట్లు ఆయన తెలిపారు. సిపిఆర్ శిక్షణ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# మిగిలిన ఆహారాన్ని వృధా చేయకండి పేదవారికి పెట్టేందుకు ముందుకు రండి





**పెదకూరపాడు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా పేదలకు పెట్టేందుకు ముందుకు రండని అన్నదానం ఎంతో పుణ్యకార్యమని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన దొడ్డాల ప్రదీప్,దివ్యల వివాహాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన (రిసెప్షన్) విందులో 250 మందికి పైగా భోజనం మిగిలిపోవడంతో ప్రదీప్ తండ్రి దొడ్డాల లక్ష్మీనారాయణ జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావుకు తెలిపారు. జన చైతన్య సమితి బృందం వాహనంలో ఆభోజనాన్ని తీసుకువెళ్లి పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలోని బుడిగజంగాల కాలనీలోని నిరుపేదలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ఏదైనా ఫంక్షన్లలో భోజనం మిగిలిన వృధా చేయకుండా 8886777767,9885557987 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇస్తే పేదలకు ఆభోజనాలు పెట్టి వృధా కాకుండా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమములో జన చైతన్య సమితి ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్, షేక్ లియాఖత్ ఆలీ, దార బాలకృష్ణ,మహంకాళి, దాసరి విజయ్ బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు వస్తారు జాగ్రత్త: ఎస్సై సూర్య శ్రీనివాస్



**జగ్గయ్యపేట, ఆగస్టు24( ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో దొంగతనాలు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్ కోరారు. పోలీస్ స్టేషన్ పరిధి లోని గ్రామాల్లో జరుగు దొంగతనాలు జరుగుతున్నాయని. కావున మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ మైకు ఏర్పాటు చేసి గ్రామాల్లో టామ్ టామ్ వేపించడం అలాగే కరపత్రాలు ఆటోకి మరియు గోడలకు అంటించడం జరిగింది. అనుమానమైన వ్యక్తులు కనిపించిన ఎడల పోలీస్ వారికి తెలియజేయాలని. ఊరు విడిచి బయటికి వెళ్లాలి అనుకున్న వారు తమ ఇళ్లలోని విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని. అదేవిధంగా చుట్టుప్రక్కల వారికి సమాచారం ఇచ్చి వెళ్ళవలసిందిగా కోరారు.

# కిడ్నీ బాధితుల గోడు.. ప్రభుత్వానికి పట్టదా..



**ఎ. కొండూరు ,ఆగస్టు 24 (ఆంధ్ర పత్రిక):** ఎన్టీఆర్ జిల్లా ఎ. కొండూరు మండలం మరో ఉద్దానంగా మారకముందే తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం. కొండూరు మండల పార్టీ కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెక్కాడితే కానీ డొక్కాడని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు ఫ్లోరైడ్ సిలికాన్ ఖనిజ లవణాలతో కలుషితమైన నీరు త్రాగి కిడ్నీ వ్యాధి బారిన పడి ఇప్పటికే మండలంలో 300కు పైగా. కిడ్నీ మరణాలు సంభవించాయని శనివారం డేవిడ్ ఆవేదన తెలిపారు ఈనెల 27 28 29 తేదీలలో ( మంగళ.బుధ. గురువారం)తిరువూరు నియోజకవర్గానికి శుద్ధి చేసిన కృష్ణాజలాలు పైప్ లైన్ ద్వారా అందించాలని డిమాండ్ చేస్తూ ఎ. కొండూరు డయాలసిస్.సెంటర్ నుండి విజయవాడ కలెక్టరేట్ కార్యాలయం వరకు సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుందని డేవిడ్ తెలిపారు ఈ పాదయాత్ర జయప్రదం చేయాలనికోరుతూ ఎ. కొండూరు మండలంలో కిడ్నీ బాధిత.ప్రాంతాలతో పాటు వ్యాధి సోకినఅన్ని గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం చేయుటకు సిపిఐ నాయకులతో కలిసి ప్రచార రథాన్ని ప్రారంభించారు.

కిడ్నీ వ్యాధి బారిన పడిన ప్రతి రోగికి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించాలని. బాధితులకు అంగన్వాడి సెంటర్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని చనిపోయిన కిడ్నీలోకి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్.గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగు ప్రజాఆరోగ్య పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు ఏ ఐ వై ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు. ముచ్చింతల వెంకటేశ్వరరావు. మేకల మోషే. ఎం.శ్రీను.ఎం.మహేష్ పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా చైర్ పర్సన్‌ని కలిసిన,కమిషనర్



**పెదన,ఆగస్టు 24 (ఆంధ్ర పత్రిక):** పెడన పురపాలక సంఘం నందు నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్, ఎం గోపాల్ రావు పెడన పురపాలక సంఘ చైర్ పర్సన్ కటకం నాగకు మారి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇవ్వడం జరిగింది.

# ఆడుదాం ఆంధ్రా అంటూ వందకోట్లు అడ్డంగా మేసేశారు

## చిలకలూరిపేటలో క్యారమ్స్ టోర్నమెంట్ ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు





**చిలకలూరిపేట, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** అయిదేళ్ల వైకాపా పాలనలో క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యం దక్కిందో చెప్పడానికి ఆడుదాం ఆంధ్రా అక్రమాలు ఒక్కటి చాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు హడావుడిగా రూ. 150కోట్లతో నిర్వహించిన పోటీల్లో రూ. 100 కొట్టేశారంటే వాళ్ల నిజరూపాలేంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇక మొత్తం అయిదేళ్ల అక్రమాల లెక్క తీస్తే ఏ స్థాయిలో ఉంటుందో కూడా ఊహించలేమని ఎద్దే వా చేశారు ప్రత్తిపాటి. శనివారం చిలకలూరిపేట సీఆర్ క్లబ్ లో శ్రీ గిరిరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ఆంధ్ర స్టేట్ సెకండ్ ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నమెంట్ ను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. క్యారమ్స్ పట్ల ఆసక్తి కలిగిన వారంతా ఈ టోర్నమెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడా రంగంలోని అవకాశాలను ఔత్సాహిక క్రీడాకారులు అందిపుచ్చుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి క్రీడరంగం, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా బ్రాండ్ ఏపీకి మంచి ప్రచారం తీసుకుని రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనగా చెప్పారు. అయిదేళ్ల వైకాపా పాలనలో దీనికి పూర్తి విరుద్ధమైన రీతిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వేధించి, అవమానించి ఆటల నుంచి తప్పుకునేలా, పక్క రాష్ట్రాలకు తరలిపోయేలా చేశారనని ఆవేదన వ్యక్తం చేశారు.

జట్లలో స్థానాలు, స్పోర్ట్స్ సర్టిఫికేట్లు, స్పోర్ట్స్ కోటాలో అవకాశాలను కూడా అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు ఆటలకు తిరిగి ప్రాధాన్యంతో పాటు జరిగిన అక్రమాలపై నిగ్గుతేల్చే పనిలోనే తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, ఏ ఎస్ సి ఏ కమిటీ సభ్యులు, క్రీడాకారుని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి

**- లావు శ్రీకృష్ణదేవరాయలు**




**గుంటూరు , ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించగలిగితే తద్వారా గ్రామీణ ఆరోగ్య ప్రమాణాలు మెరుగవుతాయని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఈనెల 24వ తేదీ శనివారం గుంటూరులోని ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మానవత మరియు కొరిటాల ఇందిర శేషగిరిరావు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి ప్రసంగించారు. ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని శాఖలు ఈ కృషిని కొనసాగించాలన్నారు. గుంటూరు నగరంలో గల కొరిటెపాడు నందు ప్రజా ప్రయోజనర్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గాను నిర్వాహకులను భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ అభినందించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సేవా రంగాలలో ఉండాల్సిన విద్య, వైద్యం కార్పొరేటీకరకు ను గురి అవ్వడం వలన పేదలు అప్పుల పాలవుతున్నారని, ఈ పరిస్థితులలో వైద్య శిబిరాల నిర్వహణతో ఊరట కలిగించవచ్చున్నారు. బ్యాంకు మేనేజర్ కోటా బుల్లి కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీ రేట్లతో విద్యా రుణాలు అందిస్తూ పేద ప్రజలకు తోడ్పడుతుందన్నారు. వైద్య శిబిరానికి డా!! పాటి బండ్ల శివాజీ, డా!! పి. ప్రసన్నకుమార్, డా!! యన్. వి. పద్మజ మరియు శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది హాజరై 150 మంది రోగులకు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొరిటాల శేషగిరిరావు, ఇందిర, మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి కె. సతీష్, టి. ధనంజయ రెడ్డి, బ్యాంక్ కమిటీ మెంబర్స్ కోట మాల్యాద్రి, ఎస్. లక్ష్మీ సుజాత, కె. రమణ బాబు, యన్ .సాంబశివరావు, వి. సుబ్రహ్మణ్యం, గురవా రెడ్డి, లక్ష్మీ సామ్రాజ్యం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు మరింత విస్తృతం చేయాలి

## రోటరీ క్లబ్ సభ్యుల్ని పెంపొందించాలి: రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం వెంకటేశ్వర రావు






**మచిలీపట్నం,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** రోటరీ సేవల్ని మరింత విస్తృత పరచాలని, రోటరీ క్లబ్ ద్వారా సభ్యుల్ని మరింతగా పెంపొందించుకోవడం వల్ల , రోటరీ క్లబ్ మరింతగా బలప డుతుందని తద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం సేవల్ని విస్తృత పరుచుకోవాలన్నదే రోటరీ క్లబ్ ఆశయమని, ఏకైక లక్ష్యమని డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకటేశ్వరరావు అన్నారు. ^నివారం స్థానిక రైతు బజార్ వద్ద గల రోటరీ క్లబ్ కార్యాల యంలో 2024 -25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ జిల్లా గవర్నర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇప్పటికే రోటరీ క్లబ్ ద్వారా సేవల్ని అందించడం జరుగుతోందని వాటిని మరింత విస్తృతం చేయాలని సభ్యులకు సూచించారు. నూతన సభ్యులను నియమించుకోవాలని తద్వారా రోటరీ సేవల్ని మరింత విస్తృత పరచాలని తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులను పెంపొందించుకోవడం ద్వారా రోటరీ సేవలు మరింతగా బలపడ తాయన్నారు. గత సంవత్సరం రోటరీ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు చేయూతనందించడం, వారిని చదివించడం, కొంతమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం, వారికి లాపాటప్ లు ఉచితంగా అందించడం, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృతపరిచి పేద ప్రజలకు అండదండలను అందించాలన్నారు. వారి సంక్షేమం భద్రత, లక్ష్యంగా రోటరీ క్లబ్ చిత్తశుద్ధితో సేవలు అందిస్తుందన్నారు. అలాగే పల్స్ పోలియో కార్యక్రమాల్లో కూడా విస్తృతంగా రోటరీ సేవలు అందిస్తుందన్నారు. పేదలకు,అన్నార్తులకు, సేవ చేయాలని లక్ష్యంతో రోటరీ క్లబ్ ముందడుగులు వేస్తోందని అన్నారు. రోటరీ క్లబ్ లో సభ్యుడుగా చేరడం వల్ల ప్రత్యేక గుర్తింపు వస్తుందని సభ్యత్వ నమోదు కార్యక్రమాలు విస్తృతపరచాలని, తద్వారా సేవా కార్యక్రమాల్లో మరింతగా రాణించాలని రోటరీ క్లబ్ కోరుకుంటుందని తెలిపారు. మచిలీపట్నం రోటరీ క్లబ్ 2024 -25 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా ఎల్. మోజెస్, అనుపమ ముఖర్జీ లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు సభ్యులకు ఆవిష్కరించిన పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఏ జ్యోతి, రోటరీ క్లబ్ సభ్యులు ప్రముఖ న్యాయవాది అజ్మతున్నీసా, చిత్త జల్లు సాయి ప్రసాద్, 45వ డివిజన్ టిడిపి ఇంచార్జ్, ప్రచార కార్యదర్శి పి.వి.ఫణి కుమార్, ఏ సతీష్ బాబు,సంజయ్,రఘు, లోకేష్,నవీన్, ప్రదీప్ వాసు, తదితరుల రొటీరియన్ లతో పాటు, చల్లపల్లి నుండి విచ్చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన చైర్మన్ శ్రీమతి గూట్ల మణిను సత్కరించిన టిడిపి నాయకులు జక్కుల విజయ్



**కైకలూరు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని రామవరం ప్రాధమికొన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, చైర్మన్ శ్రీమతి గూట్ల మణి ను ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్, రాజారావు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం 100మంది విద్యార్థులు కలిగిన మా పాఠశాలలో నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వేరే స్కూళ్ళకు బదిలీ చేస్తున్నారని, బదిలీ ఆపడానికి మా వంతు కృషి మేము చేస్తున్నామని దానికి మీ వంతు సహకారం అందించాలని కోరారు. జక్కుల విజయ్ మాట్లాడుతూ ఈ విషయం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి డీఈఓ వారి ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కరరావు, ఉపాధ్యాయిని- ఉపాధ్యాయులు జి కిరణ్ కుమార్, ప్రసన్న కుమార్, సుభాకరరావు, కరీమున్నీసా, ధనలక్ష్మీ, రాధా, కమిటీ సభ్యులు జి ప్రశాంతి, జి జ్యోత్స్న, బి మారెమ్మ పాల్గొన్నారు.

# బల్లికురవ మండలంలో వివాహానికి హాజరైన హనివి రెడ్డి



**బల్లికురవ ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** వల్లాపల్లి గ్రామానందు మంచాల వారి వివాహానికి హాజరై నూతన వధూవరులు వెంకట నరేంద్ర రెడ్డి (వెడ్స్) స్వాతిలను ఆశీర్వదించిన పానీ హనీమీ రెడ్డి. వివాహ అనంతరం పార్టీ కార్యక్రమంలో కార్యకర్తలతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి త్వరలో గ్రామాల్లో తాను పర్యటిస్తానన్నారు. ఎవరు కూడా అధైర్య పడొద్దని .తాను అండగా ఉంటానని తెలిపారు .

ఈ కార్యక్రమంలో చీరాల నియో జకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కర్ణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. వీరి వెంట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ నాయకులు స్థానికులు ఉన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్



**పెదకూరపాడు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలంలోని పొడపాడు గ్రామానికి చెందిన వేనుగంటి వెంకటరత్నం మనవరాలి వివాహ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన వధువును ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ వారి వెంట అతిమళ్ళ రమేష్ భాష్యం ఆంజనేయులు గల్లా బాబురావు అజ్మల్ల మల్లాట్ రఫీ షేక్ మస్తాన్ వలి కాసరవాద హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి భాష్యం లావణ్య



**పెదకూరపాడు ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు మండలం బుచ్చిపాలెం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరుచూరి నాని శనివారం పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి లావణ్య చేతుల మీదగా పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు అర్తిమల్ల మల్ల రమేష్, గల్లా బాబురావు, వీర సింహం, శివ నాగరాజు, నాదెండ్ల కల్పన, ముంతాజ్, అజిముల్లా, నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బంటుమిల్లి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ వేడుక ల్లో భాగంగా ఎల్ కె జి నుండి రెండవ తరగతి వరకు గల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృ ష్ణుడు గోపికల వేషధారణలో అందరినీ అలరించారు. మూడవ తరగతి వి ద్యార్థులు ఉట్టికొ ట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టాలని ప్రయత్ని ంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం కె.శ్రీనివాసరావు, మాట్లాడుతూ విద్యార్థులకు చదు వుతోపాటు మన పండుగలు సంస్కృతి సాంప్ర దాయాలు తెలియ జేయాలనే ఉద్దేశంతో ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి కె.శ్రీనివాసరావు, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పి వెంకటలక్ష్మి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొన్నూరు అర్బన్ సీఐగా రవి కిరణ్



**పొన్నూరు,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** పొన్నూరు అర్బన్ సీఐ గా కే. రవి కిరణ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఇప్పటి వరకు గుంటూరు రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పొన్నూరు పోలీస్ స్టేషన్ కు వచ్చారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న భాస్కర్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రవి కిరణ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు.పట్టణంలో ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ చేసి సమస్యలు రాకుండా చూస్తానని అన్నారు.

# సంతమాగులూరులో రోడ్డు ప్రమాదం



**సంతమాగులూరు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** సంతమాగులూరు గ్రామం లో నయారా పెట్రోల్ బంకు సమీపంలో శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి కారు ట్రావెల్ వ్యాను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా దెబ్బతినగా, రెండు కార్లలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలతో బయట పడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలకు దాతల సహకారం

# తోడైతే ఎంతో అభివృద్ధి

### గొట్టిపాడు రక్షణ కాలనీలో నూతన బస్ షెల్టర్ ప్రారంభించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆ కృషి దాతల సహకారం కూడా తోడయితే అద్భుతాలు చేయవచ్చన్నారు. ఊరి నుంచి ఎదిగిరిన శ్రీమంతులు, స్థితిమంతులు, ప్రవాసాంధ్రులు ఆ దిశగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు రక్షణ కాలనీలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్ ను శనివారం ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. పాస్టర్ కృపా లావణ్య సౌజన్యంతో బస్ షెల్టర్ ను నిర్మించారు. అనంతరం మాట్లాడిన ఆయన ప్రతిఊరిలో కలిగివారు కాస్తంత ఇలా ఆలోచిస్తే పల్లెలు కొత్తరూపు సంతరించుకోవడానికి ఎంతోకాలం పట్టదన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జన్మభూమి-2లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని కూడా ప్రముఖంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించారన్నారు. తమవారి జ్ఞాపకాలను గ్రామాల అభివృద్ధి చిహ్నాల్లో చూసుకునే అరుదైన, అద్భుతమైన అవకాశాన్ని ఆర్థికంగా ఉన్నతవర్గాల వారు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కోనో కార్పస్ వృక్షాలను రక్షించండి

## హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం



**గుంటూరు , ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ లో విధ్వంసానికి గురి అవుతున్న కోనో కార్పస్ మొక్కలను రక్షించాలని నరికివేతను ఆపాలని కోరుతూ జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పూర్వ బొటని ప్రొఫెసర్ కె. బయ్యపు రెడ్డి,యోగివేమన విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సలర్ ,యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గౌరవ ప్రొఫెసర్ పర్యావరణ వేత్త ఎ. రామచంద్రా రెడ్డి లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ పిల్ ను స్వీకరించి 137-2024 నెంబర్ ను కేటాయి ంచడమైనది. జాతీయస్థాయి శాస్త్రవేత్తలతో, నిపుణులతో కమిటీ వేసి అధ్యయన నివేదికలను తెప్పించు కునే వరకు కోనో కార్పస్ చెట్లను నరకటంపై స్టే విధించాలని కోరారు. అశాస్త్రీయంగా అభూత కల్పనలతో విష ప్రచారం చేస్తూ బహుళ ప్రయోజనాలు గల కోనో కార్పస్ చెట్లను తొలగించిన వారిని గుర్తించి, వాల్టా చట్టం ప్రకారం నష్టపరిహారం వసూలు చేయాలని ప్రత్యామ్నాయంగా మొక్కలను నాటించే విధంగా ఆదేశించాలని కోరారు. దాదాపు 40 దేశాలలో కోనో కార్పస్ వృక్షాలు కొనసాగుతున్నాయని ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే దాదాపు 40 లక్షల కోనో కార్పస్ మొక్కలు పెరిగి పెద్దవై పచ్చదనాన్ని అందిస్తున్నాయని తెలిపారు. అన్ని నేలల్లో ఈ మొక్క బ్రతుకుతుందని, వేగంగా పెరుగు తుందని, ధ్వని కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని నివారిస్తుందని ఇలాంటి బహుళ ప్రయోజనాలను అందిస్తున్న వృక్షాలను ధ్వంసం చేయుట దుర్మార్గం అని అఫీడవిట్ లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కోనో కార్పస్ చెట్ల నరికి వేతపై స్టే విధించాలని కోరారు. ప్రజాప్రయోజన వ్యాజ్యంలో నోటీసులను చీఫ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యావరణ, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీశాఖ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కాకినాడ మరియు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్లకు పంపడం జరిగిందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.

# అంబరాన్ని అంటిన శ్రీనివాస్ చౌదరి జన్మదిన వేడుకలు

## జన్మదిన వేడుకలకు తరలివచ్చిన అభిమానులు, నాయకులు

## నానికు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు




**కలిదిండి, ఆగస్టు 24( ఆంధ్రపత్రిక):** ఎవరికైనా ఏ ఆపద వచ్చిన... ఇబ్బంది వచ్చిన నేనున్నానంటూ... భరోసా నిస్తూ అండగా నిలుస్తూ, ప్రజల అబిమానాలు సంపాదించుకున్న నాయకుడు కలిదిండి మండల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య శుక్రవారం సాయంత్రం అటహాసంగా జరిగాయి. అభిమానులు, నాయకులు, స్నేహితులు నానికి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాని చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కేక్ ముక్కలను అభిమానులకు పంచి పెట్టారు. ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలు వురు నాయకులు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో వల్లభనేని శ్రీనివాస చౌదరి జన్మదిన వేడుకలు ఎంతమంది అభిమానుల మధ్య జరగటం చాలా సంతోషం కారంగా ఉందన్నారు. ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలిగినానిదగ్గరికి వెళ్ళితే నేనున్నానంటూ అండగా నిలుస్తాడని అన్నారు. నియోజక వర్గంలో నాని మంచి పేరు సంపాదించుకోవడం వలనే జన్మదిన వేడుకలకు అభిమానులు తరలివ చ్చారన్నారు. పార్టీ కోసం నిరంతరం పాటుపడుతూ మంచి వ్యక్తి అని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వల్లభనేని శ్రీనివాస్ చౌదరి మాట్లా డుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు.ముందుగా వెంటాపురం నుంచి అభిమానులు ర్యాలీ మధ్య పడమటిపాలెం ఆయిల్ బంకు వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ పోకల జోగిరాజు, పార్టీ నాయకులు నరసింహారావు, త్రినాధ్ రాజు, నంబూరి నాగబాబు, సుబ్బరాజు, పేటేటి సత్యనారాయణ, ముద్దం భోగేశ్వరరావు, నున్న రమాదేవి, కొల్లి బాబి,వరప్రసాద్, అభిమానులు, ఎన్డీఏపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో అందుబాటులోకి వచ్చిన సిటీ స్కాన్

## సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్



**గుంటూరు, ఆగస్టు 24( ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ఆసుపత్రి లో మరమ్మతులకు గురైన సిటి స్కాన్ పరికరాన్ని అందుబాటులో తీసుకుని వచ్చిన కేంద్ర రాష్ట్ర మంత్రులు శాసన సభ్యులకు వైద్య శాఖ ఉన్నతాధికారులకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి అత్యవసర చికిత్స విభాగం వద్ద సిటీ స్కాన్ మిషన్ పని తీరును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సిటీ స్కాన్ మిషన్ 2014 లో ప్రారంభించారని గుర్తు చేశారు. గత మూడేళ్ళ నుంచి సిటీ స్కాం మిషన్ మరమ్మతులకు నోచుకుంది. ఈ మిషన్ ను అందుబాటులోకి తెచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేశామని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం మరమ్మతులకు గురైన సిటీ స్కాన్ మిషన్ పై దృష్టి పెట్టి వెంటనే మరమ్మతులకు నోచుకునే విధంగా కృషి చేశారని ఆయన అన్నారు.

ముఖ్యంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్, గల్లా మాధవి ఎంతో కృషి చేసారని ఆయన చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏం టి కృష్ణ బాబు, డి ఏం ఈ డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి లు నిరంతరం పర్యవేక్షణ చేసి పేద రోగులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని అయన తెలిపారు. ఈ మిషన్ కోసం దాదాపు 42 లక్షల ను ఖర్చు పెట్టారని ఆయన చెప్పారు. ఈ మిషన్ 24 గంటల వ్యవధి లో దాదాపు 75 కేసులు పరీక్షలు చేశామని అందులో ఏం.ఎల్.ఎల్.సి కేసులు, సాధారణ కేసులులకు సంబంధించి పరీక్షలు నిర్వహించినట్లు అయన తెలిపారు.

# డ్రాప్ ఔట్స్ తగ్గించడానికి ఓపెన్ స్కూల్‌లో చేర్పించాలి



బాపట్ల,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): డ్రాప్ అవుట్స్ ను నివారించడానికి విద్యార్థులను ఓపెన్ స్కూల్ సొసైటీ లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని కలెక్టర్ చెప్పా రు. పొదుపు మహిళలు లేదా అంగన్వాడి కార్యకర్తలు ఇంటర్మీడి యట్ విద్యార్హత పొందేలా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. జిల్లాలో 33 కేంద్రాలు ఉండగా ఒక్కొక్క కేంద్రంలో పదో తరగతికి 30 సీట్లు ఉన్నాయి అని చెప్పారు. అలాగే ఇంటర్మీడియట్ కు 40 వరకు సీట్లు ఉన్నాయని వివరించారు.

ఓపెన్ స్కూల్ లో చేరడానికి ప్రవేశాల గడువు ఈనెల 28 వ తేదీతో ముగుస్తుందన్నారు. ఆలస్య రుసుము చెల్లించి ప్రవేశాలు పొందటానికి సెప్టెంబర్ 4వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. 15 సంవత్సరాలు నిండిన వారంతా ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రంలో చేరడానికి అర్హులేనన్నారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులు 32 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 33 మంది చేరినట్లు తెలిపారు. ఈ సంఖ్య నూరు శాతానికి చేరుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. తాగునీటి చెరువులన్నీ పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి విడుదలైన నీటితో పూర్తిగా నింపాలని జిల్లా కలెక్టర్ వెంకట్ మురళి ఆదేశించారు. జల వనరులు, మురుగునీటి కాలవల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో నీటి కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణ డెల్టా నుంచి నీటి విడుదలపై ఆరా తీశారు. 800 క్యూసెక్కులకు తగ్గకుండా నీరు విడుదల చేయాలన్నారు. 20 రోజుల్లో భవనాసి చెరువుని నీటితో నింపాలన్నారు. భవనాసి చెరువు పరిధిలోని భూమలన్నీ ఆక్రమణలకు గురికావడంపై ఆరా తీశారు. ఆక్రమణల తొలగింపుపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ ఉమామహేశ్వరరావు, ఈఇ లు, డి ఇ లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవానీగ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహనా శిబిరం



విజయవాడ పశ్చిమ, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): వంట గ్యాస్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని శ్రీ భవానీ గ్యాస్ కంపెనీకి చెందిన వంట గ్యాస్ సేఫ్టీ నిపుణులు లక్ష్మణ్ చెప్పారు. శనివారం విద్యాధరపురంలోని శ్రీ భవానీ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ వినియోగదారులకు విద్యాధరపురం చెరువు సెంటర్ వద్ద వంట గ్యాస్ వినియోగంపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వంట గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వంట గ్యాస్ లీక్ అయిన వాసన వచ్చినట్లయితే వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని, మండే వస్తువులను ఆర్పివేయాలని తెలిపారు. గ్యాస్‌వాసన గదిలో వ్యాప్తి చెందినట్లయితే ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించకూడదని చెప్పారు. అలాగే గ్యాస్ రెగ్యులేటర్ ఆపేసి మూసివేసిన కిటికీలను, తలుపులను బార్ల తెరవాలని తెలియజేశారు. గ్యాస్ లీకేజీ కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1906 ను సంప్రదించాలని తెలిపారు.

గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ డెలివరీ కోసం ఇంటికి వచ్చినప్పుడు స్టవ్, సిలిండర్ లని సేఫ్టీ చెక్ చేయించుకోవాలని, ఇది ఉచితంగా చేస్తారని చెప్పారు. అలాగే బిల్ కు ఓటిపి కూడా చెప్పాలని వినియోగదారులను కోరారు. వంట గ్యాస్ వినియోగంలో లేనప్పుడు రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని, వంట చేస్తున్నప్పుడు మంటను నివారించే దుస్తులని ధరించాలని సూచించారు. స్టవ్ వెలుగుతున్నప్పుడు ఓ కంట గమనిస్తూ ఉండాలని, ఒకవేళ వండుతున్న పదార్థాలు పొంగిపోయి మంట ఆరిపోతే గ్యాస్ లీక్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. భద్రత గురించి ఎల్లప్పుడూ ఐఎస్ఐ గుర్తుగల సురక్ష రబ్బరు ట్యూబ్‌నే వాడాలని సూచించారు. ఈ సేఫ్టీ క్లినిక్ లో పెద్ద సంఖ్యలో వంట గ్యాస్ వినియోగదారులు, శ్రీ భవాని గ్యాస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## దావోజీపాలెంలో ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన కాగిత కృష్ణ ప్రసాద్



పెడన,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): దివంగత కొమ్మా స్వాములు ధనలక్ష్మి ల స్మారకార్థం పెడన మండలం దావోజి పాలెం గ్రామంలో శనివారంఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయ వంతం అయింది. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం స్వాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆయన మాట్లా డుతూ తన తండ్రి మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట రావు చిన్ననాటి స్నేహితుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభి ంచడం సంతోష దాయకమన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ నందిగామ గ్రామ సర్పంచ్ బొడ్డు చిన్నబాబు ఉప సర్పం చ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు అధికార టిడిపి నాయకులు పామ ర్తి వెంకటేశ్వరరావు అనగాని అంకాలరావు యరగాని నాగరాజు యరగాని వీర రాఘవులు నక్షత్ర దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ కొమ్మా బ్రహ్మ రావు డాక్టర్ కొమ్మ బాల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.

## ప్రజ్ఞ విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



గుంటూరు,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యా సంస్థలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. చిన్నారులు రాధా కృష్ణులు, గోపికల సినీ నృత్య గీతాలకుఅనుగుణంగావేషధారణలతో ఆడి పాడారు. తల్లిదండ్రులు తమ బిడ్డలలో కృష్ణ పరమాత్మ ని లీలా విలాసాలను దర్శించి పరవసులయ్యారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ కార్యదర్శి మరియు కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ దేశంలోని ప్రధాన మతాల గొప్పదనాన్ని తెలియజేసే పండుగల పరమార్థాన్ని తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ యూత్ లీడర్ ట్రైనర్ వరాహ కృష్ణదాస్, పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులకు నేతాజీ హైస్కూల్ ఆర్థిక సహాయం



విజయవాడ పశ్చిమ, ఆగస్టు24 (ఆంధ్రపత్రిక): ఇటీవల కేరళ వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక భవానిపురంలోని నేతాజీ హై స్కూల్ విద్యార్థులు, మేనేజ్మెంట్ కలిపి తమ వంతు సహాయంగా 85 వేల500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు హైస్కూల్ ప్రిన్సిపాల్ కె. అరుణ కుమారి చెప్పారు. శనివారం ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ సహాయాన్ని కేరళ ప్రభుత్వ రిలీఫ్ ఫండ్ కి పంపించడం జరిగిందన్నారు. కేరళ వరదల్లో చిక్కుకొని వందలాదిమంది మృతి చెందడం,వేలాదిమంది నిరాశ్రయులు కావడం ప్రజల హృదయాలను దారుణంగా కలిసి వేసిందని చెప్పారు. కేరళ వరదల విషయాన్ని తమ హై స్కూల్ విద్యార్థులకు తెలియజేసిన వెంటనే వారు స్వచ్ఛందంగా స్పందించి విరాళాలను సేకరించడం అభినందనీయమని అన్నారు. కాగా కేరళ వరద బాధితులకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు నేతాజీ హైస్కూల్ విద్యార్థులను, యాజమాన్యాన్ని ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పాఠశాల చైర్మన్ కె.తిరుపతిరెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో నేతాజీ హైస్కూల్ డైరక్టర్స్ కె.రాజేష్, కె.దినేష్ ,శిరీష ,లావణ్య, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జైన్ హైస్కూల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



గుంటూరు,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): జైన్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు శనివారం ఉదయం జైన్ హైస్కూల్లో విద్యార్థులు కృష్ణుడి వేషధా రణలో అలరించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వ హించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథినాడు శ్రీ కృష్ణాష్ట మి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకుంటారనీ చెప్పారు. వేణు మాధవుడు లోకానికి గురువు అని గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపాడు అన్నారు గోప పాలకుడిగా సోదరునిగా అసుర సంహారిగా ధర్మరక్షకుడిగా ఎన్నో పాత్రను పోషించాడని అన్నారు.

హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరనీ తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకా రునిగా ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటారన్నారు అందుకే కృష్ణుని జన్మదినం అంటే, మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటారనీ డాక్టర్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా తమ హైస్కూల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని ఆయన చెప్పారు.

## అధికార దాహంతో కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తుంది




గుంటూరు,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాటా ్లడుతూ జమ్ము కాశ్మీర్ లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ తో పొత్తు పెట్టుకుంది. అధికారం కోసమే మతతత్వ పార్టీతో పొత్తు కుదుర్చుకుంది. 370 ఆర్టికల్ తిరిగి తీసుకొస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ అంటుంది అన్నారు దేశ సమగ్రతకు భంగం కల్గించేలా కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుంది. తీవ్రవాదులకు మద్దతిచ్చే పార్టీలతో కాంగ్రెస్ ఎన్నికల పొత్తు పెట్టుకుంది. రాహుల్ గాంధీ పొత్తుపై సమాధానం చెప్పాలి అని పదే పదే దేశ ఐక్యతను, భద్రతను పణంగా పెట్టి అధికార దాహం తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో అబ్దుల్లా కుటుంబానికి చెందిన 'నేషనల్ కాన్ఫరెన్స్'తో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టింది అన్నారు.

## జీవి కుటుంబం సేవకు అంకితం..

### ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవాలి: శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ



వినుకొండ,ఆగస్టు24 (ఆంధ్రపత్రిక):మా కుటుంబం ప్రజా సేవకు అంకితమని, శివశక్తి ఫౌండే షన్ ద్వారా మా పిల్లల తరం కూడా ప్రజ లకు సేవలు అందిస్తారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోను గుంట్ల లీలావతి తెలిపారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్ లో శనివారం శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సహకారంతో శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు, మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా లీలావతి పాల్గొని కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా 20 ఏళ్లుగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, 40 వేలకు పైగా కంటి శుక్ల ఆపరేషన్ చేయించి వృద్ధులకు కంటి చూపు నివ్వటం జరిగిందన్నారు. అవ్వ తాతలకు కంటి ఆపరేషన్ చేయించి కంటి చూపు ని ప్రసాదించే మహాభాగ్యాన్ని దేవుడు మాకు ప్రసాదించటం మా భాగ్యమన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవనందించడం గొప్ప వరంగా భావిస్తున్నాని అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా లక్షలాది మంది ప్రజలకు కళ్ళజోళ్ళు అందించడం జరిగిందన్నారు. నేడు 900 మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న అవతాతలకు కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శంకర కంటి నేత్రాలయం వైద్యులు డాక్టర్ రుతుజ, డాక్టర్ దీక్ష గుప్తా, డాక్టర్ బిపిన్ రాహుల్, డాక్టర్ రితిక, సిబ్బంది,, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీవీ రమణ రావు, టిడిపి నాయకులు పటాన్ ఆయుబ్ ఖాన్, పి సురేష్ బాబు సౌదాగర్ జానీ భాష, పువ్వాడ కృష్ణ, గంధం సుబ్బారావు, సాహేబా ,ఇంకా శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




గుంటూరు,ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక): వివా ది స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు చేసిన సందడితో వివా ప్రాంగణం శ్రీకృష్ణ జన్మాష్టమి శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాధవుని విగ్రహానికి చిన్నారులచే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు జయదేవుని అష్టపదులు, కృష్ణ సంకీర్తనలతో విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు అలరించాయి. కృష్ణుడు జీవితంలో తన కష్టాలను అధిగమించి పరిపూర్ణ ఆనందాన్ని లోకానికి ఎలా అందించాడో చిన్నారులకు స్ఫూర్తిని నింపుతూ ప్రదర్శించిన " తెలివైన జాలరి" ఆకట్టుకుంది. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉట్టికొట్టే కార్యక్ర మములో పాల్గొన్నారు.

చూడరండమ్మ వచ్చాడమ్మ కృష్ణుడు అంటూ ఉపాధ్యాయినులు ప్రదర్శించిన నృత్యం ప్రత్యేకంగా నిలిచింది. భారతీయ సంస్కృతి సాంప్రదా యాలను విద్యార్థులకు పరిచయం చేసేందుకు ఈవేడుకలు నిర్వహించినట్లు వివా వివిఐట్ సంస్థల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.ఎస్.రావు, వివా ప్రిన్సిపాల్ సిహెచ్. సరళ, ఐబి ప్రోగ్రామ్ హెడ్ కె.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ



వేటపాలెం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక): వేటపాలెం మండలం చెల్లారెడ్డిపాలెం పంచాయతీ దత్తక్షేత్ర కాలనీలో శుక్రవారం ఇంటి తాళం పగలగొట్టి చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. శనివారం ఇంటి యజమాని బత్తిన నాగమణి తెలిపిన వివరాల మేరకు ఆమె రిమ్స్ హాస్పటల్లో ఉద్యోగ నిమిత్తం ఉదయం 10 నుండి సాయంత్రం 6:30 వరకు ఇంటికి తాళం వేసి వెళుతుంటానని, అబ్బాయి ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ లో ఉన్నాడని, భర్త తనతో ఉండరని తెలిపింది. రాత్రి 7 గంటలకు ఇంటికి చేరగానే ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో పాటు ఇంట్లో వస్తువులు పడి ఉన్నాయని, బీరువా తెరచి ఉందని, బీరువాలో ఉండవలసిన రెండున్నర తులాల బంగారు చైను, 48 వేల రూపాయలు నగదు, 20 వేల విలువగల ఎంఐ 33 ఇంచ్ టివి దొంగతనానికి గురైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. మరుసటి రోజు ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు వేటపాలెం ఏస్ఐ ఎం వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల చెప్పిన వివరాలను నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు. అనుమానితుడిగా ఉన్న చేనేతపురి కాలనీకి చెందిన రాజశేఖర్ అనే ఆటో డ్రైవర్ ను దర్యాప్తు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఏస్ఐ అన్నారు.

## జూనియర్ వైద్యురాలి అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



అద్దంకి ఆగస్టు 24(ఆంధ్రపత్రిక): కాల్ కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనను ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు శనివారం అత్యాచార ఘటనపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల కాలేజీ విద్యార్థులు అంగన్వాడి కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా పట్టణంలోని బంగ్లా రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు అనంతరం తహాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు ఇలాంటి ఘటనలు పునరావృతంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సుప్రీం కోర్టు కూడా దేశవ్యాప్తంగా వైద్యుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల డాక్టర్ హనుమంతరావు మన్నం త్రిమూర్తులు రఘు చంద్ సిఐటియు నాయకులు తంగరాల వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు .

## శ్రీ పూజిత స్కూలులో వేడుకగా జరిగిన 'కృష్ణాష్టమి' పండుగ.



గుంటూరు,ఆగస్టు 24, (ఆంధ్ర పత్రిక): స్థానిక పట్టాభి పురం శ్రీపూజిత స్కూలులో శనివారం కృష్ణాష్టమి పండుగ సంబరాలు ఎంతో వేడుకగా జరిగాయి. తెలుగు సీమల సంస్కృతి సాంప్రదాయాలను పుణికి పుచ్చుకొని అత్యంత సహజంగా 'కృష్ణాష్టమి' పండుగ చేసుకొనడం జరిగింది. స్కూలు ఆవరణ అంతా మామిడి ఆకులతో, చెఱుకుగడలు, అరటిస్థంభాలతో సహజంగా అలంకరించారు. మొదటగా నర్సరీ, ఎల్.కె.జి, యు.కె.జి. విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో ఎంతో ముద్దుగా కనిపించి అలనాటి బాలకృష్ణుణ్ణి మళ్ళీ మన కనుల ముందర ఉంచారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు 'ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు', 'గోకులకృష్ణ, గోపాలకృష్ణ మాయలు చాలయ్యా' 'గోపికమ్మా చాలు నీ నిదురా', 'ముకుందా ముకుందా' మొదలగు కృష్ణుడి గీతాలకు నృత్యాలు చేసి కృష్ణుడు బాల్యం నుండి యవ్వనం వరకు చేసిన అద్భుత లీలలన్నీ మనకు దృశ్యరూపంగా చూపించారు. పాఠశాల ప్రిన్సిపల్ కంచర్ల పద్మావతి మాట్లాడుతూ దుష్టశిక్షణ శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి. మన సంస్కృతికి ప్రతిబింబాలైన ఇటువంటి పండుగలు, వేడుకలు స్కూలులో జరిపించుట వలన పిల్లలకు సంస్కృతి పట్ల చక్కని అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమము ఆద్యంతము ఎంతో ఉల్లాసంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహముతో ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## బాలికల కోసమే సుకన్య సంవృద్ధి యోజన పథకం: ఎస్ బి ఐ మేనేజర్ కే రాజేష్



అద్దంకి ఆగస్టు 24 ( ఆంధ్రపత్రిక ): స్థానిక తాహసిల్దార్ కార్యాలయం నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మరియు ఎస్ బిఐ ఎడిబి సంయుక్తంగా నిర్వహించిన ఎస్ బిఐ ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం ఎస్ బి ఐ ఏ డి బి బ్రాంచ్ మేనేజర్ బి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాంచ్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ సుకన్య సంవృద్ధి యోజన పథకం బాలికలకు వరం లాంటిది అన్నారు ఈ పథకం యొక్క ఉద్దేశం బాలికలకు ఆర్థికంగా అండగా ఉండటం కోసం పది సంవత్సరాలలోపు బాలికలు నెలకు 250 రూపాయలు తగ్గకుండా తమ పొదుపు ఖాతా నందు ఎంతైనా జమ చేస్తూ ఉంటే వారి మైనార్టీ తీరిన తర్వాతే మొత్తము వడ్డీ కలిపి ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ పథకం కుటుంబంలోని ఇద్దరు బాలికలు మాత్రమే వర్తిస్తుందన్నారు ప్రత్యేకంగా బాలికల కోసమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు చెప్పారు ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మండల తహాసిల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ ఎస్ బి ఐ బ్యాంకు ఎల్లప్పుడూ ఖాతాదారుల శ్రేయస్ కొరకు అనేక పథకాల ప్రవేశ పెడుతుంది అన్నారు మహిళలకు వ్యవసాయదారులకు సీనియర్ సిటిజన్స్ మహిళలకు చిరు వ్యాపారులకు ఉద్యోగులు గృహ రుణాలు వ్యాపారులకు సాధారణ వ్యక్తులకు కూడా ముద్ర లోన్లు ఇస్తున్నారు కావున ఎస్ బి ఐ నందు నూతన ఖాతాదారులు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆఫీసర్ కె.వి నరసింహారావు ఇతర బ్యాంకు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు .

# జమ్మూ కశ్మీర్ మనదే..

(మొదటిపేజీ తరువాయి)

మన్ననలు ఉ న్నాయి. కనుక వరుసగా మూడు సార్లు కేంద్రంలో బీజేపీ పార్టీకి అధికారం ఇచ్చారు. కలకత్తా డాక్టర్ హత్య అక్కడ ముఖ్యమంత్రి మమత బెనర్జీ అసమర్థతకు నిదర్శనం. కానీ మోడీ పరిపాలన వలన 11 ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 5 స్థానంలో ఉంది.. 3వ ఆర్థిక వ్యవస్థగా మారడానికి సిద్ధం అవుతుంది అన్నారు.అలాగే 370 ఆర్టికల్ రద్దు చేసి.. కశ్మీర్ భారత భూ భాభాగంలో కలిసి ఉండేలా చేసిన ఘనత బీజేపీకి దక్కుతుంది. అయితే తాజాగా కాంగ్రెస్ పార్టీ జమ్మూ కశ్మీర్‌లో జరగబోయే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. అందులో ఆర్టికల్ 370 తిరిగి తీసుకు వస్తాం అని చెప్పడం దారుణం. కాంగ్రెస్ పార్టీ కాశ్మీర్‌ను మన భారతదేశం నుండి విడదియ్యాలి అని చూస్తుంది అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# త్వరలోనే అమరావతి నిర్మాణానికి అడుగులు..!

(మొదటిపేజీ తరువాయి)



ప్రారంభంపై క్లారిటీ ఇచ్చింది. అలాగే ఇందుకు ఎంత ఖర్చుపెట్టబోతోందో కూడా వెల్లడించింది. ఈ మేరకు మున్సిపల్ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులు ఎంత సమయంలో పూర్తి చేస్తారో కూడా తెలిపారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు మున్సిపల్ మంత్రి నారాయణ ఇవాళ ఓ ప్రకటన చేశారు. అమరావతి నిర్మాణానికి 60 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు క్రెడాయ్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో తెలిపారు.మరోవైపు అమరావతి రాజధాతో పాటు రాష్ట్రంలో ఏకకాలంలో 26 జిల్లాల అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. అలాగే కొత్త లే అవుట్‌లు, భవన నిర్మాణాలకు అనుమతుల ప్రక్రియ సరళతరం చేస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి సహకరిం చాలన్నారు. తద్వారా రియల్ రంగాన్ని కూడా పరుగులు తీయించబోతున్నట్లు నారాయణ హింట్ ఇచ్చారు.

# ఎపిలో వివిధ శాఖల బదిలీలు..

(మొదటిపేజీ తరువాయి)

స్థాన చలనం ఉండేలా గైడ్ లైన్స్ జారీ చేసారు. రవాణా శాఖ లోని ఉద్యోగ సంఘాలు ఏవీ కోరకుండానే బదిలీల్లో గైడ్ లైన్స్ తీసుకువచ్చారు.కొందరు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌ల లాబీయింగులతోనే బదిలీ నిబంధనల సడలింపులు చేసారని అని విమర్శలు వస్తున్నాయి. కానీ జనరల్ గైడ్ లైన్స్ ప్రకారమే శాఖాపరంగా బదిలీల గైడ్‌లైన్స్ రూపొందించామని రవాణశాఖ పేర్కొంది.అయితే రెండేళ్ల కిందటే రవాణా శాఖలో పెద్దఎత్తున బదిలీలు జరిగా యంటోన్నారు అధికారులు. ఇక త్వరలోనే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖకూ గైడ్ లైన్స్ జారీ చేయనున్నారు అధికారులు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో కూడా రెండేళ్లకే పెట్టాలా..? లేక జనరల్ గైడ్ లైన్స్ వర్తింప చేయాలా..? అనే అంశంపై కసరత్తు చేస్తున్నారు అధికారులు. త్వరలోనే ఈ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలోనూ అధికారులు బదిలీల ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

# మృతుల కుటుంబాలకు పరిహారం అందించాం..

(మొదటిపేజీ తరువాయి)

వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20,000, పాక్షికంగా గాయపడిన వారికి 10000 ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు పరిహారం గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతులకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. ఎసెన్షియ ప్రమాద ఘటన లో మృతి చెందిన 17 మంది మృతులకు, 36 మందికి క్షతగాత్రులకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు పంపడం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ తెలిసీతెలియకుండా శవాలు మీద పేలాలు ఏరుకున్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. ఎల్జి పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబిల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏమీ ఏర్పాటు చేయలేదన్నారు. రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవు తుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రస్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# మహారాష్ట్రలో ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

కూలిపోయింది. ముం బయి నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో నలుగురు ప్రయాణికు లున్నట్లు పుణె రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ వెల్లడించారు. అదృష్టవశాత్తూ వీరంతా ప్రాణాలతో బయటపడ్డారు. వీరిలో కెప్టెన్ తీవ్రంగా గాయపడగా ఆయనను ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెలడించారు. ప్రమాదం జరిగిన హెలికాప్టర్ గ్లోబల్ వెక్ట్రా కంపెనీకి చెందినదిగా తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం నుంచి పుణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# బిజెపిపై మల్లికార్జున్ ఖర్గే ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిని కూల్చేయడం, అతని కుటుంబానికి నిలువ నీడ లేకుండా చేయడం రెండూ కూడా అమానవీయం, అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాలు పదేపదే మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడటం తీవ్ర ఆందో ళన కలిగిస్తోంది. 'రూల్ ఆఫ్ లా' ప్రకారం పాలన సాగే సమాజంలో ఇలాంటి చర్యలకు తావులేదు" అని ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సహజన్యాయం స్థానంలో అరాచకం చోటుచేసుకోరాదని, నేరాలను పరిష్కరించాల్సింది కోర్టులే కానీ, రాష్ట్ర ప్రభుత్వాల బలప్రయోగాలు కాదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయకపోవడం, బుల్డోజర్ చర్యలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కాంగ్రెస్ నేత హాజి షెహజాద్ అలీ బంగ్లాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం బుల్డోజర్‌తో కూల్చివేసిన నేపథ్యంలో ఖర్గే తాజా వ్యాఖ్య లు చేశారు. భోపాల్‌లో ఇటీవల పోలీసు అధికారులపై రాళు రువ్విన ఘటనలో హాజీ షెహజాద్ అలీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు.

# మెడ్‌టెక్ మరో ఘనత..

(మొదటిపేజీ తరువాయి)

రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా.. మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. మెడ్‌టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెకె ఆర్టీ-పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్‌కి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.

# నక్సల్స్‌కి అమిత్ షా హెచ్చరిక

**రాయ్‌పూర్,ఆగస్టు 24 :** మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొ న్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# నడవడానికి వీలు లేకుండా ఉన్న రోడ్లు





**ప్రత్తిపాడు,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రంలో ప్రధాన రహదారులతో పాటు తోట కాలనీలోని రోడ్లు ప్రజలు నడవడానికి వీలు లేకుండా ఉన్నాయి అని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు ధర్నాల కోట శ్రీను పలుమార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పరిస్థితిలో మార్పు లేదని అయినప్పటికీ మరోసారి మండల ప్రజా పరిషత్ అధికారి వారికి గ్రామ సమస్యలు వెన్నవించే క్రమంలో శనివారం ప్రత్తిపాడు మండల అభివృద్ధి అధికారి వారికి స్థానిక అల్లూరి సీతారామరాజు సెంటర్ తో పాటు జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే రోడ్డు పరిస్థితిని ఆయనే ఎంపీడీవోకు వివరించారు వర్షం వచ్చిందంటే అల్లూరి సీతారామరాజు సెంటరు రోడ్డుకు ఒకపక్క చెరువు మాదిరి మీరు నిలిచిపోతోందన్నారు రోడ్డుకు ఒక ప్రక్కడ్రై ను ఆక్రమించుకుని ట్రైన్స్ పై స్లాబ్ బిళ్ళలు తొలగించారని ప్రతిపాడు గత చరిత్ర తిరగవేసినట్లయితే అల్లూరి సెంటర్ కు ఒకవైపు ఉన్న చామర్తి నానా రావు గారి షాపు నుండి పాత కోర్టుదారి వరకు డ్రైన్ ఉండేదని ప్రస్తుతం ఈ డ్రైన్ మచ్చుకైనా కనబడడం లేదన్నారు ఈ ట్రైన్ మూసివేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు రోడ్ల వెంబడి నీరు ప్రవహిస్తోందన్నారు శుక్రవారం ప్రత్తిపాడు గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలోనైనా ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం దురదృష్టకరమని పిసిసి సభ్యుడు ధర్నాలకోట ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి పనుల నిమిత్తం రచించిన ప్రణాళికలోనైనా అధికారులు స్పందించి రహదారుల వెంబడి నీరు ప్రవహిస్తున్న సమస్యను పరిష్కరించాలని జిల్లా పరిషత్ హై స్కూలుకు విద్యార్థులు వెళ్లే దారిలో కూడా వర్షం వచ్చినట్లయితే నీరు నిలిచిపోతోందని ఈ రెండు సమస్యలు మండల స్థాయి అధికారులు వెంటనే పరిష్కరించాలని పిసిసి సభ్యుడి ధర్నాలకోట శ్రీను అధికారులను కోరారు

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చివేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామన్నారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

**హైదరాబాద్,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** టాలీవుడ్ నటుడు నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గండిపేట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అక్రమ కట్టాలను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలోనే తమ్మిడి చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిని పరిశీలించిన హైడ్రా.. శనివారం ఉదయాన్నే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది. అయితే, ఈ అంశంపై ఎన్ కన్వెన్షన్ సెంటర్ భాగస్వామ్య యజమాని అయిన అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పట్టా భూమిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి మరీ కూల్చివేశారన్నారు. 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు బిల్డింగ్‌ని కొలుస్తామని హెచ్చరించారని.. ఎఫ్‌టిఎల్‌లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారని గుర్తు చేశారు. అయితే, 2014లోనే హైకోర్టు ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు.

# మోదీ ఉక్రెయిన్ పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

ఉక్రెయిన్ సంఘర్షణుడు. ముగింపు పలికినట్లయితే.. అది బాగా ఉపయోకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతిని జాన్ వెల్లడించారు.శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలాదిమిర్ జెలెస్కీతో బేటీ అయ్యారు. ఉక్రెయిన్లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతి ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలసి... యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రయిన్లడు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోదీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగి తెలుసుకున్నారు. మోదీ-జెలెస్కీ మధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. వైశంద‌ర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యకతను జెన్కోడి మోపి నొక్కిచెప్పారని తెలిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో బాదర్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు.కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోదీ రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడు పుతిన్ తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. బందెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకువేయాలని సూచించారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**అమరావతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విజయ నగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఉత్తర బంగాళాఖాతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# 30న రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి కోసం తొలి విడతగా కేంద్రం రూ.15.4 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరులో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్నంలో నగరవనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అటవీ శాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు.

# ఆరోపణలు ఉంటే కదరదు..

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం చేయడం కోసం వారి ఉద్యోగాలకు అసెంబ్లీ ఎన్నికలకు ముందే రాజీ నామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జగన్ ప్రభుత్వం కూలిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో వాలంటీర్లు వారు అనుకున్న ప్లాన్ రివర్స్ అయింది. ప్రస్తుతం వార్డు, గ్రామ సచివాలయాల ఉద్యోగులు బదిలీల కోసం ప్రయత్నాల్లు చేస్తున్నారు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలు ఓ కొలిక్కి వస్తున్నాయి. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు వారి బదిలీల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది.అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని చంద్రబాబు ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత శాఖలకు సంబంధించి ఖాళీల ఆధారంగా సచివాలయాల ఉద్యోగుల బదిలీ జరుగుతుందని చంద్రబాబు ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు పదివేల మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. చిత్తూరు జిల్లాలో 612 సచివాలయాలు ఉంటే 4,940 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తిరుపతి జిల్లాలో 691 సచివాలయాలు ఉంటే 5,562 మంది ఉద్యోగాలు చేస్తున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీల కోసం ఆన్‌లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్, సీనియారిటీ ఆధారంగా బదిలీలు జరుగుతాయని చంద్రబాబు ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ నెలాఖరులోపు సచివాలయాల ఉద్యోగుల బదిలీలు పూర్తి అయ్యే అవకాశం కనిపిస్తుందని సంబంధిత సీనియర్ అధికారి అంటున్నారు. గతంలో విజిలెన్స్, ఏసీబీ సంస్థల నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు బదిలీలు కావాలని వారు కోరుకున్నా వారికి బదిలీలు అయ్యే అవకాశం లేదని తెలిసింది. సచివాలయాల ఉద్యోగులు వారి సొంత ప్రాంతాల్లో పని చేయడానికి వీలులేదని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. మొత్తం మీద తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పని చేస్తున్న సుమారు పదివేల మంది ఉద్యోగులు వారికి కావాల్సిన ప్రాంతాలకుబదిలీ కావడానికి దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధం అవుతున్నారు.

# ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలు

## మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై సీబీఐ కేసు

**కోల్‌కతా,ఆగస్టు 24 :** ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలు భారీగా జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్‌పై సీబీఐ శనివారం కేసు నమోదు చేసింది. ప్రొ. ఘోష్‌పై కేసు నమోదు చేయాలని కోల్‌కతా హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసు నమోదు చేసింది. ప్రొ. సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాటిపై సీబీఐ విచారణ జరపనుంది. దాంతో సిట్ అధికారులు శనివారం ఉదయం కోల్‌కతాలో నిజాం ప్యాలెస్‌లోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి.. ప్రొ. ఘోష్‌కు సంబంధించిన అన్ని పత్రాలు అందజేసినట్లు సీబీఐ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అలాగే ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని అలీపూర్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు అందజేసినట్లు సీబీఐ వివరించింది. ప్రిన్సిపల్ ప్రొ. సందీప్ ఘోష్ హయాంలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీలో భారీగా ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ కేసును సిట్ నుంచి సీబీఐకి బదిలీ చేయాలని ఇటీవల కోల్‌కతా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తునకు సంబంధించిన పత్రాలను సీబీఐకి సిట్ అధికారులు అందజేశారు. సందీప్ ఘోష్ ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ ఆ కాలేజీ మాజీ డిప్యూటీ సుపరింటెండెంట్ ఆక్తర్ అలీ కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈడీతో విచారణ జరపాలని ఆయన తన పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ కేసు విచారణ జరిపి మూడు వారాల్లో నివేదిక సమర్పించాలని సీబీఐకు కోల్‌కతా హైకోర్టు స్పష్టం చేసింది. రోవైపు ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శనివారం ప్రొ. సందీప్ ఘోష్‌తోపాటు మరో ఆరుగురుకి సీబీఐ పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఆగస్ట్ 9వ తేదీన ఈ కాలేజీలో 32 ఏళ్ల ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.అతడితోపాటు ఆ రోజు ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు సీబీఐ పాలీగ్రాఫీ పరీక్షలు నిర్వహించింది. ఈ హత్యాచార ఘటన జరిగిన కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేశారు. దీంతో మమతా బెనర్జీ ప్రభుత్వం ఆయన్ని మరో కీలక పదవిలో నియమించింది. ఈ నియామకంపై హైకోర్టు స్పందించింది. ఆయన్ని దీర్ఘ కాలిక సెలవుపై పంపాలని ఆదేశాలు జారీ చేసింది.

# త్వరలో బయో విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

బయో మాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించడానికి బయో ఈ-3.. అంటే బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ పాలసీకి కేంద్ర క్యాబినెట్ నామీద ముద్ర వేసింది. అదే విధంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్కీమ్ 'విజ్ఞాన్ ధార'కు క్యాబినెట్ ఆమోదం పలికింది. బయో ఈ-3 విధానంతో పాటు విజ్ఞాన్ ధార పథకం, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది.ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కేంద్రం యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. సుమారు 23 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందుతారన్నారు. దీని కోసం 10వేల 579 కోట్ల వ్యయం అవుతుందన్నారు. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని చెప్పారు. బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు.

# క్యాచ్ అప్ రూల్‌పై విద్యుత్ సంస్థలో సుప్రీంకోర్టు/హైకోర్టులు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రమోషన్లు

## ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బి .సి మరియు ఓ.సి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్





**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** ప్రమోషన్ లలో రిజర్వేషన్ లో జరుగుతున్న అనేక తప్పి దాలను సరిచేస్తూ సుప్రీమ్ కోర్టు గతము లో నాగరాజ్ మరియు జెర్నాల్ సింగ్‌సులు ద్వారా కొన్ని ప్రొసీజర్ లు,పారామేంటర్స్ ఫాలో అవ్వాలని తీర్పులు ఇవ్వడమైనది ఈ రెండు జడ్జిమెంట్స్ అధారంగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హై కోర్టు wp 4414 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు కొన్ని పెరామీటర్స్ ఫాలో అవ్వాలని , రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ప్రమోషన్స్ పొందిన రిజర్వ్డ్ ఉద్యోగికి ఇన్ అడ్డిక్వాసి ఉంటే తప్ప తరువాత ప్రమోషన్ ను కాన్సిక్యుషియల్ గా సినియార్టీ ఇచ్చి ప్రమోషన్స్ ఇవ్వకుండా క్యాచ్ అప్ రూల్ ఫాలో అవ్వాలని మరియు ఎం .నాగరాజ్ కేసు లో చెప్పిన విధముగా కొన్ని ప్రమాణాలను పాటిస్తూ మాత్రమే ప్రమోషన్ల ఇవ్వాలని తీర్పును ఇవ్వడమైనది ఈ తీర్పును అధారంగా తెలంగాణా సెక్రెటరియేట్ లో రివ్యూ చేసి కొంతమంది సినియార్టీ ని రివైస్ చేసి రిజర్వేషన్ కూడా ఇవ్వడమైనది .ఈ అంశము పై రెండు రాష్ట్రల్లో ఉన్న అనేక డిపార్టుమెంట్స్ ల లో పనిచేస్తున్న బి .సి , ఓ.సి ఉద్యోగులు కోర్టుల్లో కేసులు వేయగా రెండు తెలుగు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు ప్రమోషన్ల లొరిజర్వేషన్ ఇచ్చేటప్పుడు ఈ అంశాలన్నీ పరిశీలించి 2011 నుండి రివ్యూ చేసి ప్రమోషన్స్ ఇవ్వాలని తీర్పులు ఇవ్వడమైనది ..ఈ తీర్పు అమల చెయ్యని నేపద్యములో విద్యుత్ బి .సి , ఓ.సి ఉద్యోగుల సంక్షేమ సంఘాలు రెండు రాష్ట్రల్లో కంటెంప్ట్ ఫైల్ చెయ్యగా తెలంగాణా లో అన్ని రకాల ప్రమోషన్లను నిలిపివేసి రివ్యూ చేస్తున్నారు ,ఆంధ్ర ప్రదేశ్ లొ మాత్రము ఒక వర్గానికే కొమ్ము కాసి మిగతా వర్గాలను దూరముచేసుకొన్న గత ప్రభుత్వ ఆదేశాలతో కమిటీల పేరుతో కాలయాపన చెస్తూ పాత పద్ధతిలోనే ప్రమోషన్లను ఇస్తూ పోతున్నారు .,కంటెంప్ట్ ఆఫ్ కోర్టు ఉన్న నేపద్యములో ప్రమో షన్లను వెంటనే ఆపి కోర్టు తీర్పు ప్రకారం 2011 నుండి రివ్యూ చేసి క్యాచ్ అప్ రూల్,మెరిట్ ప్రకారం ప్రతిభ , సీనియారిటి ఉన్న బి .సి , ఓసి ,మైనారిటి మరియు కొంత మంది ఎస్ .సి , ఎస్ .టి ఉద్యో గులకు న్యాయము చేయాలని అంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ,విద్యుత్ యాజమాన్యానికి తెలియజేసుకుంటూ వెంటనే కోర్టు తీర్పును అమలు చెయ్యాలని డిమండ్ చేస్తూ నిన్న సాయంత్రం విజయవాడ లో జరిగిన ఒక స్థానిక హోటల్‌లో సమావేశం జరిగినది ఈ సమావేశములో విద్యుత్ సంస్థల్లో ప్రమోషన్ల లొ రిజర్వేషన్ లలో బి .సి మరియు ఓ .సి, మైనారిటి ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయముపై సుదీర్ఘ సమావేశము తరువాత ఈ అంశాల పై పోరాడటానికి ఒక జాయింట్ యాక్షన్ కమిట్టీ గా ఫార్మ్ అవ్వడము జరిగినది . ఈ జాయింట్ యాక్షన్ కమిటీ కి. చైర్మన్ గా పోలాకి శ్రీనివాసరావు ,జనరల్ సెక్రట్రీ గా శ్రీమతి వి .అనురాధ , కన్వీనర్ గా .కె .శ్రీనివాస్ ,కో .కన్వీనర్ గా శ్రీ .ఎం రామకృష్ణ ఎన్నికై నారు మెరిట్ సినియార్టీ ,మరియు క్యాచ్ అప్ రూల్ పై వేసిన కమిట్టీ రిపోర్ట్స్ ను బహిర్గతము చేసి వెంటనే వాటిని కోర్టు తీర్పు ప్రకారం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ అమలు చెయ్యని పక్షంలో వాటిపై గట్టిగా సమిష్టి పోరాటం చేయాలని తీర్మానించడమైనది ,త్వరలొ ఈ జాయింట్ యాక్షన్ కమిటీ కంపెనీ మరియు జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పటు చేసి విధి విధానాలు తెలియజేమన్నారు. పోరాటానికి విద్యుత్ బి .సి, ఓసి మైనారిటి ఉద్యోగులు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు అందించాలని ఒక ప్రకటన ద్వారా ఖ్లిప్తి చేశారు.

# ప్రభుత్వం తరపున గౌడ కులస్తులకు అందే ప్రతి సహాయాన్ని అందే విధంగా కృషి



**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్‌లోని గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో గౌడ్ కుల హక్కుల పరి రక్షణ సమితి సంఘం జాతీయ అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్ చేతుల మీదుగా జాతీయ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లా వెంకటేశ్వరావు గౌడ్ (చల్లపల్లి)ని, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కమ హేందర్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ వంశీ కృష్ణగౌడ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు బెజవాడ నాగేశ్వర్ రావు గౌడ్ కృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రామారావు గౌడ్ లను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా బొల్లా వెంకటేశ్వర్ రావు గౌడ్ మాట్లడు తూ గౌడ్ కుల హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరాట మైన అందులో ముందుంటానని, ప్రభు త్వం తరపున గౌడ కులస్తులకు అందే ప్రతి సహాయాన్ని అందే విధంగా కృషి చేస్తానని, తెలుగు దేశం పార్టీ బీసీల పార్టీ అని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీలను ఆదుకోవడంలో ముందు ంటా రని, గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసింది అన్నారు. మరియు నాపై నమ్మకముంచి జాతీయ ప్రచార కమి టీ ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్‌కి కృత్ఞతలు తెలిపారు.

# రూ.60 వేలు ఆర్థిక సహాయం అందజేసిన గద్దె క్రాంతికుమార్



**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** తూర్పు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ రూ.60 వేల ఆర్థిక సహాయం అందజేశారు.శనివారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురం లోని డివిజన్ తెదేపా కార్యాలయం వద్ద 5వ డివిజన్ కు చెందిన కొడాలి గంగాధర్కు వారి ఇద్దరి పిల్లల కాలేజీ ఫీజుల నిమిత్తం రూ.30 వేలు, అలాగే టిడిపి కార్యకర్త మోజెష్కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతికుమార్ అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ తెదేపా అధ్యక్షులు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ కుటుంబం మొత్తం పేదల పక్షాన ఉంటూ వారికి ఏ ఇబ్బందులు వచ్చిన వారి వంతు సహాయ సహకారాలు అందిస్తుంటా రన్నారు. కొడాలి గంగాధర్ ఇద్దరి పిల్లలకు గత ప్రభుత్వ ంలో ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీ ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని తాము గద్దె రామమోహన్ దృష్టికి తీసుకువెళ్ళగా ఈ రోజు ఆయన కుమారుడు గద్దె క్రాంతికుమారు వారికి రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారన్నారు. అలాగే అనారోగ్య పాలైన పార్టీ కార్యకర్త మోజేష్కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. పేదలకు ఏ అవసరం వచ్చిన తీర్చుతున్న గద్దె రామ మోహన్ కుటుంబానికి డివిజన్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ రవి, సిద్దెల వివేక్, రామచల్ల అంజనేయులు, షేక్. హనీఫ్, దండమూడి సన్నిధి, బూరగడ్డ ప్రసాద్, మాచర్ల ఆనంద్, మేరిమ్మ, తలుపూరి రామకృష్ణ, బట్టు వంశీ తదితరులు ఉన్నారు.8వ డివిజన్లో 8వ డివిజన్ గాయత్రి నగర్కు చెందిన చిగురుపాటి రాధాకృష్ణకుమారికి ప్రమాధవశాత్తు చెయ్యి విరగగా ఈ రోజు గాయత్రి నగర్లో ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం గద్దె క్రాంతికుమార్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, జాస్తి లక్ష్మీపతి, కొత్తపల్లి రమేష్, నారు రామారావు, సవీన్, మీసాల రాజా తదితరులు ఉన్నారు..

# గోద్రేజ్ ఆగ్రోవేట్ గ్రేసియాతో ఆరోగ్యమైన మొలకలు




**గుంటూరు, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** గ్రేషియాతో శుద్ధి చేసిన మొలకలు ఆరోగ్యంగా ఉంటాయి. నర్సరీ యజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుందని గోద్రెజ్ అగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎన్‌కె అన్నారు. గోద్రెజ్ అగ్రో ఓవెట్ యొక్క గ్రేసియా ఆరోగ్యకరమైన నారు పెంపకంలో చురుకైన విధానాన్ని అందిస్తుంది. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు ప్రధాన పొలాల్లో మెరుగైన నాట్ల కోసం ఆరోగ్యకరమైన, తెగులు లేని నారును నిర్థారించవచ్చు.

# సర్కిల్ టు సెర్చ్ తో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ




**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** సామ్‌సంగ్ గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్‌ఫోన్‌లు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో అందుబాటులోకి వచ్చాయి. పరిమిత వ్యవధి ఆఫర్ కింద, గెలాక్సీ ఏ55 5జీ ధర రూ. 33,999, గెలాక్సీ ఏ35 5జీ ధర రూ. 25,999గా వుంది. ఇవి గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదేళ్ల భద్రతా నవీకం ణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లను కలిగి ఉన్నాయి.

# 26 నుంచి జాతీయ క్రీడాదినోత్సవ ప్రత్యేక పోటీలు

## - క్రీడాంశాలతో పాటు క్విజ్, వ్యాసరచన తదితర విభాగాల్లోనూ పోటీలు

## - జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్

**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** 29వ తేదీన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు క్రీడలతో పాటు క్విజ్, వాసరచన తదతర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారమిక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు.పోటీలను పాఠశాలలు, కళాశాలలతో పాటు జిల్లాస్థాయిలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలి పారు. వాక్/రేస్, వాలీబాల్, హాకీ, మినీ ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, చెస్, బాక్సింగ్, జూ డో, వెయిట్ లిఫ్టింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు వివిధ వేదికలపై ప్రతిభచూపిన క్రీడాకారులను ఐజీఎం స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రీడాకా రులు, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొనేందుకు అర్హతలు, ఇతర వివరాలకు 9494481669 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చని ఎస్‌ఏ అజీజ్ తెలిపారు.

# ఏపీ తెలంగాణల్లో ఉత్పత్తి, పంపిణీని పెంచిన పిడిలైట్ రాఫ్




**గుంటూరు, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగు తున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగుదలను మేము గమనించాము. వినియోగదారులకు మేలైన ఎడ్హెసివ్ పదార్థాలను అందించడం, తయారీని మార్కెట్‌లకు చేరువ చేయడం మా లక్ష్యం" అని అన్నారు.

# డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** గత వైకాపా ప్రభు త్వంలో విజయవాడ నగరంలో ఎక్కడా కూడా సైడ్ డ్రైన్సో సిల్టు తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఫలితంగా డ్రైన్స్ పూడుకుపోయి రోడ్లు మీదకు పొంగుతున్నాయని శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు.శనివారం ఉదయం 7వ డివిజన్ మొగల్రాజపురం గుమ్మడివారి వీధిలో పాడైపోయిన డ్రైయిన్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ లోని పూడికలను తీయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని గద్దె రామమోహన్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్ద నుంచి చెత్తకు పన్ను వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ డ్రైనేజీల క్లీనింగ్ పై పెట్టిఉంటే నగరం లో డ్రైనేజీ సమస్య ఉండేది కాదన్నారు. విజయవాడ నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాసరావు, అన్నే వీరభోగ వసంతరాయులు, దోమకొండ రవి, మాదాల మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.

# పదవీ విరమణ పొందే ఉద్యోగులందరికీ ప్రస్తుత సాధారణ బదిలీల నుండి మినహాయింపు

## ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏ.పి.జే.ఏ.సి.అమరావతి హర్షం:బొప్పరాజు ,పలిశెట్టి.

**అమరావతి, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల (G.O.,నెం: 75 , తేదీ. 17.08.2024) ఉత్తర్వుల్లో "సంవత్సరం లోపు పదవీ విరామం (రిటైర్) పొందే ఉద్యో గులకు బదిలీల నుండి మినహాయింపు" ఇవ్వలేదని, దానివలన 62 సంవత్సరాల వయసులో అనేక శారీరక జబ్బులతో (షుగర్, బీపీ, హార్ట్ పేషంట్స్ etc.,) ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా, వారి పెన్షన్ పేపర్లు ఆరు మాసాలు ముందుగా తయారు చేసుకునే వెసులుబాటు ఉండదని, గతంలో అనేకసార్లు (2016, 2017, 2018 లలో) సంవత్సరం లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇచ్చారని, కనుక ప్రస్తుత బదిలీల్లో కూడా సదరు మినహాయింపు ఇవ్వాలని ఏపీ జేఏసీ అమరావతి పక్షాన గౌ.ఎ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ గార్ని మరియు ముఖ్య మంత్రి కార్యాలయ అధికారుల్ని 20.08.2024 న రాష్ట్ర సచివాలయంలో కలిసి వ్రాత పూర్వకంగా విజ్ఞప్తి చేసిన విషయం మీకు తెలిసిందే. ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం జి.ఓ.నేం: 76, ఫైనాన్స్ (హెచ్.ఆర్.1- పి.ఎల్. జి , పాలసి) డిపార్ట్మెంట్, తేదీ. 24.08. 2024 ద్వారా "31.03.2025 లోపు పదవీ విరమణ పొందే ఉద్యోగులందరికీ ప్రస్తుత సాధారణ బదిలీల నుండి మినహాయింపునిస్తూ" నేడు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏ.పి.జే. ఏ.సి.అమరావతి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఉత్తర్వులు వల్ల వేలాది మంది ఉద్యోగులు ( 31.3.2025 లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులు షుమారు 8000 మంది ఉంటారు) ప్రధానమైన అన్ని శాఖల్లో లబ్ధి పొందుతారని తద్వారా వారి వారి పెన్షన్ పేపర్లు రెఢీ చేసుకుని, ప్రశాంతంగా పదవీ విరమణ చేసే అవకాశం కల్పించిన మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఏపీ జేఏసీ అమరావతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ ఉత్తర్వులు వెలువడటంలో విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర , ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏ.పి.జే.ఏ.సి.అమరావతి పక్షాన ప్రతేక ధన్యవాదములు తెలియజేశారు.

# చేనేత హస్త కళాకారుల ప్రోత్సాహానికి ఫ్లిప్ కార్ట్ సమర్థ్ కార్యక్రమం



**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** భారతదేశంలోని స్వదే శీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, భారతదేశ ంలోని కళాకారులు, చేనేత కార్మికులు, ఎసాచిలు, మహిళలు ,గ్రామీణ పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించే కార్యక్రమం సమర్థ్ ను మరింత ప్రగడ్బందీగా అమలు చేయనున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫ్లిప్కార్ట్ సమర్థ్ ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిందన్నారు. భారతదేశం అంతటా వేలాది మంది ఉపాధి పొందగల యువతలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డీఈ)తో ఒక అవగాహన ఒప్పందాన్ని ఫ్లిప్కార్ట్ యొక్క సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్సిఓఏ) తో కుదుర్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది పరిశ్రమల ప్రముఖులు, విక్రేతలు, చేతివృత్తుల పని వారు, చేనేత కార్మికులు, హస్తకళాకారులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారన్నారు. ఇది భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక జరుపుకోవడానికి తోడ్పడిందన్నారు.భారతదేశం అంతటా ఉపాధి పొందగల వేలాది మంది యువతకు నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సమర్థ్ పనిచేస్తుందని చెప్పారు.

# నిబంధనలు పాటిస్తే ప్రమాద రహిత ప్రయాణం

## నగర ఉప పోలీస్ కమీషనర్ (ట్రాఫిక్) చక్రవర్తి




**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** రహదారి భద్రత విషయం లో విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నగర ట్రాఫిక్ డిసిపి కె. చక్రవర్తి అన్నారు. నిబంధన లను పాటిస్తూ ప్రయాణం చేస్తే ప్రమాదరహితంగా ఇంటికి చేరుకుంటా మన్నారు. నిర్మలా హైస్కూల్ లో శనివారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహనా కార్యక్ర మంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితులలో చిన్నారులే తమ తల్లిదండ్రు లకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి చెబుతుండటం వారి అవగాహనకు నిదర్శనమని డిసిపి చక్రవర్తి అన్నారు. చిన్న పొరపాటు అయా కుటుంబాలకు జీవితకా లపు శిక్షగా మిగిలిపోతుందన్నారు. ప్రత్యేకించి విద్యార్థులు, యువత పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని పోలీసు యంత్రాంగా నికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జిబి అంటోని, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మ్యాగి పాల్గొన్నారు.

# జలవనరుల శాఖ టాక్స్ పేయర్స్ అసోసియేషన్‌కు లేఖ




**విజయవాడ , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** విజ యవాడ నగర నీటి అవసరాలకోసం ప్రకాశం బ్యారేజికి దిగువన చెక్ డ్యాం నిర్మాణానికి అంచనాల ను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదాని కి పంపామని జల వనరుల శాఖ తెలియజే సింది. ఈ మేరకు జలవనరుల శాఖ టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కు లేఖ వ్రాసిం ది. విజయవాడ నగరంలో తలెత్తిన నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని గత జూన్ 22 వతేదీన టాక్స్ పేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి మెమొరాండాన్ని పంపింది. నగర నీటి అవసరాలు తీర్చటం కోసం ప్రకాశం బ్యారేజీకి దిగువన 5 టీయంసీల నీరు నిల్వ ఉండేవిధంగా చెక్ డ్యాంను నిర్మించాలని, నగరంలోని పాత నీటి పైపులను పూర్తిగా మార్చటం కోసం మున్సిపల్ కార్పొరేషన్ కు నిధులను ఇవ్వాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఆ మెమొరాండంలో కోరింది. దీనికి స్పందిన రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రతిపాదనలను జలవనరుల శాఖకు పంపింది. వరదనీటిని ఆపేవిధంగా కృష్ణా నదిపై ప్రకాశం బారేజికి దిగువన పెనమలూరు మండలం చోడవరం గ్రామం వద్ద 4.131 టియంసి సామర్థ్యంతో ఒక చెక్ డ్యాంను, మోపిదేవి మండలం బండికోళ్ళంద గ్రామం వద్ద 4.95 టియంసి సామర్థ్యంతో మరో చెక్ డ్యాంను నిర్మించడానికి అంచనాలను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం ముందుంచామని, ప్రభుత్వ ఆమోదం రాగానే ప్రాజెక్టు పనులు చేపడతామని జలవనరుల శాఖ తెలియజేసింది. నగరంలోని పాత నీటి పైపులను పూర్తిగా మార్చే విషయంలో సత్వరమే స్పందిచవలసిందిగా కోరుతూ విజయవాడ మున్సిపల్ కమీషనర్కు సిడియంఏ లేఖ వ్రాసింది.

చోడవరం వద్ద చెక్ డ్యాంను నిర్మించటం, విజయవాడ నగరంలో పాతపైపులు మార్చి వాటి స్థానంలో హెచ్‌ఐ పైపులను ఏర్పాటు చేయటం జరిగితే విజయవాడ నగరంలో నీటి సమస్య పరిష్కారమవుతుంది. ప్రకాశం బ్యారేజి రిజర్వాయర్తో సంబంధం లేకుండా, వేసవిలో కూడా ఇబ్బందులు లేకుండా నగరానికి నీరు పుష్కలంగా అందుతుంది. జలవనరుల శాఖ పంపిన అంచనాలను వెంటనే ఆమోదించాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. నగర నీటి సమస్యపై టాక్స్ పేయర్స్ అసోసియేషన్ పంపిన మెమొరాండానికి వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

# మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలి



**చుండూరు , ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బీ. ఆ దం బాబు అన్నారు. శనివారంచుండూరు మండలం మోదు కూరు గ్రామంలో గుంటూరు ఆత్మ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి.బీ.అదం బాబు అధ్యక్షతన జరిగింది.శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం బాపట్ల ఏ డీ ఏ అక్తర్ హుసేన్ రైతులకు వరి పైరులో ఎరువుల యాజ మాన్యం,సూక్ష్మ పోషకాలు ఆవశ్యకత గురించి రైతులకు వివరి ంచారు. వరి పై రును ఆశించి ఆకు ముడు త, దుబ్బు దోమ,ఉల్లి కోడు సమర్థవంతంగా నిర్మూలించడానికి సస్య రక్షణ చర్యలు గురించి తెలిపారు.రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించాలి అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.అలాగే ఈ కే వై సీ కూడా చేయించాలని రైతులను కోరారు. ప్రకృతి వ్యవసాయం ఐ సి ఆర్ పి కన్యా కుమారి, శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. డేమో ద్వారా రైతులకు దశపర్ని కషాయం,ద్రవ జీవ మూత్రం , కోడి గుడ్డు,నిమ్మరసం ద్రావణం తయారు చేసి చూపించారు. కార్యక్రమంలో వి ఏ లు ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో
# పనిచేయాలి

**వాణిజ్య పంటలను ప్రోత్సహించాలి**
**జడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర**



**విశాఖపట్నం,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. అచ్యుతాపురం ఎషెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనలో బాధితులకు సరైన అంబులెన్సు సదుపాయం లేక బస్సుల్లో తరలించడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఉన్నచోట్ల ప్రభుత్వం,యాజమాన్యంతో మాట్లాడి ఆసుపత్రులు, అంబులెన్సుల సదుపాయం కల్పించేదిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అయితే కోటఉరట్ల మండలం కైలాసపురం సంఘటన, ఎషెన్షియా ఫార్మా ఘటన సమయంలో బాధితుల పట్ల వైద్యుల చూపిన తీరు ప్రశంసనీయమని ఆమె కితాబిచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగాయి. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరిగింది. సమావేశాల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు వేయగా ఆయా శాఖల అధికారులు బదులిచ్చారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడు తూ ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ గిరిజన ప్రాంతంలో చేయూత పథకం కొందరికి అంద లేదని ఫిర్యా దులు వచ్చాయన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు చెందిన బిల్లులు చెల్లించలేదని, ఇదివ రకే దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త గృహాలు మంజూరు కాలేదని కూడా ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిని మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయాలని చైర్ పర్సన్ సంబంధిత అధికారుల ను కోరారు. గత ప్రభుత్వంలో మంజూరుచేసిన గృహ పథకాలు కొనసాగుతాయని, పెండింగ్‌లో ఉన్న గృహ లబ్ధిదారులు ఈకెవైసి తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని అధికారులు చైర్ పర్సన్ కు వివరించారు. గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులపై ఆరా తీసిన ఆమె జెడ్పీటీసిలకు సమాచారం ఇవ్వాలన్నారు. దీనికి అధికారులు బదులిస్తూ ప్రతి గ్రామ సభలో తీర్మానం చేసిన పనులు తప్పక మంజూరవుతాయని, అలాగే గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతిని ధులకు సమాచారం అందజేయడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా వున్న అంగన్వాడీ భవనములు పూర్తి అయ్యేలా చూడాలని, మారామ్మతులు చేపట్టవలసిన భవనాలు మరామ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరామ్మతులైన అంగన్వాడీ భవనాలను పర్యవేక్షించి వాటిపై చర్య తీసుకోవాలని కోరారు. పర్యవేక్షించేటప్పుడు ఆయా మండలాలకు సంబంధించిన జడ్పిటిసిలకు తెలియజేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సిల్వర్ ఓక్‌తో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సాహించాలని, కాఫీతో పాటు జీడీ, మిరియాల పంటలు పండించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో 5వ స్థాయీ సంఘం చైర్ పర్సన్ ఈర్లె అనూరాధ, జిల్లా పరిషత్ సీఈఓ డి. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పొలం గట్లపై బహుళ పంటలతో ఏంతో లాభదాయకం

**- జిల్లా రిసోర్స్ సెంటర్ వ్యవసాయ ఉపసంచాలకులు భారతి**



**వేపాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**రైతులు తమ పంట పొలాల్లోని గట్లపై బహుళ పంటలను పండించడం ఎంతో లాభదాయకమని జిల్లా రిసోర్సెస్ సెంటర్ వ్యవసాయ ఉప సంచాలకులు భారతి అన్నారు. మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్,ఏపీ సిఎస్ఎఫ్ డిపార్ట్మెంట్ కన్వర్జేషన్‌లో భాగంగా పొలంబడి జరుపుటకు శనివారం జిల్లా రిసోర్స్ సెంటర్ వ్యవసాయ ఉపసంచాలకులు భారతి సారధ్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంబడి 14 వారాలు నిర్వహించాలని,అలాగే వివిధ రకాల సస్యరక్షణ చర్యలు గురించి వివరించి, పంటలకు వచ్చే తెగుళ్లు గుర్తించి, వాటికి నివారణ చర్యలు ఏమిటన్నది ఈ పొలంబడిలో తెలియజేశారు. ప్రతి రైతు రాజీ లేని సూత్రాలైన వేసవి దుక్కులు,విత్తన శుద్ధి,నారు శుద్ధి,వరి నారు చిగుర్లు తుంచుట, కాలి బాటలు వేయించుట, వరి నాట్లు వరుసక్రమంలో వేయడం,బీజామృతం స్ప్రేయింగ్ మొదలైన పనులు చేయించాలన్నారు. ప్రతి రైతు కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతి, దుంప జాతి అన్ని రకాల పంటలను పొలంగట్టు మీద వేసి నిరంతరం ఆదాయం పొందాలన్నారు. అలాగే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస డివిజన్ వ్యవసాయ అధికారి ఎల్.విజయ,మండల వ్యవసాయ అధికారి సి.బి.యశ్వంత్ రావు, ఏఈఓ రమేష్, అక్కునా యుడు, ఎంటిఎల్ వసంత,సబల ఎఫ్ఈఓ లక్ష్మీ నాయుడు, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, విఏఏలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో వారం రోజుల్లోగా
# సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి

**ప్రమాద ఘటనలు పునరావృతం కాకూడదు**
**కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్..**
**మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం..**




**విశాఖపట్టణం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**కార్మికులు, ఉద్యోగుల భద్రతకు, రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ పరిశ్రమలను నిర్వహించాలని, పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వారం రోజుల్లోగా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, లోటుపాట్లను గుర్తించి సరి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని, ప్రమాదాలపై కార్మికులకు, సమీప నివాసితులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి కంపెనీ పరిశరాల్లో అలారం సిస్టం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో జిల్లాలోని 57 పరిశ్రమల నిర్వాహకులతో జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి శనివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, కార్మికులు ప్రశాంత వాతావరణంలో, ధైర్యంగా ఉద్యోగం చేసుకునేలా నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స చేయడానికి కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, పారామెడిక్ సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. సేఫ్టీ ప్రోటోకాల్ పాటిస్తూ నైపుణ్యం కలిగిన ఒక ఇన్‌ఛార్జిని కూడా నియమించుకోవాలని సూచించారు. అనుకోని ఘటనలు సంభవించినప్పుడు స్వీయ రక్షణ పొందేలా కార్మికులకు, ఉద్యోగులకు శిక్షణ ఇప్పించాలని చెప్పారు. అలాగే అధికారులు నిబంధనల అమలు విషయంలో రాజీపడొద్దని హితవు పలికారు. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ బాధ్యత మనందరిపైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సమాచార మార్పిడి, ప్రమాద నివారణ సూచనలను పంచుకోవడానికి వీలుగా ఒక పోర్టల్ క్రియేట్ చేస్తామని, అందరికీ లాగిన్ ఐడీలు ఇస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని రకాల పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. లాభాపేక్ష కాకుండా కార్మికుల సంక్షేమం, రక్షణను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని హితవు పలికారు. జిల్లాలోని 57 పారిశ్రామిక యూనిట్లలో సంబంధిత విభాగాల అధికారులు తరచూ తనిఖీలు చేపట్టాలని, లోపాలుంటే తక్షణమే సరిదిద్దేలా యాజమన్యాలకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. త్వరలోనే జాయింట్ తనిఖీ బృందాన్ని నియమిస్తామని, గడువు లోగా చేపట్టాల్సిన సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్, కనీస వసతుల కల్పన చేశారా లేదా అనే అంశాలను ఆ బృందం పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. వారం రోజుల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి గుర్తించిన అంశాల మేరకు చర్యలు చేపట్టాలని, సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా కార్మికులను, సమీప నివాసితులను భాగస్వామ్యం చేస్తూ మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని సూచించారు. తరచూ మెడికల్ క్యాంపులు పెట్టాలని చెప్పారు. అక్టోబర్ నెలాఖరికి అన్ని రకాల వసతుల కల్పన ప్రక్రియను ఆయా పరిశ్రమల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎన్.జి.టి. ప్రమాణాలకు అనుగుణంగా వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. కొంతమంది నేరుగా వ్యర్థాలను కాలువలు, సముద్రంలో వేస్తున్నారని దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.

**మృతులకు సంతాపం ప్రకటించిన యంత్రాంగం:**

ఇటీవల జరిగిన ఘటనలో 17 మంది చనిపోవటం విచారకరమని, వారి కుటుంబాల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ ఈ క్రమంలో అధికారులంతా లేచి నిల్చొని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పించాలి-సీపీ:**

పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతిస్పందన, స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రాత బాగ్చి సూచించారు. హౌ టు రియాక్ట్ అనే అంశంపై ప్రత్యేకంగా చెప్పాలన్నారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ మెకానిజం డెవలప్ చేయాలని, కాలం చెల్లిన యంత్రాలను మార్చాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో ముందస్తు చర్యలు చేపట్టుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాజమన్యాలు సమీప గ్రామాల ప్రజలు, నివాసితులతో సత్సంబంధాలు నిర్వహించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించాలని చెప్పారు. వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రశాంత వాతావరణంలో పరిశ్రమలను నిర్వహించాలని సీపీ బాగ్చి హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె.ఫక్కీరప్ప, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణపతి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి" కొత్తపల్లి" పుట్టినరోజు వేడుకలు



**మొగల్తూరు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో కొత్తపల్లి అభిమానులు కేకును కట్ చేసి వేడుక వైభవముగా జరిపారు. అనంతరం మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో కొత్తపల్లి అభిమానులు స్వీట్లు మరియు కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సుబ్బారాయుడు వీర అభిమానులు ముక్కు పుల్లయ్య నాయుడు, పెంకె రామకృష్ణ, మామిడిశెట్టి సత్యనారాయణ, దేశంశెట్టి శ్రీనివాస్, మొగల్తూరు గ్రామ ఉపసర్పంచ్ బోనం నాగలక్ష్మి వెంకట నరసింహారావు, పెదపాటి వర్మ, పాల రాంబాబు, మెండే రాజేష్ కుమార్, గుడాల చింతన్న, బోల్ల చంటి, దొంగ స్వామి, కర్రి వీరస్వామి, లక్కు బాలాజీ, కుక్కల వాసు,మైలబత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో
## "కొత్తపల్లి" అభిమానులు ప్రత్యేక పూజలు



**మొగల్తూరు, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం ఆలయ అర్చకులు గంగ పవన్ నరసాపురం సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పుట్టినరోజు సందర్భంగా గోత్రనామాలతో పూజా కార్యక్రమం అత్యంత వైభవముగా జరిపారు. ఈ పూజా కార్యక్రమంలో కొత్తపల్లి అభిమానులు మొగల్తూరు గ్రామ ఉపసర్పంచ్ బోనం నాగలక్ష్మి వెంకట నరసింహారావు, ముక్కు పుల్లయ్య నాయుడు,మెండే రాజేష్ కుమార్, దేశం శెట్టి శ్రీనివాస్, దూసనపూడి సత్యనారాయణ, గుడాల చింతన్న, మొగల్తూరు మండలం పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు పట్టా రజిని, ఆదుర్తి సత్యనారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కొత్తపల్లి సుబ్బారాయుడు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## పొట్టిలంక నుంచి కడియపు లంక వరకూ
# బోటు విహారం

**- కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**జిల్లాలో ఇకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పొట్టిలంక గ్రామం నుంచి కడుపు లంక కడియపులంక వరకు కెనాల్‌లో బోటింగ్ విహారం చేసే విధానంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్యాటకశాఖ అధికారులతో కలిసి కడియం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి, జిల్లా పర్యటక అధికారులకు సూచనలు చేస్తూ తూర్పుగోదావరి జిల్లాలో పర్యాటకపరంగా మరింత అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తగిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. అందులో భాగంగా ఈకో టూరిజంపై రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఇటీవల కడియపు నర్సరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. మరింత మంది పర్యాటకులను ఆకర్షించే రీతిలో బోటింగ్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. అందుకు అనుగుణంగా పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక గ్రామం వరకు కెనాల్‌లో బోటింగ్ కు అనుగుణంగా ప్రతిపాదనలను, డిపిఆర్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు ముందుగానే ఈ ప్రాంతంలో పర్యాటకపరంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యంతో ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా సుందరీకరణ, గ్రీనరీ, ఆర్చింగ్ పాయింట్స్, రెస్టారెంట్ తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునిరావాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట పర్యాటక శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, తహసిల్దార్ కె.పోసి బాబు, ఎంపిడిఓ కె.రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా నిలిచిన లారీ

**- రెండు రోజులుగా వాహన రాకపోకలకు ఇబ్బందులు**



**డుంబ్రిగుడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కించుమండ సంత బయలులో నూతనంగా నిర్మిస్తున్న 516 ఈ హైవే రోడ్డుకు మధ్యన లారీ లారీ నిలిచిపోవడంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈనెల 23న శుక్రవారం తెల్లవారుజామున లారీ మరమ్మతు గురై రోడ్డు గడ్డంగా తెలిచిపోయింది. రెండు రోజులుగా రోడ్డుకు అడ్డంగా వాహనం నిలిచిపోయిన లారీ యజమానులు బయటికి తీయకపోవడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రానికి అరకుకు ప్రధాన రోడ్డు ఇది కావడంతో ఈ రోడ్డు గుండా నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. అయితే రోడ్డుకు అడ్డంగా వాహనం నిలిచిపోయిన వెంటనే దానిని బయటికి తీసి పక్కపెట్టడంలో నిర్లక్ష్యం చేయడం కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి దాదాపు ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్టణం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రారంభంకానున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. డైమండ్ జూబ్లీ స్టేడియంలో మెయిన్ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అక్కడ పరిస్థితులను గమనించారు. ట్రాక్ పునరుద్ధరణ, బారికేడింగ్, లైట్లు, టెంట్లు, క్యూలైన్ల సునిశితంగా పరిశీలించారు. అధికారులు, ఇతర సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న వసతి కేంద్రాన్ని, ఎంపిక సమయంలో కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కౌంటర్లను చూశారు. ర్యాలీ ప్రారంభం నాటికి పనుల్లో పెండింగ్ లేకుండా ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎంపిక ప్రక్రియకు వచ్చే వారికి ముందస్తు సమాచారం తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఈపీడీసీఎల్, స్పోర్ట్స్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

## అయినవిల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్
# పోలీస్‌గా కెఎం. జోషి



**అయినవిల్లి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం పోలీస్ స్టేషన్‌కి నూతనముగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా కెఎం. జోషి విధులలో చేరినారు. ఇంత క్రితం పనిచేసిన సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ మల్కిపురం బదిలీ కాబడినారు. విధులను స్వీకరించిన వెంటనే అయినవిల్లి మండలంలోని ప్రతి గ్రామాన్ని పర్యటన చేసి, శాంతిభద్రతలు కాపాడడానికి ప్రతి గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు ప్రదేశాలను చూసినారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితులను ఊరుకోవడం జరగదని, అయినవిల్లి మండలంలో పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కాపాడడం జరుగుతుందని తెలిపినారు.

## 6వ వార్షికోత్సవ సంబరాలుకి ముస్తాబైన
## చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యానకేంద్రం




**మునగపాక, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యానకేంద్రంలో 6వ వార్షోత్సవ వేడుకలు 25, 26 ఆగస్టు తేదిలలో ఘనంగా జరగనున్నాయి అని ధ్యాన గురువు సుజాత శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యానులు తమ అనుభవాలు చెప్పటంతో పాటు రెండు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ధ్యాన గురువులతో పాటు మాజీ ఎమ్.పీ భీశెట్టి సత్యవతితో పాటు, సంఘ సేవకులు కాండ్రేగుల విష్ణుమూర్తి, కొణతాల రత్నకుమారి, యల్లపు భాస్కరరావు, సన్యాసిరావు పాల్గొంటారని తెలిపారు.

## పాటిపల్లి మోడల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**మునగపాక, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):** పాటిపల్లి మోడల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ప్రిన్సిపల్ పీల ఆశ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సుచరిత, హీరలాల్ జయలక్ష్మి, నాగశ్రీ శిక్షణలో విద్యార్థులు చేసిన కృష్ణుడు గోపికల నృత్యాలు, ఉట్టి కొట్టడం, చిన్ని కృష్ణుల అల్లరి వంటి రూపకాలు అందర్నీ అలరించాయి. కృష్ణతత్వంను అందరికీ అర్థమయ్యే రీతిలో విద్యార్థుల రోల్ ప్లే చక్కగా చేశారు. ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
శ్రీకాకుళం జిల్లా అంతటా మరియు విజయనగరంలో ఎస్.కోట, జామి, గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, ఎల్.కోట, రాజాం.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# ఇసుక రవాణాకు వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**జిల్లాలో డిటీసీ ద్వారా ఇసుక రవాణా కోసం అనుమతి పొందిన 134 వాహనాలు**

**ఇతర జిల్లాల వాహనాల పేర్లు రిజిస్ట్రేషన్ ఆయా జిల్లాల్లో తప్పనిసరి.....**

**ఇక్కడ కూడా వారి ఐచ్ఛికత మేరకు రిజిస్ట్రేషన్ చేపట్టాలి.....**

**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ఉచిత ఇసుక రవాణా చార్జీలు వసూలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించిన ధరలను అనుసరించి స్లాట్ నమోదు చేసే సమయంలో రవాణా చార్జీలను వసూళ్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆర్డీఓ కొవ్వూరు, రాజమహేంద్రవరం, మైన్స్ , ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయ ఎస్డిసి, నిడదవోలు, పెరవలి తహసీల్దార్లు లతో వీడియో కాన్ఫరెన్స్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మైన్స్ ఏడి ఎమ్.సుబ్రహ్మణ్యం, డిటిసి కేవి కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఈ ఈ ఎస్బివి రెడ్డి లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉచిత ఇసుక రవాణా చేసే విధానం లో అధిక చార్జీలు వసూలును నియంత్రించే క్రమంలో జిల్లాలో ఇసుక రవాణ చేసే వాహనాలను గుర్తించి. ధ్రువీకరణ చేసే అధికారం జిల్లా రవాణా అధికారులదే అన్నారు. వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలను అనుమతించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 134 లారీలు జిల్లాలో వాటి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఆవిధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి జాబితాను ఆయా ఇసుక రీచ్ వద్ద, బుకింగ్ పాయింట్ వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు, అదే విధంగా ఆయా వాహనాల నుంచి వసూలు చెయ్యాల్సిన రవాణా ఛార్జీలు కూడా నిర్ధారించిన ధరల పట్టిక ఇవ్వడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల వివరాలుతో కూడిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి వస్తున్న వాహనలకి చెంది ఆయా జిల్లాల్లో నిర్దేశించిన ధరల పట్టిక అధారంగా, అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల జాబితా ఆధారంగా వాటిని అనుమతించడం, ఆమేరకు రవాణా ఛార్జీలు చెల్లింపులు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ కూడా వారి ఐచ్ఛికత మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల నుంచి, జిల్లాలో నిర్దేశించిన రవాణా ఛార్జీలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.

## మెగా ఆటో ఎక్స్పో -2024కు విశేష స్పందన



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24(ఆంధ్రపత్రిక):** స్థానిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో శని, ఆదివారం రెండురోజుల పాటు టూ వీలర్స్, కార్లు మెగా ఆటో ఎక్స్పో -2024కు విశేష స్పందన లభించింది. ఈ ఎక్స్‌పోను శనివారం ఉదయం వైకాపా రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ, వాహన చోదకుల రక్షణ, భద్రతపై అవగాహన, టూ వీలర్స్, కార్లను సరళమైన రీతిలో అందుబాటులోకి తీసుకురావడం, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాహన చోదకంపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలను ఆధారం చేసుకుని ఈ ఆటో ఎక్స్‌పోను ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ చాలా ముఖ్యమని, అదే విధంగా టూ వీలర్స్‌కు హెల్మెట్ ధరించాల్సిన అవసరం లేదని అటువంటి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ వాహనాలను నడపాల్సిన అవసరం ఉందని, ఇదొక సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరి రాధిక, మెగా ఎక్స్‌పో నిర్వాహకులు శివ, తీగల రాజా, వెంకట్ తో పాటు వివిధ కార్ల కంపెనీల డీలర్లు నిర్వహించారు.

## పిహెచ్‌డి ప్రధానం

**ఆగిరిపల్లి.ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల యందు ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న తమ్మిశెట్టి అశోక్‌కు విట్ ఏపీ యూనివర్సిటీ అమరావతి వారిచే పీహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేయబడింది. విట్ యూనివర్సిటీ ఈసీఈ విభాగం ఆచార్యులు చందన్ కుమార్ పాండే పర్యవేక్షణలో సమ్ నోవెల్ స్ట్రక్చర్ ఆఫ్ టనల్ ఫెట్ ఫర్ ఫోటో డిటెక్షన్ అండ్ డిజిటల్ సర్క్యూట్ అప్లికేషన్స్ సిమిలేషన్ అండ్ మోడలింగ్ అనే అంశంపై పరిశోధన గావించారు తన పరిశోధనా కాలంలో తమ్మిటి శెట్టి అశోక్ ఏడు పరిశోధన పత్రాలను వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించారు. ఈ అవార్డు పొందడంపై కళాశాల చైర్మన్ ఆర్ వెంకట్రావు, ప్రిన్సిపాల్ నాగ భాస్కర్, డైరెక్టర్ జి.సాంబశివరావు, జి.రోశయ్య, బి.వెంకటేశ్వరరావు మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందించారు.




## చాతుర్మాస్య వ్రతమునకు పట్నాల నాగేంద్ర పది బస్తాల బియ్యం



**గోకవరం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** గోకవరం గీతామందిరము నందు సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చాతుర్మాస్య వ్రతంలో భాగంగా నాలుగు నెలలపాటు నిర్విరామంగా జరుగుతున్న అన్నదాన కార్యక్రమమునకు గోకవరం వాస్తవ్యులు శ్రీలక్ష్మీసాయి జ్యువెలర్స్ అధినేత పట్నాల నాగేంద్ర వారి మాతృమూర్తి స్వర్గీయ పట్నాల పద్మావతి జ్ఞాపకార్థం పది బస్తాల బియ్యం శనివారం అందజేసినారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా, ఉపాధ్యక్షులు అక్షింతల రాజా, ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ, సమితి నిర్వహిస్తున్న అనేక ధార్మిక సామాజిక కార్యక్రమాలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తున్న మహాదాత చిరంజీవి నాగేంద్రకు సమితి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరంగపట్నం సొసైటీ మాజీ సీఈవో మలిరెడ్డి మృతి



**కోరుకొండ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం సొసైటీ సీఈఓగా గతంలో బాధ్యతలు నిర్వర్తించిన మలిరెడ్డి శ్రీనివాసరావు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సమాచారాన్ని బట్టి తెలిసింది. హైదరాబాదు నుండి తిరిగి వస్తుండగా, కోదాడ సమీపంలో బస్సు ఢీకొనడంతో శ్రీనివాసరావు మృతి చెందినట్లుఆయన బంధువులు తెలిపారు. శ్రీనివాసరావు మృతికి కోరుకొండ, గోకవరం మండలాలకు చెందిన పలువురు సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన అయినవిల్లి జనసేన అధ్యక్షుడు



**అయినవిల్లి, ఆగస్టు 23 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వానపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు బయలుదేరు సమయంలో అయినవిల్లి టిడిడి కళ్యాణం మండపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసిన అయినవిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు, అయినవిల్లి గ్రామం ఉప సర్పంచ్ పోలిశెట్టి రాజేష్,, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, తెలుగుదేశం పార్టీ అయినవిల్లి మండలం అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసరావు తదితరులు స్వాగతం పలికినారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




**అగిరిపల్లి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సగ్గూరు పీహెసి వైద్యాధికారిని డాక్టర్ సంధ్యా ప్రియ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యాప్రియ మాట్లాడుతూ క్యాంపుకు వచ్చిన వారికి బిపి ,షుగర్, జ్వరాల వారికి తగిన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి వారికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన తెలియజేశామని తెలియజేశారు. ఈ శిబిరంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు




**తిరువూరు ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** కోకిలంపాడు గ్రామ సచివాలయం నందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థల వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో శనివారంగ్రామ సచివాలయం నందు మీకు తెలుసా అనే కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి అనేది ప్రధానంగా నాలుగు మార్గాల ద్వారా వస్తుందనిఅందులో సురక్షితం కానీ లైంగిక సంబంధాల ద్వారానే వ్యాప్తి చెందుతుందని తరువాత సుఖ వ్యాధుల నివారణ గూర్చి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవి లక్ష్మి మరియు ఎంపీపీ భారతి మరియు ఏఎన్ఎం చిట్టెమ్మ గారు మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీం లింకు వర్కర్ సరిత గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్‌పీ గ్యాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలపై ఎంపీ పురందేశ్వరికి వినతి పత్రం

**గోకవరం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** గోకవరం మండల పరిధిలో ఉన్న హెచ్పీసీఎల్ రాజమండ్రి ఎల్పిజి ప్లాంట్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ ఎదుర్కొంటున్నా పలు సమస్యలపై రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్పిజి ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి పి.నాని, మాట్లాడుతూ, గోకవరం పరిధిలో ఉన్న హెచ్పిసిఎల్ ఎల్పిజి ప్లాంట్ నందు 2008 నుంచి సుమారు 200 మంది పనిచేస్తున్నామని, హెచ్పీసీఎల్ మేనేజ్మెంట్ పై అనేక ధర్నాలు, ర్యాలీలు చేసి పబ్లిక్ హాలిడేస్ ఓవర్ టైం డ్యూటీ పిఎఫ్ ఈఎస్ఐ లీవ్ బోనస్‌లు మొదలైనవి సాధించుకున్నామన్నారు. అయితే 2021 వరకు అవన్నీ కొనసాగాయని, ఆ తర్వాత నుండి అవి అమలు కాకుండా మేనేజ్మెంట్ వేతనంతో కూడిన సెలవు దినాలు ఇవ్వడం లేదని, కొంతమందికి పిఎఫ్ ఈఎస్ఐ లేకుండా పనిచేయించుకుంటున్నారని తెలిపారు. ప్రతి నెల జీతాలు సమయానికి అందించడం లేదన్నారు. సమస్యలు తెలపడానికి కూడా వర్కర్లుకు ప్లాంట్ మేనేజర్ అనుమతి ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలను పరిష్కరిం చాలని రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి వినతి పత్రం అందించామన్నారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. తొందర్లోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ పురందేశ్వరి హామీ ఇచ్చారన్నారు.

# ఎ.కొండూరు మండలంలో ఆగని కిడ్నీ మరణాలు

**ఎన్టీఆర్ జిల్లాలో విస్తరిస్తున్న విష జ్వరాలు, పట్టించుకోని ప్రభుత్వం**

**15 రోజుల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తాం**

**కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధర్వంలో ధర్నా**



**ఎ.కొండూరు ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు 15 రోజుల్లో పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి. కృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఎ.కొండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద కిడ్నీ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ పేషంట్లతో కలిసి మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లలో జిల్లాలో కిడ్నీ వ్యాధితో వెయ్యి మంది మృతి చెందారని,నేటికీ 2 వేల మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని,110 మందికి పైగా డయాలసిస్ చేయించుకుంటున్నారని తెలిపారు.ఎ.కొండూరు మండలంలో గిరిజన, దళిత, బలహీన వర్గాలు, పేదవారు కిడ్నీ వ్యాధి బారిన పడ్డారని, 2024 సంవత్సరంలోనే 63 మంది మృతి చెందారని పేర్కొన్నారు. ఇవి కిడ్నీ మరణాలు కాదని,ప్రభుత్వ హత్యలు అని అన్నారు.తెలుగుదేశం, వైసిపి ప్రజా ప్రతినిధులు ,నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం కాదని కిడ్నీ వ్యాధి నుండి ప్రజలను రక్షించాలని హితవు పలికారు. తిరువూరు నియోజకవర్గం మరో ఉద్దానంగా మారిందని రోజురోజుకీ రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల ప్రాణాలను ప్రభుత్వం కాపాడాలని,యువత భవిష్యత్తును పరిరక్షించాలని,ప్రతినెలా కిడ్నీ రోగులు మందులు, వైద్యం ఇతర అవసరాలకు ప్రతి నెలా పదివేలు ఖర్చు పెడుతున్నారన్నారు. సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు జిల్లాలో కిడ్నీ బాధితులు అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుని ఖర్చు పెడుతున్నారన్నారు.గిరిజన తండాల్లో 20 నుండి 30శాతం వరకు ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడ్డారన్నారు.ఎంతోమంది అవగాహన లేక, భయంతో డయాలసిస్ చేయించుకోవటం లేదని డబ్బు లేక మందులు వాడటం లేదని,వైద్యం చేయించుకోవడం లేదన్నారు.కిడ్నీ వ్యాధికి తోడు ఈ మండలాల్లో విష జ్వరాలు, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు బాధపడుతు న్నారన్నారు. అత్యధిక గ్రామాల్లో 30శాతం వరకు ప్రజలు జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రతి ఇంట్లోనూ జ్వర పీడితులు ఉన్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ప్రజారోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. గతంలోని వైసీపీ ప్రభుత్వం కృష్ణానది జలాలు అందించే నీటి పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని,నేటికీ అది నత్తనడకన సాగుతోందని, బిల్లులు చెల్లించకపోవడంతో పనులు వేగవంతంగా సాగటం లేదన్నారు.ట్యాంకర్ల ద్వారా తండాల ప్రజలకు తాగు నీరు అరకొరగానే అందుతున్నాయని, కొన్ని గ్రామాల్లో వారానికి ఒకసారి నీరు అందిస్తున్నారన్నారు. ప్రజలు తాగే నీటిలో ఫ్లోరైడ్, సిలికా ఇతర ప్రమాదకర పదార్థాలు నీటిలో ఉండటం, ఇతర కారణాలతో కిడ్నీ వ్యాధి విస్తరిస్తుందన్నారు ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఆ నీరే దిక్కు అవుతుందని,ఎ.కొండూరు మండలంలో 100కు పైగా మద్యం బెల్ట్ షాపులు ఉన్నాయని,రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయని,మద్యం విచ్చలవిడిగా లభిస్తోంది కానీ తాగటానికి మంచినీరు మాత్రం దొరకటం లేదన్నారు.డయాలసిస్ రోగులకు ఇస్తున్న పదివేలరూపాయల పెన్షన్ సరిపోవటం లేదని ఇతర కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి సహాయం అందటం లేదని,వైద్యం, మందుల కొరకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నా రన్నారు. గత 6 నెలల నుండి కొత్తగా డయాలసిస్ చేయించుకుంటు న్న రోగులకు పెన్షన్ల మంజూరు కావడం లేదని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కిడ్నీ వ్యాధి బారి నుండి ప్రజలను రక్షించాలని,ప్రజల ప్రాణాలను కాపాడాలని,ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.ఎ.కొండూరు మండలంలో కిడ్నీ సమస్యను అధ్యయనం చేయటానికి నిపుణులతో ప్రత్యేక బృందా న్ని ఏర్పాటు చేయాలని,తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాల న్నారు.కృష్ణా నది మంచినీటి పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేసి వేగవంతంగా పనులు పూర్తి చేసి, స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్నారు. డయాలసిస్ రోగులకు పెన్షన్ 20వేలరూపాయలకు పెంచాలని,కిడ్నీ రోగులందరికీ నాణ్యమైన మందులు ఉచితంగా అందించి 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాల ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ తక్షణమే కిడ్నీ వ్యాధిని అరికట్టటానికి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించాలని,అఖిలపక్ష సమావేశం జరపాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఆశయ్య నాయక్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ బాబురా వు, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆశయ్య మాట్లాడుతూ నాపరిధిలో ఉన్న సమస్యలును వెంటనే పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలును ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం పీహెచ్ లో డయాలసిస్ సెంటర్ ను సందర్శించి కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి ఆంజనేయులు, ఎన్. సి.హెచ్ శ్రీనివాసరావు, ఎం.నాగేంద్రప్రసాద్, కె.కళ్యాణ్, ఎ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి. వెంకటేశ్వరరావు, సిపిఎం గంపలగూడెం మండల కార్యదర్శి గువ్వల.సీతా రెడ్డి, విస్సన్నపేట మండల కార్యదర్శి వి.నాగరాజు, తిరువూరు రూరల్ మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, మైలవరం సిపిఎం నాయకులు సి.హెచ్ సుధాకర్, ఇబ్రహీంపట్నం సిపిఎం నాయకులు ఎం.మహేష్, సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, సిపిఎం నాయకులు పానెం ఆనందరావు, ఎస్ రామకృష్ణారెడ్డి, జమలమ్మ,ఆళ్ళ అమ్మిరెడ్డి, పంబి.వెంకటేశ్వరరావు, జ్ఞానరత్నం, ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ నాయక్, వివిధ గ్రామాల నుండి కిడ్నీ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీల ద్వారంపూడి జైలుకి వెళ్లడం ఖాయం

**- టీడీపీ నేతలు వెల్లడి**




**కాకినాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ప్రశాంత కాకినాడ నగరంలో అక్రమాలు, అన్యాయాలు, భూ కబ్జాలు, దోపిడీలు చేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి త్వరలోనే జైలుకి వెళ్ళడం ఖాయమని కాకినాడ సిటీకి చెందిన టీడీపీ నేతలు తెలిపారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అరాచకాలు చేయడంతో పాటు దొంగ బియ్యం అక్రమ ఎగుమతి, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వ్యాపారాలను చేసి ప్రోత్సహించి ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేశారంటూ వారు ద్వారంపూడిపై ధ్వజమెత్తారు. శనివారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీలు విలేకరులతో సమావేశం నిర్వహించి ద్వారంపూడి నాలుగు రోజుల క్రితం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), టీడీపీ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతూ రాసిన లేఖపై వారు స్పందించారు. ఈ సందర్భంగా వీరు, రమేష్, బాలాజీలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు వైకాపా పాలనలో ద్వారంపూడి కాకినాడను పోర్టును ఎన్నో అక్రమాలకు కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాలను కొనసాగించేవారున్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత దొంగ బియ్యం ఇతర మాదకద్రవ్యాలు ఎగుమతి కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో అతను గగ్గోలు పెడుతున్నారని చెప్పారు కాకినాడ పోర్టులో అక్రమ రవాణా జరగకుండా తాము చెక్ పోస్ట్ చేయగా, కార్యక్రమాలు పోర్టులో చురుగ్గా సాగేందుకు మరో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోర్టు పేరు ప్రఖ్యాతలు పెంచుతామన్నారు. పోర్టులో కార్మికులకు నష్టం జరుగుతుందంటూ ద్వారంపూడి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. త్వరలోనే ద్వారంపూడి అతను అరాచకాలను బహిర్గతం పరుస్తామన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమ కార్యకర్తల ఇళ్లను కూల్చారని, టీడీపీ జిల్లా కార్యాలయంపై దాడి చేశారని, జన సైనికులను రాళ్లతో కొట్టించారని చెప్పారు. నాడు ద్వారంపూడి చేసిన అక్రమాలను ఆరోపించామని నేడు వాటిని ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తమ నేత కొండబాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి వారిపై నోటు దురుసుగాను, వ్యక్తిగతంగా విమర్శించిన ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టమని చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నో అక్రమాలు చేసిన ద్వారంపూడి అతని అనుచరులను కాకినాడలో గుడ్డలు విప్పించే పరిస్థితి వస్తుందని వీరు, రమేష్, బాలాజీలు చెప్పారు. గడచిన 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వ నాశనం చేసిన వైసీపీ, జగన్ ప్రభుత్వం వారి నాయకులు మూడు నెలల పాలన పూర్తి కాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటంటూ వీరు, రమేష్, బాలాజీలు హేళన చేశారు.

## ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

- మండల వ్యవసాయ అధికారిణి రూప



**రావికమతం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రూప కోరారు. మండలంలో దొండ పూడి రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని పంట నమోదు కార్యక్రమం చేయించు కోవడం వలన లాభాలు గూర్చి వివరించారు. అలాగే ప్రభుత్వం నుంచి ఎటువంటి పంట నష్టం నిధులు విడుదలైన నేరుగా రైతు ఖాతాలో పడేందుకు పంట నమోదు ఉపయోగంగా ఉంటుందన్నారు.

## కంపెనీలో కార్మికులకు భద్రత కరువైంది

ఫార్మా ప్రమాదంలో క్షతగాత్రులను పరామర్శించిన అఖిలపక్ష కార్మిక సంఘాలు నేతలు



**అనకాపల్లి ఆగస్ట్ 24 (ఆంధ్రపత్రిక):**అచ్చుతాపురం ఎసెన్షియ ఫార్మా ప్రమాదంలో గాయాలతో అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఈరోజు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు ,ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పాండా, ఐఎఫ్టియు నాయకులు మల్లయ్య అనకాపల్లి జిల్లా సిఐటియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి .కోటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దొరబాబు, పి .సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో బాధితులను పరామర్శించి ప్రమాదం జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనకాపల్లి సిఐటియు ఆఫీస్ వద్ద పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాబ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమలకు వేగవంతంగా అనుమతులు మంజూరు చేస్తున్నారని. కార్మికుల ప్రాణాలను రక్షణ కల్పించాల్సిన బాధ్యత మరిచారని, సేఫ్టీ ఆడిట్ నిర్వహించడం లేదని, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కంపెనీలు సేఫ్టీ ఆడిట్లో నిర్వహించకుండా జీవో నెంబర్ 62 ని విడుదల చేశారని దీనితో పరిశ్రమల తనిఖీ అధికారులు కంపెనీలు,కార్మిక శాఖ అధికారులు గాని తనిఖీలకు రావడంలేదని, అచ్యుతాపురం ఎస్ఎన్సి పరిశ్రమలో సేఫ్టీ అధికారి లేదని ప్రాథమిక విచారణలో తెలిపారని ఈ ప్రమాదం యాజమాన్య నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని. ఇంత ప్రమాదం జరిగిన కనీసం యాజమాన్యం బాధితులను పరామర్శించడం కూడా లేదని.ప్రతి ఆరు నెలలకి సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ప్రమాదాలు అరికట్టడానికి తగిన చర్యలు చేపట్టాలని, అచ్యుతాపురంలో ఈ ఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టలని , ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజలను కదిలించే ఆందోళన చేస్తామని నాయకులు తెలియజేశారు. ఫార్మా కంపెనీలు వెదజల్లుతున్న కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉండలేని పరిస్థితుల్లో ఉన్నారని వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతులు ఈరోజు ఇబ్బందులు పడుతున్నారని కావున భవిష్యత్తు కార్మికుల్ని ప్రజల్ని కదిలించి ఉద్యమాలు చేస్తామని అన్నారు.

## కార్మికుల భద్రత తీసుకొని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు



**అనకాపల్లి. ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**అచ్యుతాపురం ఎసెన్షియ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద క్షతగాత్రులను అనకాపల్లి ఉషా ప్రేమ ఆసుపత్రిలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు నాయకులు పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్ను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రమాదం జరిగిన తీరును వారి కుటుంబ పరిస్థితులను నాయకులు అడిగి ఓదార్చారు. ఏ సమయంలోనైనా ఎటువంటి సహాయ సహకారాలు అయినా అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు బాధితులకు అందించడానికి సిద్ధంగా ఉంటాయని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్షి ట్రేడ్ యూనియన్ నాయకులు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులు గణేష్ పాండా, కొండయ్య తదితరులు మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ఇప్పటికైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కార్మికుల రక్షణ, భద్రత కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలకు తనిఖీలు నిర్వహించకుండా ఉండటానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 62 ను వెంటనే ఉపసంహరించుకొని రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్,చలపతి, ఏఐటీయుసీ నాయకులు దొరబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌కు కాసులు... అధికారులకు పీసీలు?

### రోడ్ల మరమ్మత్తులు వల్ల జరిగేదిదేగా!

### సోంపురం-ఎస్ కోట రోడ్డులో అదే పనిగా మరమ్మత్తులు

### ఆక్షేపిస్తున్న నిరంతర ప్రయాణికులు



**వేపాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**రోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించే అధికారుల్లో లోపిస్తున్న చిత్తశుద్ధి కారణంగా అనతి కాలంలోనే వేసిన రోడ్లు తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయి.దాంతో అధికారులకు పీసీలు అందుతున్నాయి లేదో తెలియదు గానీ కాంట్రాక్టర్ కు మాత్రం కాసులు కురిపిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినపుడు అదికారులు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తే పదే పదే మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం లేదు. ప్రజాధనం కూడా వృధా అవదు. ఈమాత్రం చిన్న లాజిక్ అటు అధికారులకు ఇటు కాంట్రాక్టర్లకు తెలిసినా కాసుల కక్కుర్తితో కళ్ళు మూసుకుని ప్రజాధనాన్ని దోచుకుంటున్నారనడంలో సందేహం లేదు.అందుకు ఉదాహరణగా మండలంలోని సోంపురం జంక్షన్ నుంచి ఎస్.కోట వరకూ వెళ్లే రోడ్డును పేర్కొనవచ్చు.పూర్వం వేసిన సిమెంట్ రోడ్డు అభివృద్ధిలో భాగంగా తారు రోడ్డు వేసిన సంగతి అందరికీ తెలిసిందే.ఆ తారు రోడ్డు తరచూ మరమ్మత్తులకు గురికావడం దానిని కాంట్రాక్టర్ మరమ్మత్తులు చేపట్టడం తరచూ మనం చూస్తూనే ఉన్నాం.అయితే ఇక్కడ లాజిక్ ఏమిటంటే రోడ్డు వేసే కాంట్రాక్టర్ పర్యవేక్షించే అదికారులు తోడు దొంగలు కావడం వల్ల ఏడాదిలో అనేక సార్లు రోడ్డు పాడవడం మరమ్మత్తులు చేపట్టడం షరా మామూలుగా మారింది.తారు రోడ్డు క్రింద భాగంలో గల సీసీ రోడ్డును బాగా రఫ్ చేసి పైన తారు రోడ్డు వేస్తే కొంతకాలం రోడ్డు మనుగడ సాగించే అవకాశం ఉంటుంది.కానీ తోడు దొంగలు తమ చేతి వాటాన్ని చూపెడుతుండడంతో భారీ వాహనాలు తిరగడం తరచూ రోడ్డు మరమ్మత్తులకు గురికావడం పరిపాటిగా మారింది. దాంతో మండలంలోని బొద్దాం -ఎస్.కోట దరి కొత్తూరు గ్రామాల మధ్య ఇటీవలే మరమ్మత్తులు చేపట్టగా కాంట్రాక్టర్ చేతి వాటం అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక చోట్ల చేపట్టిన మరమ్మత్తులు మళ్ళీ యధాస్థితికి చేరుకోవడం సిగ్గుచేటని చెప్పుకోవచ్చు.

## కౌముది పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

అలరించిన చిన్నారుల సత్యభామ, శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు



**వేపాడ, ఆగస్టు, 24 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గ కేంద్రంలోని శృంగవరపు కోట పట్టణంలో గల మొహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణ, సత్యబామ, గోపికల వేషధారణలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమి రోజు కంసుడి చెరసాలలో దేవకీ, వాసుదేవులకు ఎనిమిదో సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడని, కృష్ణుని పుట్టినరోజు సందర్భంగా కృష్ణాష్టమి జరుపుకుంటామని పిల్లలకు చక్కని వివరణ ఇచ్చారు. చివరగా ఎత్తుగా ఉట్లుకట్టగా చిన్ని కృష్ణ వేషధారణలోని విద్యార్థులు ఉట్టుకొట్టే కార్యక్రమంలో అందరూ సంతోషంగా పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేశారు.

## నారాయణ పాఠశాలలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**వేపాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** శృంగవరపుకోట పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం ఉదయం ఈ-ఛాంప్స్ విభాగంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి.కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా విద్యార్థులు రాధా, కృష్ణుడు, గోపిక, యశోదా, నందుడు, వేషధారణలో వచ్చి ఉట్టిని కొట్టి,నృత్యాలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఏజీఎం శివరాం,రీజనల్ ఇన్చార్జ్ రవికుమార్,పాఠశాల ప్రిన్సిపాల్ బిఎన్ఎస్ ప్రసాద్,ఈ-ఛాంప్స్ కో-ఆర్డినేటర్ పి.నాజినీ, ఈ - కిడ్స్ కోఆర్డినేటర్ గ్రేసీ,పాఠశాల ఏ.జీ.ఎం శ్రీనివాసరావు,పాఠశాల డీన్ జగదీశ్, ఈ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.యన్.ఆర్ లక్ష్మి, ఈ -కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ రోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

## అబద్ధాలు, అసత్యాలకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్




**అనకాపల్లి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**అబద్ధాలు జన్మ నక్షత్రంగా పుట్టిన జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ శాసన మండల సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్యుతాపురంలో సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాల అండగా నిలబడితే నిస్సిగ్గుగా జగన్ రెడ్డి దుష్ప్రచారాలను చేస్తున్నాడని ధ్వజమెత్తారు. 31 కోట్లు బాధితులకు అందిస్తున్న పరిహారంపై కూడా దిగజారి చేస్తున్న జగన్ రెడ్డిని ప్రజల క్షమించరని ఒక ప్రకటనలో జగదీష్ అన్నారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించి అన్ని విధాల ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని అనకాపల్లిలో జగన్ రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం అని, నష్టపోయిన ప్రజలకు లబ్ధి చేకూర్చడం జగన్‌కి ఇష్టం లేదా? జగన్ అబద్ధాలకు అంతే లేకుండా పోతుంది. సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం అంబులెన్స్‌లో వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడుతారు? మీ అబద్ధాలు నమ్మబోమని ముఖం మీద కొట్టినట్లుగా చెప్పిన జనం 11 సీట్లకే పరిమితం చేసిన జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు.విశాఖ ఎల్జి పాలిమర్స్ లో ప్రమాదం జరిగినప్పుడు బాధితులు అందరికీ పరిహారం ఇచ్చి వైసిపి ప్రభుత్వం ఆదుకొందని జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తిస్థాయిలో ఇప్పటికీ అందలేదని, దుర్ఘటన జరిగిన తర్వాత 15 రోజుల వ్యవదిలో చనిపోయిన ముగ్గురికి ఒక లక్ష పరిహారంతో సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలంటూ నిరసన తెలియజేసిన 30 మందిపై ఆనాడు గోపాలపట్నం స్టేషన్లో కేసు పెట్టింది జగన్ రెడ్డి కాదా? అని జగదీష్ ప్రశ్నించారు.

ప్రస్తుతం సంఘటన జరిగిన తర్వాత ఏ జిల్లాకు ఆ జిల్లా అధికారులు వెళ్లి నష్టపరిహారం అందజేశారని కావాలనే జగన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం శవరాజకీయా లు మొదలు పెట్టారని జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ కార్యదర్శి కొట్నీ రామకృష్ణ దొర, అనకాపల్లి జిల్లా నోబెల్ టీచర్స్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ, మళ్ల శివన్నారాయణ,దులం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు లేదు

- మీడియా కోఆర్డినేటర్ కొనతాల వెంకట్రావు




**అనకాపల్లి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**పాలిమర్స్ ప్రమాదంలో చనిపోయిన వారికి తక్షణమే కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చామని నిన్న అనకాపల్లి వచ్చిన జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని తెలుగుదేశం అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ప్రమాద జరిగిన తర్వాత జగన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో విశాఖపట్నం విమానాశ్రయంలో ఎల్జి పాలిమర్స్ యాజమాన్యంతో విశాఖ ఎయిర్పోర్టులో వారితో సమాసమై 146 కోట్లు ఒప్పందం కుదుర్చుకొని బాధితులకు కోటి రూపాయలు ప్రకటించి తిరిగి తాడేపల్లికి చేరుకున్నారే తప్ప, ఆనాడు బాధితులను కనీసం చనిపోయిన వారి గాని, ప్రమాదంలో గాయపడిన వారు గాని, చూడకుండానే వెళ్లిపోయిన జగన్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని వెంకటరావు ప్రశ్నించారు. అధికారంలో ఉన్న అబద్ధాలే చెప్పారు, ప్రజలు చిత్కరించిన, ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా అబద్ధాలు తప్పుడు ప్రచారాల్ని నమ్ముకున్నారని వెంకటరావు అన్నారు. నిన్న జగన్ రెడ్డి అనకాపల్లిలో మాట్లాడుతూఎల్జి పాలిమర్స్ ప్రమాద సమయములో క్షణాల్లో అంబులెన్స్ వెల్లాయని, తన పార్టీ కార్యకర్తలు బాధితులను ఆదుకున్నారని, అచ్యుతాపురం సేజ్ ప్రమాదం జరిగిన సమయంలో అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు వెళ్లలేదని జగన్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే నవ్వొస్తుందని, అతని తీరు దెయ్యాలు వేదాలను వల్లించిన రీతిలో ఉందని వెంకటరావు ఎద్దేవా చేశారు. ఇప్పటికీ ఎల్జి పాలిమర్స్ లో గాయపడ్డ బాధితులకు చర్మవ్యాధులు, శ్వాసకోస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా వారు మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ఆ గ్రామం వెళ్లి ఏనాడు చూడలేదని ఇటువంటి వారికి రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదని వెంకటరావు అన్నారు. పరవాడలో ఫార్మసీ జరిగిన ప్రమాదాలు గురించి గానీ, అచ్యుతాపురం సేజ్ లో జరిగిన ప్రమాదా లు గురించి గానీ థర్డ్ పార్టీ సేఫ్టీ విచారణకు ఆదేశించిందని,ఆనాడు ప్రభుత్వంకి 2023లో రిపోర్టు ఇచ్చినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఆనాడే అచ్యుతాపురం పరిశ్రమల తనిఖీ చేసినప్పుడు పైపులైను మార్చాలని ఎసెన్షియ కంపెనీకి సూచన చేసినప్పటికీ పరిశ్రమల మంత్రి, అధికారులు, కంపెనీలు దగ్గర మామూలు తీసుకోవడం వల్లే వాటిపై చర్యలు తీసుకోకపోవడం ఈనాడు ఎసెన్షియ కంపెనీలో జరిగిన ప్రమాదానికి జగన్ రెడ్డి బాధ్యత వహించవలసి ఉంటుందని వెంకటరావు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి జిల్లా వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దాన గుణం చాటుకున్న దాతలు

80 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

దాతలను అభినందించిన ఎంఈఓ బాల భాస్కరరావు



**వేపాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన కొంతమంది దాతలు విద్యా సామగ్రిని వితరణ గావించి వారి దాన గుణాన్ని చాటుకున్నారు. పాఠశాలలోని 9,10 తరగతి చదువుతున్న 41మంది విద్యార్థిని,విద్యార్థులకు గ్రామానికి చెందిన నవుడు జ్యోతి (వివోఏ)జామెట్రీ బాక్సులను వితరణ గావించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు.అదేవిధంగా గ్రామానికి చెందిన తొండవరపు రమణ(బండీలు) కుమారుడు తొండవరపు సురేష్ పాఠశాలలోని 3,4,5 తరగతులకు చెందిన 39మంది విద్యార్థిని,విద్యార్థులకు డైరీలను అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.దాతలు సమకూర్చిన జామెంట్రీ బాక్సులు, డైరీలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.విద్యా సామగ్రిని సమకూర్చిన దాతలకు విద్యార్థులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిదంగా ఎంఈఓ దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాల భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులను సాధించి, పాఠశాలలోని విద్యార్థులంతా ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులై ఇటు పాఠశాలకు అటు గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని వారికి పలు సూచనలు,సలహాలతో పాటు మెలుకువలను నేర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,సీఆర్పీలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ చేయాలి

ఎసెన్షియ యాజమాన్యాన్నీ వెంటనే అరెస్టు చేయాలి




**అనకాపల్లి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం ఎసెన్సీయ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో కంపెనీ యాజమాన్యంపై ప్రభుత్వం చిన్న సెక్షన్లతో కేసు నమోదు చేశారని. ఈ సెక్షన్‌లో ఐదు సంవత్సరాలకు మించి శిక్ష పడవని. 17 మంది మృతికి కారణమైన కంపెనీ యాజమాన్యంపై కఠినమైన శిక్షలు విధించాలని. ఫార్మా కంపెనీలో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ఈరోజు అనకాపల్లిలో మార్కెట్ వద్ద నిరసన తెలియజేసింది. కంపెనీ నుండి రాష్ట్ర ప్రభుత్వం సిఎస్ఆర్ ఫండ్స్ ని తరలించుకొని ఇతర పనులకు ఉపయోగిస్తుందని ఆ డబ్బులతో అచ్యుతాపురంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తే కార్మికులకు ఎంతో ఉపయోగం ఉంటాదని. ప్రమాదాలు జరిగినప్పుడు విశాఖపట్నం తీసుకెల్లేలోగా కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని.ఈఎస్ఐ ద్వారా కంపెనీలు కార్మికులు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని ఈఎస్ఐ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని. ప్రతి పరిశ్రమలో ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ ఆడిట్ నిర్వహించి థర్డ్ పార్టీ ఆడిట్ కూడా చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం తనిఖీలు చేస్తే పరిశ్రమలు రావని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని. ఇది సరైన పద్ధతి కాదని ప్రజలు కార్మికుల ఓట్లతో గెలుస్తున్న ప్రజా ప్రతినిధులు యాజమాన్యాల కొమ్ము కాయడం సరికాదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు అన్నారు ఈ కార్యక్రమంలో బి.రాజు, కళ్యాణం, రాము, తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.



- తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలపై ఈవో సమీక్ష
- ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు..
- రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు
- అక్టోబర్ 4న సీఎం పట్టు వస్త్రాలు సమర్పిస్తారు
- బ్రహ్మోత్సవాలకు అందుబాటులో అదనంగా 7 లక్షల లడ్డూలు
- బ్రహ్మోత్సవాల్లో దాతలకు గదులు కేటాయింపు రద్దుచేశాం
- అక్టోబర్ 8న గరుడ వాహనసేవ-ఈవో శ్యామలరావు

## అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల

# బ్రహ్మోత్సవాలు



**తిరుమల, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. అన్నివిభాగాల అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఈవో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఇఓ మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో అక్టోబరు 4న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.

### బ్రహ్మోత్సవాల ముఖ్యాంశాలు:

1.ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహనసేవ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతుంది. 2.భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేయడం జరిగింది. 3.సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడం జరుగుతుంది. 4.టిటిడి నిఘా, భద్రతా సిబ్బంది, మరియు జిల్లా పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు. 5.గరుడసేవకు ప్రత్యేకంగా అదనపు భద్రత. 6.నిత్యం కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షణ. 7.వార్షిక బ్రహ్మోత్సవాల దృష్ట్యా తిరుమల, తిరుపతిలలో పలు ఇంజినీరింగ్ పనులు చేస్తున్నాం. 8.భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు. 9.వాహనసేవలు వీక్షించేందుకు మాడ వీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు. 10.అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు కాటేజి దాతలకు గదుల కేటాయింపు ఉండదు. 11.తిరుమలలో గదుల లభ్యత తక్కువగా ఉన్నందున, తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నాం. 12.కల్యాణకట్ట, ఇతర మినీ కల్యాణకట్టలలో క్షురకులు నిరంత రాయంగా భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 13.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి, అదనపు సిబ్బంది ఏర్పాటు. 14.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కంపార్ట్ మెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు, అల్పాహారం వితరణ. 15.తిరుమలలోని అశ్వని ఆసుపత్రి, వైకుంఠం క్యూకాంప్లెక్సుల్లోని వైద్య కేంద్రాలు, డిస్పెన్సరీలతోపాటు పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, మొబైల్‌క్లినిక్, అంబులెన్సులు ఏర్పాటు. 16.4,000 మంది శ్రీవారి సేవకులు, తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు సేవలందిస్తారు. 17.శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా వాహనసేవల ప్రత్యక్ష ప్రసారం. 18.ఫొటో ఎగ్జిబిషన్, ఫలపుష్ప ప్రదర్శనశాల, ఆయుర్వేద, శిల్ప ప్రదర్శనశాలలు ఏర్పాటు. 19.టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఇతర ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి కళాబృందాలతో వాహనసేవల్లో ప్రదర్శనలు. 20.అక్టోబరు 8న గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకల రద్దు. 21.అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏర్పాటు. 22.జిల్లా, పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు చక్కటి సేవలం దించేందుకు టిటిడిలోని అన్ని విభాగాలు సిద్ధమవుతున్నాయని వివరించారు. అంతకుముందు ఇఓ ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్‌డిపిపి, ఉద్యానవనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఎఫ్‌ఏసి ఎవో బాలాజి, సిఈ నాగేశ్వరరావు, ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం పాల్గొన్నారు.

## తిరుపతి నగరపాలక సంస్థలో

# సీఐడీ సోదాలు

### టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణ



**తిరుపతి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**అభివృద్ధి పేరుతో ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన ఈ కుంభకోణంపై విచారణకు సీఐడీ రంగంలోకి దిగింది. సీఐడీ అధికారులు శనివారం పట్టణ ప్రణాళిక విభాగంలో దస్త్రాలను పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ పేరుతో అవినీతికి తెరలేపిన వైకాపా నేతలు.. రూ.వేల కోట్లు దోచుకున్నారని ఆరోపణలున్నాయి. అధికారులు దాదాపు రూ.2,500కోట్ల మేర టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. టీడీఆర్ బాండ్ల మాటున సాగిన అక్రమాలపై విచారణ నిర్వహించాలన్న తెదేపా నేత రవినాయుడు ఫిర్యాదుతో సీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

## సెజ్ ప్రమాద బాధితులకు

# వైసిపి ఆర్థిక సాయం

- చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ తరపున ఐదు లక్షలు..
- గాయపడిన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం..
- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడి
- దయచేసి హత్యా రాజకీయాలు ఆపండి‘
- ఘటన పైన నిజాయితీ పరంగా, ఎంక్వయిరీ చేయాలి



**విశాఖ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితుల కోసం వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయనున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ తరపున ఐదు లక్షలు ఇస్తున్నామని.. గాయపడిన వారికి లక్ష రూపాయలు సహాయం ఇవ్వాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎసెన్షియ ఫార్మా ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధితులను పరామర్శించారని తెలిపారు. యజమాని రావడం లేదని, చెప్పారు కాబట్టి ప్రజల తరపున జగన్మోహన్ రెడ్డి అలా మాట్లాడారన్నారు. యాజమాన్యం సహకరించలేదంటే ప్రభుత్వం అసమర్థతగా భావించాలంటారా.. ప్రమాదాలు జరగకుండా ఏం చేయాలి. ఎలా అరికట్టాలని ప్రభుత్వాలు ఆలోచన చేయాలన్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన, మాటలు పక్కన పెట్టి ఏవేవో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. నేను పరిశ్రమల శాఖ మినిస్టర్‌గా ఉన్నప్పుడే ఫార్మాసిటీ ఏర్పాటు చేశాం... సేఫ్టీ ఆడిట్ చేయలేదంటున్నారు. ఇప్పుడున్న సీఎస్ ఏ కదా గతంలో ఉన్న అధికారి.. చెప్పమనండి. జగన్మోహన్ రెడ్డి మాట్లాడినవి పక్కన పెట్టి ఏవేవో మాట్లాడుతున్నారు. జరిగిన ఘటనపైన ఎమ్మెల్యేలు గాని, మంత్రులు గాని వారి కుటుంబాలకి ఎప్పుడైనా చెప్పారా. ఎల్జి పాలిమర్స్ ఘటనపై, మంత్రులందరూ స్పందించారు పరామర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏం చేయ లేదని విమర్శలు చేస్తున్నారు. బాధ్యతగా గుర్తెరిగి వ్యవహరించాలి అప్పుడు విమర్శలు చేయాలి. కేజీహెచ్‌కు వెళ్లి డిమాండ్ చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి వచ్చారు. జిల్లా యంత్రాంగం మృతుల కుటుంబాల పట్ల సరిగా వ్యవహరించలేదు. పాలిమర్స్ ఘటనలో ప్రభుత్వం ముందు రూ.30 కోట్లు ఇచ్చి తర్వాత యాజమాన్యం నుంచి రికవరీ చేశారు. ఘటన పైన నిజాయితీ పరంగా, ఎంక్వయిరీ చేయాలి. బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని కోరాం. విమర్శలు ఆపండి బయట ప్రజలు అసహ్యించుకుంటున్నారు. కూనప్రసాద్ అనే వ్యక్తిపై దాడి చేసి చంపారు. దయచేసి హత్యా రాజకీయాలు ఆపండి‘ అంటూ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేశారు.

## సిఎం రోజువారి సమీక్షలతో

# గాడిలో పడుతున్న ఉచిత ఇసుక



### ఇబ్బందులకు సత్వర పరిష్కారం టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599

### బుకింగ్ ప్రక్రియను లోడింగ్ కేంద్రాల నుండి వేరు చేయటంతో సత్ ఫలితాలు

**విజయవాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోంది. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయుడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనుల శాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా, ఒక్కొక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11న మరింత మెరుగైన నూతన ఆన్ లైన్ విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా, ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కునే ఇబ్బందులను ఇమెయిల్-ఐడి: dmgapsandcomplaints@yahoo.com. టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాధు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు అయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని అన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య, అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్‌ను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబద్ధీకరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా, ఈ క్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు. సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చామన్నారు. ఇసుక బుకింగ్ కోసం అయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామని, వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు. ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను వారికి అందచేస్తామన్నారు. రీచ్‌లు, స్టాక్‌యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్‌లో డెలివరీ తేదీ, సమయం ఉంటుందని, రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, అయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్ యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబోమన్నారు. అయా ప్రాంతాలో పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు.

చెల్లుబాటు అయ్యే ఇన్‌వాయిస్‌లు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చామని, మరోవైపు స్టాక్‌యార్డ్‌లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణా ధరలు నిర్ణయించి వాటిని వినియోగదారులకు అందుబాటులో ఉంచుతామని, రిజిస్టర్డ్, వెరిఫై చేయబడిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయో గించుకునేలా చూస్తామని మీనా వెల్లడించారు. స్టాండర్డ్ చార్జీలకు మించి వసూలు చేసిన రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుకకు సంబంధించిన రోజువారి కార్యకలాపాలు, నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేలా ఆదేశాలు జారీ చేసామన్నారు. నిబంధనల ఉల్లంఘన, అక్రమ మైనింగ్, అదనపు రవాణా ఛార్జీల వసూలు వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి స్వయంగా స్పష్టం చేసారన్నారు.

## అన్నదాన భాగ్యం

# పూర్వ జన్మ సుకృతం

### మానవసేవను మించినది లేదు

### వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు



**విజయవాడ, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):** అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యులైయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి తాడేపల్లి లోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ వాసులు నన్నపనేని శివన్నారాయణ, అరుణ, దద్దనాల సూర్యనారాయణ రావు, అనిత దంపతుల ఇంట జరిగిన విజయేంద్ర, రమ్యతేజల వివాహ సందర్భంగా 10 టన్నుల కూరగాయలను విరాళంగా అందించారు. కూరగాయల వాహనానికి శనివారం ఢిల్లీరావు రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీ ఉండదన్నారు. మనం చేసే ప్రతి పని వెనుక భగవంతుని సహకారం ఉంటుందని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన కీర్తిశేషులు మండవ కుటుంబరావు వంటి వ్యక్తుల ఆశయాలను కొనసాగిస్తున్న మరడ నాగేంద్రను అభినందించారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. మానవ సేవచేస్తే మాదవ సేవ చేసినట్లేనన్నారు. జీవితం లో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి పిలుపు మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. ధార్మిక సేవలో పాల్గొనడం, కార్యక్రమాలు నిర్వహించడంలో ఉండే ఆనందం అంతులేని సంతోషాన్ని, మానసికంగా మన మనసుల్లో సానుకూలమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని శాస్త్రవేత్తలు సైతం వివిధ పరిశోధన ద్వారా గుర్తించారని తెలిపారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంతోషం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. శుభకార్యాలు నిర్వహించుకునే సమయంలో పెట్టే ఖర్చులో కొంత యిటువంటి అద్వితీయ వితరణకు సహాయం అందించాలన్నారు .అన్నదానానికి సహకరించిన దాతలు నారాయణరావు దంపతులు అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ సభ్యులు, పలువురు ధార్మిక, ఆధ్యాత్మికవాదులు పాల్గొన్నారు.



## మాచర్లకు రాని

# పిన్నెల్లి..

**అమరావతి, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిన్న నెల్లూరు సెంట్రల్ జైలు నుండి విడుదల అయ్యారు. ఎన్నికల పోలింగ్ సమయంలో మాచర్ల అసెంబ్లీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పిన్నెల్లి ధ్వంసం చేశారు. ఈ కారణంగా జూన్ 26న ఆయనను పోలీసులు అరెస్ట్ చేసారు. కానీ పిన్నెల్లికి ఏపీ హైకోర్టు శక్తులతో కూడిన బెయిల్‌ను పిన్నెల్లికి మంజూరు చేసింది. జైలు నుండి బయటకు వచ్చిన పిన్నెల్లి రెప్పపాటు కాలంలో తన వాహనంలో వేగంగా జిల్లా జైలు నుండి వెళ్లిపోయారు. అయితే పిన్నెల్లి తమిళనాడు, లేదా బెంగళూరుకు వెళ్లిపోయారని పోలీసులు భావిస్తున్నారు. మాచర్ల వస్తారని పోలీసులు ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. కానీ ఆయన జిల్లాకు రావడం లేదని సమాచారం అందడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహనరావుకు

# ప్రైడ్ భారత్ అవార్డు




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 24, (ఆంధ్రపత్రిక):**ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి బొండా జగన్మోహనరావుకు ప్రతిష్టాత్మకమైన ప్రైడ్ భారత్ - 2024 అవార్డు లభించింది. ట్రైబల్ లైఫ్ కు సంబంధించి కాన్వాస్‌పై అత్యధికంగా చిత్రాలను వేసినందుకు గాను బొండా జగన్మోహనరావుకు భోపాల్‌కు చెందిన ది గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఈ అవార్డును అందజేసింది. భవానిపురం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆయన శనివారం కొరియర్ ద్వారా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతూ గిరిజనుల జీవితాలపై, గిరిజనుల జీవనవిధానం, వారి కష్టనష్టాలు, తదితర సామాజిక అంశాలపై తాను గీచిన చిత్రాలకు తాను దాదాపు 200 మేరకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నానని చెప్పారు.

కొండకోనల్లో జీవితం గడిపే ఆదివాసీలకు సైతం సమాజంలో తగిన గౌరవం, న్యాయం దక్కాలనే ఉద్దేశంతో తాను ట్రైబల్ లైఫ్ కు సంబంధించిన చిత్రాలను ఎక్కువగా గీస్తున్నట్లు బొండా జగన్మోహనరావు వివరించారు. సమాజాని కి చిత్రకళ ద్వారా సేవలందించాలనే దృక్పథంతో చిత్రకారులు పేద, బడుగు ,బలహీన వర్గాలకు, గిరిజనులకు చెందిన చిత్రాలను గీయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వివిధ సామాజిక అంశాలపై చిత్రాలను గీసి వారి అభ్యున్నతికి తోడ్పడాలని చిత్రకారులకు ఆయన సూచించారు. కాగా జగన్మోహనరావుకు ప్రైడ్ భారత్ అవార్డు రావడం పట్ల పలువురు చిత్రకారులు ఆయనను అభినందించడం జరిగింది.



## సెజ్ ప్రమాదాలపై ఎంపి శ్రీభరత్

# మండిపాటు

### గడచిన ఐదేళ్లలో ఒక్క సేఫ్టీ ఆడిట్ కూడా లేదు

**విశాఖపట్టణం, ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు సేఫ్టీ ఆడిట్ ఎందుకు చేయలేదని ఎంపీ శ్రీ భరత్ ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కన్నా ఎక్కువ ఫార్మా పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. అక్కడ భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ అక్కడ ఎక్కువ ఎందుకు ప్రమాదాలు జరగడం లేదో ఆలోచించాలని తెలిపారు. అబద్దాలు వందసార్లు చెప్పినా అది నిజం అయిపోతుందా అని నిలదీశారు. తమ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాలేదు కానీ తమపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని శ్రీ భరత్ మండిపడ్డారు.



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కొల్లు రవీంద్ర

అన్ని సక్రమంగా జరగాలని శ్రీవారిని ప్రార్థించా..

## రాష్ట్రానికి భారీ

# పరిశ్రమలు

**తిరుపతి,ఆగస్టు 24 (ఆంధ్రపత్రిక):**తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో నదులు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. అన్ని సక్రమంగా జరగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com